18-7Pg1exHMNWJQE.qxd:18-7Pg1exHMNWJQE.qxd 1/1/02 8:39 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 169 పేజీలు: 12 వెల: 6.50



యేడాదికి రెండుసార్లు సిబిఎస్ఇ పరీక్షలు
పూరీలో నేడు తెరచుకోనున్న రహస్యగది
5లో


## మహిళలకు త్వరలోనే 'ఉచిత బస్సు'

### -మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వ సూపర్ సిక్స్‌లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తుందన్నారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ 'ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధ్యయన కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. వాటి ఆధారంగా త్వరలోనే ఉచిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తాం.

తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే మెరుగైన విధానంతో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తెస్తాం' అని స్పష్టం చేశారు. ఈ పథకాన్ని అమలు చేసే అంశానికి సంబంధించిన విధి,విధానాలను,తేదిని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. విపక్షాలు ఉచిత బస్సు విషయంలో చేస్తున్న విమర్శలన్ని ఓర్వలేక చేస్తున్నవని వ్యాఖ్యానించారు. అన్న క్యాంటీన్లు వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. దగ్గరదగ్గర 250 క్యాంటీన్లు ప్రారంభించాలన్నది లక్ష్యమన్నారు.

పేదవాడి కడుపు నింపే అన్నక్యాంటీన్లల్లో 100ను ఆగస్టు 15న ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించిన అన్ని అంశాలను ప్రభుత్వం అధ్యయనం చేసి పరిష్కరిస్తాం దన్నారు. అధికారంలోకి వస్తునే సామాజిక పెన్షన్లును రూ.4000లకు పెంచడంతో పాటుగా, ఏప్రిల్ నుంచి అమలు చేసామన్నారు.బకాయిలతో కలిపి ఈ నెల 1వ తేదిన రూ.7000లు పెన్షన్‌దారులకు చెల్లించామన్నారు.

# కేంద్రం సాయంతో ముమ్ముందుకు



బుధవారం ఢిల్లీలోని కొత్త నివాసంలో కేంద్రమంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు

- ఢిల్లీలోని కొత్త నివాసంలో ఎంపీలు, కేంద్ర మంత్రులతో సిఎం చంద్రబాబు భేటీ
- విడుదల చేసిన 4 శ్వేతపత్రాల గురించి అమిత్‌షాతో మాట్లాడినట్లు చెప్పిన సిఎం
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు పెంచాలని అడిగా..
- కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని కోరా: ముఖ్యమంత్రి

**విజయవాడ, జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం సహకారంతో రాష్ట్రప్రభుత్వాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఢిల్లీలోని 1- జన్‌పథ్‌లోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధికార నివాసంలో బుధవారం చంద్రబాబు పూజలు చేసారు. ఇప్పటి వరకు ఢిల్లీ వచ్చినప్పుడు 50-అశోకారోడ్డులో బస చేసిన ఆయన ఇకపై 1-జన్‌పథ్‌లోకి మారింది. అనంతరం ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి రాష్ట్రానికి చేరుకున్నారు.నిన్న సాయంత్రం ఢిల్లీ చేరుకున్న సిఎం చంద్రబాబు రాత్రే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ఈ ఉదయం ఆయన తన కొత్త కార్యాలయంలో ప్రవేశించిన తరువాత టిడిపి పార్లమెంటు సభ్యులు,కేంద్రమంత్రులతో కొద్దిసేపు పలు అంశాలపై మాట్లాడారు. మనపై నమ్మకం పెట్టుకున్న రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీరుస్తామన్నారు.వారితో కేంద్రమంత్రి అమిత్‌షాతో చర్చించిన అంశాలను వివరించారు.ఈ నెలాఖరులో కేంద్ర ఆర్థిక బడ్జెట్ పార్లమెంటులో ప్రవేశపెట్టనుండగా తాను మన రాష్ట్రానికి అవసరమైన నిధుల గురించి అమిత్‌షాకు వివరించినట్లు తెలిపారు.'గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దెబ్బతిన్న వైనంపై సవివరంగా తెలిపానన్నారు.

రాష్ట్రంలో తలెత్తిన విధ్వంసక పరిస్థితుల గురించి తెలియజేయడానికి హోం మంత్రి అమిత్‌షాను కలిశాను. ఇప్పటి వరకు విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాల్లోని అంశాల గురించి చర్చించాం. 2019-24 మధ్య కాలంలో విపరీతంగా పెరిగిపోయిన అప్పుల భారం, దానివల్ల రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిపోయిన విషయాన్ని వివరించా. గత ప్రభుత్వ చేతగానితనం, దుష్పరిపాలన, విపరీతమైన అవినీతి కారణంగా రాష్ట్రానికి సరిదిద్దలేనంత నష్టం జరిగింది. ఎన్డీయే కూటమికి రాష్ట్ర ప్రజలు కట్టబెట్టిన విజయాన్ని గౌరవిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను తిరిగి పట్టాలెక్కిస్తాం. కలిసి కట్టుగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను >>2

# ఇది ప్రజల పాలన



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి సవిత

### పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్‌లో పాల్గొన్న మంత్రి సవిత

### అర్జీలు పరిశీలించి తక్షణమే అధికారులకు ఆదేశాలు

### ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం: మంత్రి

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పార్టీ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. అందులో భాగంగా బుధవారం బిసి సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత ప్రజాదర్బార్‌ను ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ సమస్యలను మంత్రి సవిత వద్ద విన్నవించారు. వారినుంచి మంత్రి స్వయంగా అర్జీలను స్వీకరించి, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం బాగుండాలన్నదే సిఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. 'కూటమి' ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సంపద సృష్టించి రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టగలరని ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించారని అన్నారు. ఇది ప్రజల పాలన అని, మా నాయకుడు మాకు సూచించింది ఒక్కటే .. కక్ష సాధింపువద్దు, ప్రజల వద్దకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారని చెప్పారని తెలిపారు. అందులో భాగంగా నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్‌ను నిర్వహించామని మంత్రి తెలిపారు. వచ్చిన ఫిర్యాదుల్లో అధికంగా వైఎస్సార్సీ నేతల భూకబ్జాలు, గంజాయి, అమ్మాయిల మిస్సింగ్‌తోపాటు అనేకం ఉన్నాయని తెలిపారు. తన పరిధిలో ఉన్నవి తాను వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి పరిష్కరించానని తెలిపారు. లీగల్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రి వెల్లడించారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని, రాజే బాగాలేకుంటే రాజ్యం ఎలా బాగుంటుందని అన్నారు.

గత ఐదేళ్లు జగన్‌రెడ్డి ఏం చేశారో, ఆయన 150 మంది ఎమ్మెల్యేలు అదే చేశారని అన్నారు. నేడు రాజుబాగున్నాడు.. ఆయన దశ,దిశ మాకు నిర్దేశిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం మేం ముందుకెళ్తున్నామని, 'కూటమి' నేతలు చెప్పిన విధంగానే, ఎన్నికల్లో >>2



## మూడు చోట్ల కొత్త ఎయిర్‌పోర్టులు

### - రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,జూలై17,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోను,రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉండటంతో ఎపిలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం, శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా దగదర్తి, శ్రీకాకుళం జిల్లా మూలపేటలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయగలుగుతున్నామన్నారు. అభివృద్ధి, కనెక్టివిటీ పెంపుతో పాటు ఆర్థిక పురోగతికికూడా ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో భోగాపురం విమానాశ్రయ పనుల్లో వేగం పెరిగింది. ఎన్నికల ప్రణాళికలో కూటమి పొందుపరిచిన ప్రతి >>2

## జాగ్రత్త.. లాగౌట్ చేయండి

# నేను చేస్తున్నా..

### సైబర్ భద్రతకు ఇది ముఖ్యమని సూచించిన ప్రధాని మోడీ

### డీప్‌ఫేక్, ఎఐల విషయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరమన్న పిఎం



**న్యూఢిల్లీ, జులై 17:** దేశవ్యాప్తంగా రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ తరహా నేరాలపై ఎంత అవగాహన కల్పించాలని ప్రయత్నించినా.. మారుమూల గ్రామాల్లో చాలా మంది ఇప్పటికీ మోసపోతున్నారు. ఒటిపి చెప్పడం, లింకులు క్లిక్ చేస్తూ లక్షలు పోగోట్టుకున్న ఎంతోమంది బాధితులు ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ కీలక సూచనలు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలపై పని పూర్తయిన వెంటనే సిస్టమ్స్ లాగౌట్ చేయాలని చెప్పారు. రోజూ పని పూర్తయిన వెంటనే మీ సిస్టమ్స్ లాగౌట్ చేస్తారా, నేను చేస్తాను. సైబర్ భద్రత విషయంలో ఇది చాలా ముఖ్యం. రోజు చివర్లో అన్ని సిస్టమ్స్ లాగౌట్ అయ్యాయా, లేదా అని చూసుకొని పనిని ప్రతి ఆఫీసులో ఒక వ్యక్తికి బాధ్యత అప్పగించాలి. ఇంటికి వెళ్లేటప్పుడు నా ఎలక్ట్రానిక్ పరికరాలను నేను లాగౌట్ చేస్తాను. వాటిని తెరిచి ఉంచితే సైబర్ దాడుల ప్రమాదం పెరిగిపోతుంద్ని అని మోడీ హెచ్చరించారు. సీనియర్ బ్యూరోక్రాట్లతో జరిగిన సమావేశంలో ప్రధాని ఈ హెచ్చరికలు చేశరు. ఈ మార్చిలో ప్రధాని మోడీతో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా తాను బిల్‌గేట్స్‌తో >>2



నిండుకుండలా తుంగభద్ర జలాశయం

2లో

## తుంగభద్రకు పోటెత్తిన వరద

## జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రానికి

# వెయ్యికోట్లు ఇవ్వండి

- కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్యకుమార్
- ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులతో భేటీ



**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్యమిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద రాష్ట్రానికి ప్రత్యేకంగా రూ.1000కోట్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఏపీ వైద్యారోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఢిల్లీలో బుధవారం పలువురు కేంద్రమంత్రులను కలిసారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య మందిర్ భవనాల నిర్మాణానికి నిధులు అందించాలని కోరినట్లు వివరించారు.

రాష్ట్రంలో వైద్యారోగ్య వ్యవస్థను క్షేత్రస్థాయి నుంచి పటిష్టంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు.నూతన వైద్యకళాశాలల ఏర్పాటు, ఆస్పత్రుల ఆధునీకరణ, ఎయిమ్స్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతరంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు.రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ అంశాలపై కువా చర్చించామన్నారు.40రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై కేంద్రమంత్రులు తనను అడిగి తెలుసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికభారంఉన్నప్పటికి సామాజిక ఫించన్లు పెంపు, ఉచిత ఇసుక విధానం, అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు. అన్న క్యాంటీన్లు,స్కిల్ సెన్సస్ తదితరంశాలపై వివరించామన్నారు.గత ప్రభుత్వంలో నాడు,నేడు ,ఆరోగ్యశ్రీలో జరిగినఅక్రమాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైద్యకళాశాలలు ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులన్ని >>2



గేట్-2 తెరిపించిన చిత్రం

## ఇది ప్రజల అసెంబ్లీ గేట్లు వేయకండి..

### -స్పీకర్ అయ్యన్నపాత్రుడు

### అసెంబ్లీ గేట్-2 పునరుద్ధరణ

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రైతులు తమకు జరిగిన అన్యాయానికి ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు, ఆందోళనలు చేస్తున్న సమయంలో అప్పటి సిఎం వైఎస్సార్సీ సిఎం జగన్‌రెడ్డి గేట్-2ను మూసివేయించి గోడను కట్టించారు. కాగా, ఇపుడు అసెంబ్లీ నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆ గేటును బుధవారం తిరిగి తెలిపించారు.

ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించటం ప్రభుత్వ కనీస బాధ్యత అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్య నిలయమైన శాసన సభ గేట్లు తెరిచే ఉంచాలన్నారు. రాష్ట్రంలో ఇపుడున్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం అని అన్నారు. ఇది ప్రజా అసెంబ్లీఅని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

# భారీ ఎన్‌కౌంటర్

## గడ్జిరోలిలో 12 మంది మావోయిస్టులు మృతి



చికిత్సకోసం ఎస్సై, జవాన్‌ను తరలిస్తున్న దృశ్యం

### ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం

### ఎస్సై మరో ఇద్దరు జవాన్లకు గాయాలు

### ఘురవండి పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన

**చర్ల, ప్రభాతవార్త :** మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలి జిల్లా ఝురవండి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 12-15మంది నక్సల్స్ క్యాంపింగ్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న బలగాలు ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు సమీపంలో డై ఎస్‌పీ ఆప్స్ నేతృత్వంలో 7 సీ60 పార్టీలలు శోధన ఆపరేషన్ చేపట్టారు. మధ్యాహ్నం ప్రారంభమైన కాల్పులు, >>2



ప్రమాదంజరిగినప్రాంతంలో ఎగిసిపడుతున్న మంటలు

## కెమికల్ పరిశ్రమలో ప్రమాదం: ఒకరి మృతి

### మృతుని కుటుంబానికి రూ. 35 లక్షలు ఎక్స్‌గ్రేషియా

**ఎలమంచిలి, జులై 17, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి ఎస్ ఈ జెడ్ లోని ఓ కెమికల్ పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతిచెందాడు. పరిశ్రమలో ఉదయం 8.30గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మాత్రమే మృతి చెందడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లుఅయింది. సెజ్‌లోని వసంత కెమి >>2

18pg2exHMNWJQE.qxd:18pg2exHMNWJQE.qxd 1/1/02 8:40 AM Page 1





బుధవారం న్యూఢిల్లీలోని అధికారిక నివాసంలో సిఎం చంద్రబాబును ఆశీర్వదిస్తున్న పండితులు

### ఢిల్లీలోని సిఎం అధికారిక నివాసంలో

# చంద్రబాబు పూజలు

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు అధికారిక నివాసంలో బుధవారం పూజలు చేశారు.
ఈసందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో సిఎంను ఆశీర్వదించారు. అనంతరం నివాసంలోని తన ఛాంబర్‌లో సిఎం చంద్రబాబు ఆశీనులయ్యారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురుపార్టీ నేతలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# సాయంతో ముమ్ముందుకు

>> నెరవేరుస్తాం' అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన, గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలన కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేందుకు ఈ నెల 23న పార్లమెంటులో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ప్రత్యేక సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కోరారు. ఈ అంశంపై చర్చించడానికి మంగళవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ఆయన రాత్రి 9 గంటలకు కృష్ణమీనన్‌మార్గ్‌లోని హోం మంత్రి నివాసంలో అమిత్‌షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో చంద్రబాబుతోపాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. సుమారు గంటకుపైగా సాగిన సమావేశంలో చంద్రబాబు ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కడానికి రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక సాయం చేయాలని కోరారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను వేగంగా పరిష్కరించడంతోపాటు, అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ప్రత్యేక శ్రద్ధ చూపి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన రహదారులను బాగు చేసేందుకు చేయూతనివ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్ల వేగవంతంగా ఏర్పటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.
దక్షిణాదిలో తలసరి ఆదాయం అత్యల్పంగా ఉన్నది ఆంధ్రప్రదేశ్‌లోనేనన్న విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ ,ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రజలు ఎన్డీయే కూటమికి ఘన విజయం చేకూర్చినందున వారి ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర లక్ష్యాలను సాధించుకోవాలన్నారు.ఢిల్లీ పర్యటన ముగించుకుని విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి అక్కడ నుంచి ఉండవల్లిలోని తన నివాస గృహానికి చేరుకున్నారు.



బుధవారం తిరుమలకు చేరుకున్న కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

# తిరుమలలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవారి ఆశీస్సులకోసం కేంద్రరోడ్లు,హైవేస్ శాఖమంత్రి నితిన్‌గడ్కరీ బుధవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనాల సముదాయంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, వసతికల్పన ఓఎస్‌డి సత్రానాయక్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. రాత్రికి బసచేసి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# వెయ్యికోట్లు ఇవ్వండి

>> సరిచేస్తామన్నారు.వైద్యంలో రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం,క్యాన్సర్ ముందస్తుగా గుర్తించి చికిత్స, నివారణకు చర్యలు తీసుకుంటాం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ,ఆసుపత్రుల్లోల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యానికి చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.గత ప్రభుత్వం వైద్యంపై ఆర్భాటం ఆరాటం తప్ప పేదలకు చేసిందేమీ లేదన్నారు. వైద్యం కోసం కేంద్రం నుంచి వచ్చిన రూ.వేల కోట్ల నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. వైద్యరంగానికి రాష్ట్రం తన వంతు వాటా ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రులకు రూ.1500 కోట్లు నిధులు ఇవ్వకుండా బకాయి పెట్టారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశాఖకే అనారోగ్యం తెచ్చిందన్నారు.రాష్ట్రంలో సగటున ఏడాదికి 40వేల మంది చనిపోతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూ.600కోట్లు వ్యయం చేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు.రాష్ట్రంలో 5.30కోట్ల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయిస్తామన్నారు.విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,సామాజిక ఆరోగ్యకేంద్రాలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

# ఎన్‌కౌంటర్

>> సాయంత్రం 6 గంటలకు పైగా అడపాదడపా కొనసాగాయి. ఈ ప్రాంతంలో సోదాల్లో ఇప్పటి వరకు 12 మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. 3 ఏకే47, 2 ఐఎన్‌ఎస్‌ఏఎస్, 1 కార్బైన్, 1 ఎస్‌ఎల్ఆర్ సహా 7 ఆటోమేటిక్ ఆయుధాలు ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల్లో తిప్పగడ్డ దళం ఇంచార్జి డివిసిఎం లక్ష్మణ్ ఆత్రం అలియాస్ విశాల్ ఆత్రం ఒకరిగా గుర్తించారు. ఈ ఎదురుకాల్పుల్లో సీ -60 పార్టీకు చెందిన ఒక ఎస్సై, మరో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి.

### ఎపికి ఉత్తరప్రదేశ్ ఐఎఎస్ క్యాడరు

# రాజమౌళి డిప్యుటేషన్‌కు కేంద్రం ఆమోదం

**విజయవాడ,జులై 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి ఏవీ రాజమౌళిని ఇంటర్ క్యాడర్ డిప్యుటేషన్‌పై ఆంధ్రప్రదేశ్‌కు పంపించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తొలుత మూడేళ్లపాటు ఆయన ఏపీలో డిప్యుటేషన్‌పై కొనసాగేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డిఓపిటీ) డైరెక్టర్ సాక్షి మిత్తల్ ఈ నెల 6న జారీచేసిన ఉత్తర్వులు మంగళవారం వెలుగుచూశాయి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమౌళిని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ)లోకి తీసుకోనుంది. ఆయన ఏపీలో రిపోర్టు చేయగానే ఉత్తర్వులు వెలవడనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. టిడిపి ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంఓలో పనిచేశారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# నేను చేస్తున్నా..

>> సైబర్ భద్రత గురించి చర్చించినట్లు చెప్పారు. మరో వైపు డీప్ ఫేక్‌ల దుర్వినియోగంపై ప్రదాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి చర్యలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.ఎవరూ తప్పుదోవ పట్టకుండా ఉండటానికి మనం ఎఐ కంటెంట్‌ను వాటర్ మార్కింగ్ చేస్తూ ఉపయోగించాలని ప్రధాని మోడీ వెల్లడించారు. మోడీ,బిల్ గేట్స్ భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ,టీకా, సాంకేతిక, మహిళాశక్తి, వాతావరణ మార్పుల గురించి మాట్లాడారు. 2023 జి20 సమ్మిట్ సందర్భంగ ఎఐ ఎలా ఉపయోగించారో ప్రధాని మోడీ చెప్పారు. కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో ఎఐ తన హిందీ ప్రసంగాన్ని తమిళంలో ఎలా అనువదించిదనే విషయాలను ప్రధాని ప్రస్తావించారు.

# తెరచుకున్న ఆల్మట్టి గేట్లు

### సమ్మక్క బ్యారేజిలో పెరుగుతున్న గోదావరి నీటిమట్టం



**హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త:** లాల్ బహదూర్ శాస్త్రీ ఆలమట్టి డ్యామ్ గేట్లు బుధవారం సాయంత్రం ఎత్తి 65వేల క్యూసెక్కుల నీటిని దిగువకు కృష్ణానదిలో వదులుతున్నారు. ఆలమట్టి జలాశయంలోకి గత పది గంటలల్లో సగటున 81,333క్యూసెక్‌ల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ఆలమట్టిలో1,04,050 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. ఆలమట్టి నీటిమట్టం 100 టిఎంసిలకు చేరుకొంది. పశ్చిమకనుమల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో వరధ ఉధృతి బుధవారం మధ్యాహ్నం వరకు పెరిగింది. డ్యామ్ బ్యాక్‌వాటర్‌కారణంగా మహారాష్ట్రలో ముంపు సమస్య తలేత్తే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమైనారు. ఆలమట్టిలో గరిష్టంగా 129.72 టిఎంసిల నీరు నిల్వచేసే అవకాశం ఉంది. నారాయణపూర్ రిజర్వాయర్‌కు జలకళ వచ్చింది ప్రస్తుతం అందులో 30.48టిఎంసిల నీరు ఉంది. గరిష్టంగా 33.313టిఎంసిల నీరు అందులో నిల్వచేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం నారాయణపూర్ జలాశయంకు 55వేల కూసెక్కుల నీరు వచ్చి చేరుతోన్నది. దిగువకు 20,040 క్యూసెక్కులు వదులు తున్నారు. పశ్చిమ కనుమల్లో వర్షాలు తగ్గడంతో నీటి ప్రవాహం కూడా తగ్గుముఖం పట్టే దారిలో ఉంది. గత ఏడాది కంటే 10రోజుల మందే ఆలమట్టి డ్యామ్ గేట్లు ఎత్తడం జరిగింది. గత ఏడాది జులై 27న ఆలమట్టి గేట్లు ఎత్తారు. తుంగభద్రలో 24గంటలో సగటున 49522 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతున్నది. ఇక్కడ గరిష్టంగా 105టిఎంసిలు నిలుపుకొనే సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌లో 39.72 టిఎంసిలనీరు వచ్చి చేరింది. గోదావరి నదిలో ప్రాణహితకు ఎగువన నీటి వరద అతి తక్కువగా ఉంది. ప్రాణహిత గోదావరిలో విలీనమైన తరువాత కాళేశ్వరం నుంచి నీటి ప్రవాహం పెరుగుతున్నది. ములుగుజిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బారేజ్ వద్ద గోదావరి నీటి మట్టం క్రమంగా పెరుగుతోన్నది, బుధవారం ఎగువనుంచి 86,630 క్యూసెక్కులవరద వస్తుండటంతో నీటి మట్టం 74.50మీటర్లకు పెరిగింది.

# ఎయిర్‌పోర్టులు

హామీని అమలు చేస్తోందన్నారు.ఎక్కడా అవినీతికి తావులేకుండా కేంద్రంలోను,రాష్ట్రంలోను ఎన్డీఏ ప్రభుత్వ పాలన ప్రజాసంక్షేమ దిశలో సాగుతుందన్నారు.ప్రధాని మాత్రమే దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశంగా నిలపగలరన్నారు.భారత్ ఇప్పటికే అగ్రరాజ్యాలు సరసన భారత్ నిలిచిందన్నారు.

# తుంగభద్రకు పోటెత్తిన వరద

**రాయదుర్గం, జులై 17 ప్రభాతవార్త:** ఆంధ్ర, కర్ణటక రాష్ట్రాలకు వరప్రదాయిని అయిన కర్ణాటక రాష్ట్రంలోని హొస్‌పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాధయానికి వరద నీరు పోటెత్తుతోంది. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు తుంగభద్ర జలాశయానికి వరదనీరు అధిక సంఖ్యలో చేరుతోంది. బుధవారం డ్యాంలోకి 63,320క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, అవుట్‌ఫ్లో 212క్యూసెక్కులు నమోదైంది. తుంగభద్ర డ్యాం గరిష్ట నీటి నిలువ 105.788 సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 39.718టిఎంసీలు నీరు నిలువ ఉందని డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.8.45
జ్యేష్ఠ రా.3.25
వర్జ్యం ఉ.8.51-10.28
దు.ఉ.10.11-11.03
2) మ.3.24-4.16
రాహుకాలం - మ.1.30-3.00

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 199261
2nd Prize Rs.7000/- 18684
3rd Prize Rs.3500/-
07844 15548 23410 27874 44246
69273 70635 85868 93291 96955
4th Prize Rs.200/-
0432 0579 0843 1080 1923
2071 2129 4673 8447 9213
5th Prize Rs.100/-
0777 2078 2577 3300 4731
4771 5847 6446 7044 9696
6th Prize Rs.50/-
0069 1747 3928 5546 6589 8716
0226 1774 4099 5575 6610 8745
0233 1890 4307 5745 6623 9051
0358 1945 4444 5912 6988 9085
0508 2318 4576 5954 7147 9111
0726 2360 4600 5990 7216 9309
0828 2540 4876 6052 7465 9358
0882 2799 4922 6140 7503 9362
1007 2844 4982 6188 7575 9418
1034 2975 5075 6273 7634 9774
1207 3081 5089 6358 7663 9792
1383 3186 5198 6384 7880 9808
1504 3351 5199 6402 7902 9875
1587 3589 5377 6442 8054 9929
1641 3637 5398 6475 8162 9959
1720 3839 5476 6479 8265
1735 3844 5485 6496 8512

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 622734
2nd Prize Rs.7000/- 21682
3rd Prize Rs.3500/-
09328 14525 14733 29601 33821
44313 48575 59263 60674 61673
4th Prize Rs.200/-
0277 0725 1172 1237 1740
2971 4160 4534 5132 7121
5th Prize Rs.100/-
0618 0763 2486 2807 2818
3202 5236 7315 7729 8149
6th Prize Rs.50/-
0097 2657 3588 5583 7260 8704
0120 2766 3625 5589 7276 8720
0177 2781 3630 5663 7292 8871
0181 2812 3681 5694 7515 9296
0428 2834 3691 5766 7752 9336
0872 2972 3754 5831 7785 9353
0936 3012 3758 5873 7830 9373
1372 3051 3954 6132 7895 9508
1510 3086 4068 6253 8047 9582
1565 3095 4280 6264 8106 9681
1605 3187 4542 6493 8239 9694
1668 3229 4669 6520 8240 9799
1736 3311 4843 6580 8262 9874
1768 3370 5084 6653 8358 9889
2207 3374 5165 6679 8549 9995
2385 3487 5405 6855 8574
2427 3558 5524 6893 8616

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 927748
2nd Prize Rs.7000/- 93508
3rd Prize Rs.3500/-
06437 12018 20863 21290 32299
34525 35037 42105 53644 59527
4th Prize Rs.200/-
0726 1336 2449 2512 3253
5014 8017 8494 8598 8873
5th Prize Rs.100/-
2385 3064 3206 3441 3964
5583 7350 8578 8602 9124
6th Prize Rs.50/-
0063 1632 2971 4808 6432 8182
0069 1713 3044 4917 6498 8399
0098 1815 3077 4959 6586 8478
0315 2006 3219 5068 6636 8563
0391 2053 3221 5081 6653 8570
0784 2060 3405 5183 6658 8624
0881 2181 3463 5206 6834 8693
0972 2326 3466 5412 6929 8867
0995 2391 3514 5451 7114 9244
1026 2458 3589 5567 7202 9364
1035 2549 3765 5816 7310 9677
1117 2590 3769 5984 7327 9747
1219 2592 3848 6028 7568 9821
1255 2618 4126 6033 7624 9884
1360 2705 4590 6102 7729 9893
1402 2812 4608 6216 7730
1430 2931 4794 6386 8148

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 561431
2nd Prize Rs.7000/- 50602
3rd Prize Rs.3500/-
07991 22921 24677 41082 51657
66218 82174 83501 88153 95526
4th Prize Rs.200/-
0368 0420 0553 0729 0873
2453 2627 5591 7348 9805
5th Prize Rs.100/-
0549 1001 1265 1866 2688
3423 3439 3708 5405 8501
6th Prize Rs.50/-
0085 1805 3773 4891 6745 8459
0260 1873 3835 4963 6758 8469
0296 2152 3893 4989 6826 8589
0412 2156 3924 5045 7093 8850
0627 2186 3955 5093 7140 8907
0698 2417 3974 5605 7254 9030
0705 2420 3981 5698 7291 9316
0715 2555 3984 5866 7380 9331
0858 2753 4265 5874 7433 9436
0882 2755 4469 6082 7709 9453
1228 2836 4675 6121 7914 9523
1252 3004 4722 6233 7947 9543
1382 3050 4743 6320 8000 9676
1454 3247 4748 6328 8077 9880
1676 3490 4777 6431 8113 9930
1698 3529 4792 6547 8117
1773 3544 4835 6663 8213

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 658150
2nd Prize Rs.7000/- 26749
3rd Prize Rs.3500/-
03317 19532 26364 32008 35574
37196 38679 39051 52794 91258
4th Prize Rs.200/-
0755 0762 1787 1996 3318
4813 5086 8275 9206 9917
5th Prize Rs.100/-
0514 1275 1515 2779 3162
4537 5375 7749 8574 9826
6th Prize Rs.50/-
0063 1397 3347 5221 7121 8640
0223 1566 3360 5267 7356 8701
0313 1576 3380 5281 7357 8894
0362 1820 3429 5719 7444 8936
0426 1858 3697 5827 7480 9138
0596 1953 3728 5865 7715 9299
0621 2027 3841 5896 7738 9349
0774 2077 4079 6006 7804 9430
0833 2150 4297 6092 8005 9527
0837 2438 4314 6273 8080 9531
0998 2482 4463 6548 8081 9642
1015 2677 4597 6574 8180 9780
1130 2748 4651 6610 8264 9858
1167 2774 4811 6677 8314 9878
1178 2807 4821 6782 8384 9983
1215 2854 4857 6838 8468
1220 2914 5067 6892 8522

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 875701
2nd Prize Rs.7000/- 06715
3rd Prize Rs.3500/-
03314 04233 10531 26548 30073
56103 78933 83726 93841 97413
4th Prize Rs.200/-
0254 2317 5108 5193 6800
7134 7256 7984 8351 9524
5th Prize Rs.100/-
0536 3691 3758 4032 4448
4923 5007 5170 8364 9602
6th Prize Rs.50/-
0024 1974 3425 5839 6901 8373
0070 1986 3432 5894 6920 8908
0209 2010 3438 5931 6967 8972
0472 2069 3564 6310 7211 8982
0498 2128 3746 6316 7597 9073
0553 2256 3788 6361 7661 9082
0762 2261 4013 6421 7696 9140
0881 2265 4040 6425 7782 9216
0920 2443 4196 6461 7820 9469
0960 2695 4338 6463 7862 9569
1040 2714 4391 6525 7912 9678
1414 2722 4658 6613 7940 9739
1546 2731 5187 6631 7996 9757
1793 2770 5538 6701 8029 9807
1896 2973 5647 6754 8229 9918
1940 3046 5678 6816 8327
1945 3058 5736 6893 8370

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 726322
2nd Prize Rs.7000/- 56594
3rd Prize Rs.3500/-
05465 09457 11608 24114 24347
26906 48080 50392 87192 90680
4th Prize Rs.200/-
0898 1348 1364 1394 1444
2647 4121 7025 8928 9897
5th Prize Rs.100/-
0661 1043 1725 5085 5786
6736 8394 8448 8846 8869
6th Prize Rs.50/-
0248 1765 3004 4475 6510 8231
0256 1772 3008 4521 6563 8387
0329 1928 3067 4536 6658 8524
0362 1966 3137 4663 6660 8538
0569 1973 3234 4772 6705 8574
0586 2018 3325 4853 6783 8682
0774 2062 3389 4976 6901 8786
0782 2371 3516 4979 6943 8791
0952 2396 3522 5084 6992 9212
1076 2405 3709 5312 7319 9228
1121 2544 3777 5378 7366 9651
1223 2547 3961 5408 7420 9766
1253 2594 3969 5446 7585 9882
1467 2786 4064 5845 7644 9971
1510 2817 4372 5892 7739 9996
1550 2861 4405 5910 7891
1745 2961 4416 5979 7975

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 845444
2nd Prize Rs.7000/- 75715
3rd Prize Rs.3500/-
04707 25155 41896 42436 49583
55546 67215 78312 91824 99285
4th Prize Rs.200/-
0236 0874 1136 2716 4728
4754 5043 5909 9427 9622
5th Prize Rs.100/-
0815 2118 2562 3326 4300
4399 5181 6962 7654 8658
6th Prize Rs.50/-
0103 1693 3296 4983 5925 8345
0146 1717 3370 4984 6217 8346
0278 1783 3445 5026 6362 8455
0383 1813 3682 5142 6563 8700
0384 2011 3791 5164 6571 8768
0530 2017 3953 5290 6636 8914
0594 2319 4183 5310 6747 8953
0595 2387 4269 5322 6779 9011
0749 2423 4375 5471 6950 9017
0762 2432 4384 5514 7038 9053
0882 2613 4419 5611 7094 9061
1012 2636 4480 5633 7241 9432
1150 2779 4530 5634 7315 9465
1171 2870 4563 5648 7451 9491
1264 2901 4602 5657 7465 9847
1273 2994 4669 5663 7879
1636 3131 4981 5828 8007

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 952801
2nd Prize Rs.7000/- 74315
3rd Prize Rs.3500/-
17833 39417 39987 41518 52139
63226 63537 74934 85543 96106
4th Prize Rs.200/-
0955 1129 2231 3581 4998
7090 7153 7227 9133 9268
5th Prize Rs.100/-
0051 0328 0719 0773 1160
2822 3246 5459 8015 8758
6th Prize Rs.50/-
0102 1420 2770 5004 7106 8734
0247 1476 2776 5038 7254 8751
0316 1511 2832 5099 7374 8793
0413 1567 2915 5343 7427 8806
0550 1589 3022 5399 7447 8809
0697 1632 3590 5424 7525 8841
0791 1707 3773 5506 7602 9054
0859 1912 3774 5624 7703 9094
0965 1961 3900 5941 7763 9427
0974 2003 3906 5967 7835 9584
1031 2026 3938 6380 8297 9597
1115 2188 3973 6559 8339 9748
1180 2335 4006 6642 8412 9804
1187 2361 4229 6650 8425 9823
1225 2489 4496 6691 8648 9888
1311 2636 4602 6710 8680
1404 2683 4905 6943 8700

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 449176
2nd Prize Rs.7000/- 51958
3rd Prize Rs.3500/-
16900 27715 38527 49948 51469
62297 73687 84687 95335 95845
4th Prize Rs.200/-
0274 1759 4566 5135 5211
6385 7143 7169 7361 9985
5th Prize Rs.100/-
1152 1641 2184 2298 4278
6717 7511 8312 9213 9971
6th Prize Rs.50/-
0048 1428 3376 5268 6995 8828
0161 1507 3537 5271 7104 8878
0246 1823 3539 5424 7266 8905
0332 1864 3550 5427 7306 8946
0410 2054 3565 5555 7370 9000
0413 2100 3708 5682 7490 9085
0487 2185 3753 5756 7914 9319
0500 2200 3941 5892 8025 9330
0581 2353 4019 5905 8041 9445
0601 2370 4066 6121 8090 9447
0696 2426 4185 6123 8163 9536
0771 2690 4216 6210 8297 9724
0959 2759 4279 6339 8513 9784
0972 3150 4283 6368 8562 9788
1151 3195 4626 6397 8605 9858
1153 3207 4659 6923 8760
1166 3303 4991 6931 8783

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:17/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 575969
2nd Prize Rs.1000000/- 754174
3rd Prize Rs.7000/- 95944
4th Prize Rs.3500/-
09337 20069 31952 38813 43399
52316 52641 66952 72294 73698
5th Prize Rs.200/-
2011 2418 2499 2778 4013
6682 6957 7332 8438 8569
6th Prize Rs.100/-
1237 2096 3040 5357 5611
5888 6289 9681 9780 9960
7th Prize Rs.50/-
020 157 236 343 486
538 619 710 857 958
8st Prize Rs.100000/- 575969
9st Prize Rs. 50000/- 75969
10st Prize Rs. 30000/- 5969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 717379
2nd Prize Rs.1000000/- 314435
3rd Prize Rs.7000/- 53097
4th Prize Rs.3500/-
16670 21395 31389 35173 40131
40993 48476 49384 66191 75277
5th Prize Rs.200/-
0378 0404 2552 5285 5442
6279 6649 6992 7142 9214
6th Prize Rs.100/-
0084 0164 3865 4742 5658
5848 6598 7384 7996 9381
7th Prize Rs.50/-
061 119 234 338 480
593 632 714 825 908
8st Prize Rs.100000/- 717379
9st Prize Rs. 50000/- 17379
10st Prize Rs. 30000/- 7379
11st Prize Rs. 1000/- 379
12st Prize Rs. 100/- 79
13st Prize Rs. 10/- 9

# ఇది ప్రజల పాలన

>> ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళ్తున్నామని అన్నారు. దానికి నిదర్శనం చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే పెట్టిన ఐదు సంతకాలు, పెంచిఇచ్చిన పెన్షన్, ఉచిత ఇసుక,ధాన్యం బకాయిల చెల్లింపులు ఈ మాదిరిగానే అన్నా క్యాంటీన్లను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేయబోతున్నామని అన్నారు.
అనంతపురం జిల్లా నుంచి కూడా భూ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి తెలిపారు. ఈ ఐదు సంవత్సరాల్లో ల్యాండ్, వైన్, శ్యాండ్, గంజాయితో వారు దోచుకోవటం, దాచుకోవటం తప్ప ఈ రాష్ట్రానికి వైఎస్సార్సీ నేతలు చేసిన మేలు ఒక్కటీ లేదన్నారు. ఎక్కడా చూసినా భూదందాలు, గంజాయి కన్పిస్తుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు అన్నీ అవేనని తెలిపారు. రాష్ట్రాన్ని అంథకారంలోకి నెట్టిన వైఎస్సార్సీ నేతలు మాట్లాడటానికి కూడా అనర్హులు అని వ్యాఖ్యానించారు. వారి గురించి మేం మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు ఎన్డీయే కూటమిని నమ్మి సంపూర్ణమైన మెజార్టీ ఇచ్చారన్నారు. ప్రజలు ఏం ఆశిస్తున్నారో మాకు అర్థమైందని తెలిపారు. ప్రజల ఆశలను నిలబెడతామన్న నమ్మకం మాకుందని మంత్రిసవిత అన్నారు.

# కెమికల్ పరిశ్రమలో ప్రమాదం

>> కల్ స పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. వసంత కెమికల్ ప్రొడక్షన్ బ్లాక్ సిక్స్ లో కెమికల్స్ లో రియాక్టర్‌కు చెందిన సేఫ్టీ రిలీఫ్ వాల్ వైఫల్యం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమ నుంచి మంటలు వ్యాపించడంతో సమీపంలోని కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఒడిశాకు చెందిన 43ఏళ్ల ప్రదీప్ గౌడ్ తీవ్ర గాయాలపాలై అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమ ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. భద్రతకు ప్రాధాన్యమిచ్చి విధివిధానాలు పాటించాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు పరిశ్రమలో భద్రభద్రతా చర్యలు పక్కాగా చేపటా లన్నారు. మృతుని కుటుంబానికి 35 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు సందర్శించి పరిశీలించారు. పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను ఓదార్చడం జరిగిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.
ప్రమాదం జరిగిన పరిశ్రమ ఆస్థలాన్ని డీఎస్పీ సత్యనారాయణ ఆర్డీవో చిన్నికృష్ణ రెవెన్యూపోలీసు అధికారుల బృందం పరిశీలన చేశారు. ప్రమాదానికి గలకారణాలపై పర్యవేక్షణచేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బాధితుని మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగిందని బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని అనంతరం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించడం జరుగుతుందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.

## వార్తాఫలం

**మేషం :** నూతన పరిచయాలు పెరుగును. సంతానానికి కార్యజయం జరుగుతుంది.

**వృషభం :** మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. కొత్తకార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కర్కాటకం :** పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**కన్య :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. కాంట్రాక్టులు పొందుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో అవరోధాలు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం:** పనులు చకచక సాగుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**మీనం :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. ఆరోగ్యం వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-7Pg3exHMNWJQE.qxd:18-7Pg3exHMNWJQE.qxd 1/1/02 7:47 AM Page 1



# రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## కేంద్ర మంత్రికి రాష్ట్రమంత్రి మండిపల్లె రామప్రసాద్‌రెడ్డి వినతి



కేంద్రమంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**మదనపల్లె, జులై 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్లు, రవాణా శాఖామంత్రి నితిన్‌గడ్గరికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లె రామ ప్రసాద్‌రెడ్డి విన్నవించారు. బుధవారం కేంద్ర మంత్రి అన్నమయ్య జిల్లా మదనపల్లె పర్య టనకు విచ్చేశారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రికి స్వాగతం పలికి రోడ్ల అభివృద్ధికి సంబంధించి వినతిపత్రం అందజేశారు. రాజంపేట-రాయచోటి-కదిరి రహదారి-రాష్ట్ర రహదారినుంచి జాతీయ రహదారి వరకు 135కిలోమీటర్లు అప్‌గ్రేడషన్ చేయాలని విన్నవించారు. అదే విధంగా రాజంపేట-రాయచోటి-కదిరి రాష్ట్ర హైవే ఈ రహదారి మూడు జాతీయ రహదారులతో అనుసంధానం అవుతోందని, రాజంపేట వద్ద ఎన్‌హెచ్ 716 (రేణిగుంట-కడపరోడ్డు) రాయచోటి వద్ద ఎన్‌హెచ్ 40 (కర్నూల్-చిత్తూరు- రాణిపేట రోడ్డు),

కదిరి వద్ద ఎన్‌హెచ్ 42(ఉరవ కొండ-అనంతపురం- కదిరి- మదనపల్లె-క్రిష్ణగిరిరోడ్డు), ఎన్‌హెచ్ 40కి సంబంధించి కడప-రాయచోటిరోడ్డు రెండు లైన్లు చదును చేయబడిన వైపు నుండి నాలుగు లైన్ల వరకు విస్తరించడం చేయాలన్నారు. సిఆర్‌ఎఫ్ పథకం కింద 72,180కిలోమీటర్లు ఆరు రోడ్లు విస్తరణ రూ.109.70కోట్లు మంజూరు చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో మౌళిక రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రమంత్రిని విన్నవించారు. మంత్రితో పాటు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మదనపల్లె నియోజకవర్గలోని రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్లు మరమ్మత్తు పనులు చేపట్టక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుయువత శ్రీరామ్‌చినబాబు నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి

## ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి

**విజయవాడ.జూలై 17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఎన్జీవో అధ్యక్షుడు శివారెడ్డి కోరారు. జీపీఎస్ రద్దుపై పోరాడిన 1500 మంది ఉద్యోగులపై తప్పుడు కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసారన్నారు. ఈ కేసులన్నింటిని ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేయాలన్నారు.ఆ మేరకు ఏపీఎన్జీవోస్ ఒక ప్రకటన విడుదల చేసింది. గత ప్రభుత్వం ఉద్యోగులను అనేక విధాలుగా ఇబ్బందుల పాలు చేసినట్లు అభియోగించారు. మాజీ సీఎం జగన్ పాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీయే ప్రభుత్వం చక్కదిద్దాలని విజ్ఞప్తి చేశారు. వైకాంగ్రెస్ పార్టీ సర్కారు ఉద్యోగులు పొదుపు చేసుకున్న జీపీఎస్ సొమ్ము లను వాడేసుకుంది. రూ.25 వేల కోట్లకకు పైగా బకాయిలి చెల్లించాల్సి ఉంది. హెల్త్‌కార్డులు పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడ్డాం. మా హక్కులపై మాట్లాడనివ్వకుండా అడుగడుగునా నిర్బంధాలు విధించింది. కొందరికి అడ్డగోలుగా అధికారాలు కట్టబెట్టింది. అందుకే ఎన్నికల్లో ఉద్యోగ సంఘాలు వైకాపాకు బుద్ధి చెప్పి ఎన్డీయేకు మద్దతుగా నిలిచియా'ని పేర్కొన్నారు. ఓపీఎస్‌ను అమలు చేయాలన్న ఉద్యోగుల ఆకాంక్షను ఈ ప్రభుత్వం నెరవేరు స్తుందని శివారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వపాలనలో ఉద్యోగులకు జరిగిన అన్యా యంపై శ్వేతపత్రం విడుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎంను కోరారు.

# 15రోజుల హుండి ఆదాయం రెట్టింపు! -రూ.64.49కోట్లు రాబడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జులైనెలలో 16రోజులు హుండీ ఆదాయం రోజువారీగా దాదాపు 4కోట్లు రూపాయలు పైమాటగానే చేకూరింది. గత రెండువారాలు భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి 64.49కోట్లు రూపాయలు వసూలైంది. ప్రతిరోజూ సరాసరి 4కోట్లురూపా యలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 1వతేదీ సోమవారం 4.91కోట్లు రూపాయలు, 2వతేదీ 4.09కోట్లు, 4న 4.23కోట్లు, 9వతేదీ 4.51కోట్లు, 11న 4.23కోట్లు, 12న 4.69కోట్లు, 15న 4.72కోట్లు రూపాయలు అలాగే 16వతేదీ ఆణివార ఆస్థానం రోజున 4.15కోట్లు రూపాయలు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్ల రూపాయలు వరకు ఆదాయం రావడం విశేషం. స హజంగా వేసవిసెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లురూపాయలవరకు చేకూరు తుంది. జులైలో 16రోజులు ఆదాయం 64.49కోట్లు చేకూరడంతో నెలాఖరుకు 130కోట్ల రూపాయల వరకు హుండీ కానుకలు రావచ్చని టిటిడి అంచనా వేస్తోంది. ఇక భక్తుల విషయానికి వస్తే గత 16రోజులు సరాసరి 13లక్షలపైగానే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. 14న 84,797మందికి అనూహ్యంగా పెద్దసంఖ్యలో దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో సరాసరి 65వేలనుండి 70వేలమంది వరకు భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రపంచం లోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం ఐదువేల కోట్లరూపా యలు చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కోటీశ్వరుడుగానే గణాం కాలు చెబుతున్నాయి. గత ఏడాది జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరినట్లు రికార్డుల ద్వారా తెలుస్తోంది.




గుంతకల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న డీఆర్ఎం విజయకుమార్

# గుంతకల్లులో విస్తృత తనిఖీలు నిర్వహించిన నూతన డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే, జూలై 17 ప్రభాతవార్త** ప్రయాణీకుల, వినియోగదారుల, రైల్వే సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి విభాగానికి చెందిన సిబ్బంది నిబద్ధతతో కష్టించి పనిచేయాలని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డీఆర్ఎం యం.విజయకుమార్ హితవు పలికారు. ఇటీవల డీఆర్ఎంగా గుంతకల్లుకు విచ్చేసిన ఆయన డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు, భద్రత, విద్యుదీకరణ, డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించిన పనులపై దృష్టి సారించి సెక్షన్ల వారిగా సంబంధిత అధికారులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గుంతకల్లు జంక్షన్‌లోని ప్రతి కార్యాలయంను సందర్శించి పనితీరును అడిగి తెలుసుకుంటూ పలు సలహా, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు సూదర్శన్‌రెడ్డి, వీరయ్య, ఎల్లయ్య, చంద్రశేఖర్, మనోజ్, శ్రావణ్‌కుమార్, స్టేషన్ మేనేజర్ యం.ఎల్.మీనా, చీఫ్ క్రూ కంట్రోకల్ జి.ఎన్.స్వామి, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జాఫర్‌ఖాన్, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

## - కలెక్టర్ మోహన్ సగిలి



మైనింగ్ జరుగుతున్న ప్రాంతంలో కలెక్టర్

**తూర్పుగోదావరి గోదావరి జిల్లా బ్యూరో జూలై 17 ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించేవారిపై ఖఠిన చర్యలు తీసుకోవటం జరుగుతాందని షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు. బుదవారం గండేపల్లి మండలం సూరంపాలెం వద్ద ఉన్న రామేశంపేట గుండ్లమెట్ట ప్రాంతాలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి రెవిన్యూ, గునులు, విజిలెన్సు పోలీస్ శాఖల అదికారులతో కలిసి పరిశీలించారు. గుండ్లమెట్ట ప్రాంతంలో తవ్వకాలు జరిగిన ప్రాంతంలోనూ, జిరాయితీ భూముల వివరాలు, గతంలో ప్రభుత్వ అనుమతులు అక్రమంగా తరలిస్తూన్న మైనింగ్ అంశాలను కలెక్టర్ అదికారుల నుంచీ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లా డుతూ అక్రమంగా పలు క్వారీలలో అనుమ తులు లేకుండా మైనింగ్ జరుగున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇందుకు సంబందించి ఇప్ప టికే పలు వాహనాలు సీజ్ చేసామన్నారు.

# తన పుట్టిన రోజే చావు రోజంటూ ఎంపిడిఓ మెసేజ్

## బాధ్యులను వదలం: ఎమ్మెల్యే నాయకర్



ఆచూకీ తెలియని ఎంపిడిఓ వెంకటరమణ

**ప్రభాతవార్త జూలై17: నరసాపురం.** నరసాపురం ఎంపిడిఓ వెంకటరమణ ఆచూకీ గత 48 గంటలుగా తెలియలేదు. పైగా ఆయన తన భార్యకు పంపిన మెసేజులో తన పుట్టిన రోజే తన చావు రోజు అని పంపడం అందుకు తగ్గ ట్టుగా ఆయన ఫోను విజయవాడ మధురానగర్ ఏలూరు కాలువ వద్ద ఆఖరిగా సిగ్నల్ కట్ అవ్వడం పలు అనుమానాలకు తావు ఇచ్చింది. బుధవారం సాయింత్రం వరకు ఆయన ఆచూకీ తెలియలేదు. సూసైడ్ నోట్‌తో పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నరసాపురం సఖినేటిపల్లి రేవు మధ్య గల పంటు రేవుకు సంబంధించి వైసిపికి చెందిన చక్రవధానుల చిన దవేజి రూ.55 లక్షల వరకు బకాయి పడ్డారు. ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు ఇవాళ రేపు అంటూ వాయిదాలు వేసారు దీంతో పై అధికారుల నుంచి ఎంపిడిఓపై ఒత్తిడి పెరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడంతో ఎంపిడిఓ చుట్టూ ఉచ్చుబిగిసింది. రేవు పాటకు సంబంధించి నరసాపురం మండలం,సఖినేటిపల్లి మండలం నుండి కమిటీ కూడా వుంది. ఈ కమిటీ తాజాగా సమావేశమై రేవు బకాయిలకు సంబంధించి నిర్ణయం తీసుకొంది. పాటదారునిని తొలగించి రేవును గత కొన్ని రోజులుగా నరసాపురం మండల పరిషత్ నిర్వహిస్తోంది.ఇందులో భాగంగా రూ.55 లక్షల బకాయిల వసూలుకు సంబంధించి సరైన సాల్వెన్సీలు,మౌకిక హామీలు లేకపోవడంతో పరిస్థితి మరింత జఠిలమైంది. ఈ నేపద్యంలో ఎంపిడిఓ 10వ తేదిన విధులకు సెలవుపెట్టి 20వ తేది వరకు సెలవు మంజూరు చేయమని కోరారు. ఆయన విజయవాడ సమీపంలోని కానూరు మహదేవపురం కాలనీలో కాపురం ఉంటున్నారు.ఈ నెల 15న మచిలీపట్నంలో పని వుంది అని చెప్పి ఇంటి నుండి వెళ్ళారు.16వ తేది అర్ధరాత్రి భార్యకు మెసేజ్ పెట్టడంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై పెనమలూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.దీంతో పోలీసులు గాలించగా ఆయన వాహనం మచిలీపట్నం రైల్వేస్టేషన్‌లో వుంది. పాటదారు దవేజి నుండి బకాయిలు వసూలు చేసే అవకాశం కనపడకపోవడంతో తాను ఈ ఉచ్చులో బలైపోయినట్లు భావించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్‌కు లేఖ కూడా వ్రాసినట్లు వెల్లడైంది. వెంకటరమణ సహజంగా నిజాయితీపరుడని మాట పడడని చెబు తున్నారు. ఆయన కూడా తన లేఖలో తన పని చేస్తున్నంతకాలం ఎంతో నిజాయితీగా పని చేసానని రేవు వ్యవహారంలో మాత్రం చిక్కుకుపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పెన్షన్ విషయంలో భార్యకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిసింది.

వీటన్నిటిబట్టి ఎంపిడిఓ వెంకటరమణ ఏదో ఆఘాయిత్యానికి పాల్పడి వుంటారని వ్యవహారం సూసైడ్ లెటర్ వరకు వచ్చి ఉంటుందని భావిస్తున్నారు.నరసాపురం రేవు విషయంలో గతంలో కూడా ఒక ఎంపి డిఎం ఇలాగే బలైపోయిన చరిత్ర లేకపోలేదు.

# రాహుకేతుపూజలు చేసిన కేంద్ర మంత్రి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న కేంద్ర మంత్రి సింగ్ భగేల్

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రాజకీయ నాయకులు, జ్యూడిషియల్, సినీ ప్రముఖులు పూజలు జరిపించుకుంటున్నారు.ఈ నేపధ్యంలో బుధవారం కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి ఎస్‌పి సింగ్ భగేల్ కుటుంబసభ్యులతో వచ్చారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆయన ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్ ఏర్పాట్లను చేపట్టారు.ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులు నారాయణన్ కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించారు. తరువాత వారికి ఆలయంలోని స్వామి అమ్మవార్ల గర్భాలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆలయ నిర్మాణం గురించి ఇక్కడి పూజలకు సంబంధించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆలయ నిర్మాణం ఎవరి కాలంలో జరిగిందో కూడా మంత్రి తెలుసుకున్నారు. తరువాత ఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారు. ఆలయం తరఫున వారికి తీర్థ ప్రసాదాలను ఎసి మల్లికార్జున్ ప్రసాద్ అందించారు.

# రేపట్నుంచి ఇంజనీరింగ్ మొదటిసంవత్సరం తరగతులు

**విజయవాడ, జులై 17, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్దినీవిద్యార్దులు రేపట్నుంచి(శు క్రవారం) తరగతులు ప్రారంభిస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖసంచాలకులు, ఇంజనీరింగ్ ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ నవ్య తెలిపారు. ఇంజనీరింగ్ ప్రవేలాకు నిర్వహించిన ఏపిఈఏపిసెట్-24 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడతలో సీట్లకేటాయింపును పూర్తిచేసినట్లు బుధవారం ఆమె ఓప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్దులు ఈనెల 24వతేదీలోపు తమకు నిర్దేశించిన కళాశాలలో అన్‌లైన్ రిపోర్టింగ్‌తోపాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తిచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపరీక్షలో అర్హత పొందిన 1,86,031 మందిలో తొలివిడత కౌన్సిలింగ్ కోసం 1,28, 619మంది విద్యార్దులు నమోదు చేసుకోగా ధృవీ కరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28, 065మంది అర్హత సాధించారని చెప్పారు.

# శ్రీకాళహస్తిలో మొహర్రం వేడుకలు, ముగిసిన నిమజ్జనం



శ్రీకాళహస్తిలో పీర్లను ప్రతిష్టించిన దృశ్యం: ఉపవాసదీక్ష ముగింపు సందర్భంగా ఇఫ్తార్ చేస్తున్న ముస్లింలు

**శ్రీకాళహస్తి,జూలై 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో పది రోజుల పాటు జరిగిన పీర్లపండగ బుధవారం రాత్రి నిమజ్జనంతో ముగిసింది. బుధవారం పట్టణానికి చెందిన ముస్లింలు ముత్యాలమ్మగుడివీధిలోని బారాఇమాం మకాన్‌లో ఇస్తార్ విందులు జరుపుకున్నారు. గతంలో శ్రీకాళహస్తిలోని వీధి వీధిలో పీర్ల పండగను జరిపే వారు. ఇవి సంతాప దినాలు అయినప్పటికి అవగాహనా రాహిత్యంతో సంబరాలు జరుపుకునే వారు.ఏడవ రోజు ఏడు ప్రాంతాల్లోని పీర్లను ఊరేగింపులు జరిపే వారు. అన్ని ప్రాంతాలకు చెందిన పీర్ల మకాన్‌ల నిర్వాహకులు ముత్యాలమ్మగుడి వీధిలోని మకాన్ వద్దకు చేరుకొని అక్కడ నుంచి మేళ తాళాలు,మంగళవాయిద్యాలతో ఆట పాటలతో పూసల వీధి వరకు సాగించే వారు. పట్టణంలోని జయరామారావువీధిలోని పూసల వీధిలో రెండు చోట్ల,ముత్యాలమ్మగుడి వీధిలో మూడు చోట్ల,కుమారస్వామి తిప్పలో మూడు చోట్ల గాంధీవీధి, బహాదూరుపేటలో ఒక్కొక్క చోట,దర్గా మిట్టలో ఒక చోట ప్రతిష్టించి సంబరాలు జరుపుకునే వారు. ఏడవ రోజు ఊరేగింపులు, ఎనిమిది, తొమ్మిదవ రోజు అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలను నిర్వహించే వారు. పదవ రోజు నిమజ్జనం జరిపే వారు. ఇస్లాం మతం విధానాలకు సంబంధించి అవగాహన లేనపుడు కొన్ని కార్యక్ర మాలు నిర్వహించే వారు. చేయకూడని వ్యవహారాలను అచరించే వారు. అయితే ఇస్లాం మతం, ఆ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త ఆచరించిన విధానాలపై అవగాహన కల్పించటంతో పరిస్థితుల్లో మార్పు వస్తుంది. వాస్తవంగా మొహరం అంటే ఇస్లాం మతం కోసం ఆశువులు బాసిన హసన్, హుసేన్‌ల సంస్మర్ణార్థం జరిపే ప్రార్థనలు. అయితే దానిని అవగాహన లేని రోజుల్లో సంబరాలు జరిపే వారు. కానీ నేడు యువకుల్లో అవగాహన పెరిగింది. ఇస్లాం మతం ఏం చెబుతుంది? ఈ మత వ్యాప్తి కోసం మహమ్మద్ ప్రవక్త కృషి పట్ల అవగాహన కల్గుతుంది. మత పెద్దలు కల్పిస్తున్నారు. దాంతో మార్పు వస్తుంది. అయితే ఇంకా పాత నెల్లూరు బస్టాండు, పూజల వీధి, దర్గా మిట్ట ప్రాంతాల్లో పీర్లపండను ఘనంగా నిర్వహిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## 24న తిరుమలలో పల్లవోత్సవం



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** మైసూరు మహారాజు జన్మించిన ఉత్తరాభాద్ర నక్షత్రం పురస్కరించుకుని ఈనెల 24వతేదీ పల్లవో త్సవం తిరుమలలో జరగనుంది. ఆరోజు సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనం తరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఊరేగింపుగా కర్నాటక సత్రానికి వేంచేపు చేస్తారు. అక్కడ కర్నాటక రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామిఅమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పిస్తారు. మైసూరు మహారాజు జ్ఞాపకార్థం దాదాపు 300 సంవత్సరాల నుండి తిరుమలలో పల్లవోత్సవం జరుగు తోంది. స్వామి అమ్మవార్తలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు పంపిణీ చేస్తారు.

## మొగలిచెర్ల దత్తక్షేత్రంలో 21న గురుపౌర్ణమి మహోత్సవం

**తిరుపతి,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా ఈనెల 21వతేదీ ఆదివారం నెల్లూరుజిల్లా లింగసము ద్రం మండలం మొగలిచెర్లగ్రామం లోని అవ ధూత దత్తాత్రేయస్వామి మందిరంలో విశేష పూజలు జరుగుతాయి. ఆరోజు ఉదయం 5 గంటల నుండి 7గంటల వరకు దత్తాత్రేయ స్వామి విశేష సుప్రభాతసేవ, ఉదయం 7గంటల ఉండి రాత్రి 8గంటల వరకు దత్తాత్రేయస్వామి అంతరాలయ ప్రత్యక్ష దర్శనం ఉంటాయి. అంతేగాక గురుపౌర్ణమి సందర్భంగా ఆ రోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు దత్తహోమం ,ఉత్సవమూర్తికి అభిషేకాలు జరుగుతాయి.

ఈహోమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ 9908973699 ,9948742865నంబర్లకు సంప్రదించాలని కోరారు. 21వతేదీ మధ్యా హ్నం, రాత్రికి మందిరం వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది.

## ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సంతోషం

### - కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని మోదీ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు మరింతగాచేరువవుతున్నాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగాఉన్నారని కేంద్రమంత్రి ఎస్‌పి సింగ్‌బాగల్ తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపి కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు:మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో టిడిపి కూటమి ప్రభుత్వంలో మంచి రోజులు వచ్చాయని, రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రగనులు,ఎక్సైజ్‌శాఖమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని అన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి వెంట తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఉన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి



**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణా ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తెలంగాణా బిఆర్‌ఎస్ మాజీమంత్రి గంగుల ప్రభాకర్,బిసి సంఘం నాయకుడు,ఎంఎల్‌సి కృష్ణయ్య వేర్వేరుగా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దళారులపై ఉక్కుపాదం - భక్తుల భద్రతకు ప్రాధాన్యతనివ్వండి

### - టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం: నూతన ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,జులై 17ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తులను మోసగించే దళారులపై ఉక్కుపాదం మోపాలని, భక్తులకు దర్శనం, వసతి కల్పన పారదర్శకంగా అందుకునేలా పోలీసులు కూడా తగిన సహకారం ఇవ్వాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సూచించారు. భక్తుల భద్రతతోబాటు నేరాలనియంత్రణ, ఆలయ రక్షణపై టిటిడి విజిలెన్స్‌తో సమన్వయం చేసుకుని పనిచేయాలని నిర్దేశించారు. దేశం నలుమూలల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారని, వారితో పోలీసులు గౌరవంగా మాట్లాడి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పిక్‌ప్యాకెట్ నేరగాళ్ళు, సెల్‌ఫోన్ దొంగలు,తల్లిదండ్రులను ఏమార్చి పిల్లలను అపహరించే వారిపై గట్టి నిఘా పెట్టి కట్టడి చేయాలన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎల్.సుబ్బరాయుడు ఆకస్మికంగా తిరుమలలోని పోలీసు కాంప్లెక్స్‌లో ఉన్న 1టౌన్, 2టౌన్, క్రైమ్ పోలీసుస్టేషన్‌లను, కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును తనిఖీ చేశారు. తిరుమల ఆలయం పరిసరాల్లో దళారులు, హాకర్లు ,అనధికారికంగా ఉండకుండా చూడాలని ఆదేశించారు.

పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించి, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మరింద కట్టుదిట్టంగా విధులు నిర్వహించేలా చూడాలని సిఐలు విజయకుమార్, సత్యనారాయణకు ఎస్పీ ప్రత్యేకంగా సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తిరుమల అదనపు ఎస్పీ విమలకుమారి, డిఎస్పీ శ్రీనివాసాచారి ఉన్నారు.

18-7Pg6exHMNWJQE.qxd:18-7Pg6exHMNWJQE.qxd 1/1/02 8:46 AM Page 1



# పద్మావతి మహిళావర్సిటీలో జాతీయ స్థాయి సెమినార్

**తిరుపతి విద్య, జులై 17, ప్రభాతవార్త** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతిలో మహిళా అధ్యయన కేంద్రం, ఎస్వీ యూనివర్శిటీ విద్యా విభాగం, ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ న్యూఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సెమినార్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ఫాత్ వే ఫర్ ద ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ స్టేటస్, చాలెంజ్స్, స్టాటజీస్ 17,18వ తేదీలలో నిర్వహిస్తున్నారు. నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ డి. ఉమాదేవి సెమినార్ యొక్క థీమ్‌ని వివరించారు. ముఖ్యంగా భారతదేశంలో నైపుణ్యాలతో కూడిన విద్య చాలా అవసరమని ఎన్ఈసి 2020లో సామాజిక అవసరాలతో కూడిన విద్య పాలసీలు తీసుకురావల్సిన ఆవశ్య కత. ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ప్రొఫె సర్ ఎల్. రాజా ఫార్మల్ డీన్, జిఆర్ఐ, ప్రెసిడెంట్ ఐఏఈఏ ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్‌గా వ్యవ హరించారు. ఆయన నైపుణ్యాలు, సాధికారత, ట్రాన్స్ఫర్మేషన్ గురించి తెలిపారు. డాక్టర్ పార్థసారథి, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి దాసన్ విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నారు. ప్రాథమిక స్థాయి వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. విద్యకి బడ్జెట్ ఎక్కువ కేటాయించాలని అప్పుడే దేశం అభ్యున్నతి స్థాయిలో ఉంటుందన్నారు. తదుపరి కేసి చైదరి, అడ్వైజర్ ఐఏఈఏ, న్యూఢిల్లీ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విద్య నేర్చుకోవడానికి వయస్సుతో సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సావనీరు రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో భారతదేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, వెస్ట్ బెంగాల్, కేరళ, డిల్లీ నుంచి వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యులు, విద్యార్థులు, మహిళా విశ్వవిద్యాలయం వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం తదితరులు పాల్గొన్నారు.


జాతీయస్థాయి సెమినార్‌లో పాల్గొన్న ప్రొఫెసర్లు

# భూసారం పెంపునకు ప్రాధాన్యత

## - వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు


వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావుకు అభినందనలు తెలుపుతున్న సిబ్బంది

**విజయవాడ,జులై17,ప్రభాతవార్తప్రతినిధి:** శతాబ్దాల కాలం నుంచి అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు ఆదాయం పెంపే లక్ష్యమని నూతనంగా వ్యవసాయ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.డిల్లీరావు అన్నారు.వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో వేద పండితుల పూర్ణకుంభ స్వాగతంతో కార్యాలయంలోకి కార్యాలయ ఉద్యోగులు ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో విధులకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చంనాయుడు అధికారులకు ధన్యవాదాలను కమీషనర్ ఎస్.ఢిల్లీరావు తెలి పారు. రైతు ప్రయో జనాల కోసం వ్యవ సాయ శాఖ తీసుకో నున్న చర్య లను వివరిం చారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ఎక్కడెక్కడ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే పరిస్థితులు ఉన్నాయో లాభ నష్టాలను బేరీజు వేసుకొని రైతులకు ప్రయోజ నకరంగా ఉండేలా అమలు చేస్తా మన్నారు. ముఖ్యంగా పెట్టుబడి వ్యయం తగ్గిం చేందుకు సాంకేతిక పరిజ్ఞానం విని యోగాన్ని పెంచేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేస్తామన్నారు. ఇటీవల ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి లభించిన అంతర్జాతీయ పురస్కారం "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ' స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా రైతులను సిద్ధం చేస్తా మన్నారు. రాష్ట్రంలోని రైతుల జీవితాలలో మరింత మార్పు తెచ్చేలా శాఖ పనితీరు ఉంటుందన్నారు. దేశానికి రైతే వెన్నెముక అనే సూత్రానికి త్రికరణ శుద్ధిగా తాను నమ్ముతానన్నారు.

అనంతరం చిర్రావూరు గ్రామానికి చెందిన పోకల పాములు, వీరిశెట్టి శివయ్య, శ్రీనివాసరావు, చిన్న వడ్లపూడి గ్రామానికి చెందిన గూడూరు గోపాలరావు, రాయంకుల వెంకటేశ్వరరావు, వలివేటి జగన్మోహన్ రావులను కమీషనర్ ఢిల్లీరావు సన్మానించారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి వి స్వర్ణ జయలక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ మరియు శిక్షణ కేంద్రం డైరెక్టర్ బి.ప్రసాద్,

ఆత్మ డైరెక్టర్ వివి విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ వి.శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.బాలసుబ్రమణ్యం, జె.జగ్గారావు, జిల్లా వ్యవసాయ అధికారులు ఎస్.నాగమణెమ్మ వెంకటేశ్వర్లు విజయ భారతి బాల భాస్కర్ ఎటఎ సంఘం కార్యదర్శి ప్రవీణ్ పలువురు అధికారులు సిబ్బంది కమీషనర్ ఢిల్లీరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

# పొదల్లో బాలిక మృతదేహం

### అత్యాచారమా, హత్యా?

### ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**దొరవారిసత్రం, జులై 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ సరిహద్దులో వున్న రైస్‌మిల్ అడవి పొదల్లో 8 సంవత్సరాల బాలిక కామాంధుడి చెరలో అత్యాచారానికి గురై మృతి చెంది వున్న సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలిలా వున్నాయి. చెన్నై-కలకత్తా జాతీయ రహదారి పక్కనే వున్న రైస్‌మిల్‌లో పనిచేసేందుకు బీహార్ రాష్ట్రానికి చెందిన పలువురిని కూలీల నిమిత్తం తీసుకు వచ్చారు. వారికి వంట వార్పు చేసేందుకు లాలూక్ (32) అను అతన్ని వంటమాస్టర్‌గా నియమించుకున్నారు. ఇతనికి 8 ఏళ్ల వయసు గల కుమార్తె అనిక కుమారి ఉంది. చిన్నారి కనిపించకపోవడం, పరిసర ప్రాంతాల్లో వెతకడంతో చెట్ల పొదల్లో మృతిచెందిన పాపను కనుగొన్నారు. చనిపోవడానికి కారణాలేమని ఊహించిన వారికి అంతుపట్టలేదు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారి నుండి వివరాలు సేకరించారు. సిసి ఫుటేజీ పరిశీలించడంతో కూలీ పనికి వచ్చిన బీహార్ యువకుడు దిలీప్(21) ఉదయం 10 గంటల సమ యంలో చేయి పట్టుకుని శవమై పడివున్న ప్రాంతం వైపు తీసుకెళ్లినట్లు గుర్తించారు. అతడు గంజాయి మత్తులో ఉన్నట్లు కూలీలే ఆరోపిస్తున్నారు. అక్కడ పరిస్థితులు చూసి చిన్నారిపై అత్యాయత్నానికి పాల్పడి ప్రాణం తీసి ఉంటాడని పలు అనుమానాలకు తావిస్తోంది. దిలీప్ పలుమార్లు మత్తులో ఉంటున్నట్లు కూడా బీహార్ కూలీలు వాదనగా ఉంది. అభం శుభం ఎరుగని ఎనిమిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడి చంపేసే ఉంటాడని ఆ గ్రామస్తులు కూడా పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ సంఘటనపై నాయుడుపేట డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్.ఐ తిరుమలరావులు బాలిక మృతి చెందిన పలుకోణాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు. సిసి కెమెరా ద్వారా దిలీప్ దీనికి బాధ్యుడై ఉండాడని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలిక మృతదేహాన్ని నాయుడుపేట సామాజిక వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# ప్రయాణికుడి ప్రాణాలను కాపాడిన నారా భువనేశ్వరి

**రేణిగుంట, జులై 17 ప్రభాతవార్త:** హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు గురికాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి తక్షణం స్పందించి ఆయన ప్రాణాలను కాపాడి పలువురు మన్ననలను పొందిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా... హైదరాబాద్ నుంచి తిరుపతి వస్తున్న విమానంలో శశిధర్ అనే ప్రయాణికుడు శ్వాస పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతూ తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు. విమానంలో ప్రయాణిస్తున్న నారా భువనేశ్వరి పరిస్థితులను గమనించి సమాచారాన్ని సీఎం పేషికి తెలియజేశారు. సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు విమానాశ్రయం అధికారులు వెంటనే విమానం వద్దకి వైద్యులతో అంబులెన్స్ తీసుకెళ్లారు. విమానం ల్యాండ్ కాగానే అస్వస్తతకు గురైన శశిధర్‌ను యుద్ధ ప్రాతిపదికన విమానం నుంచి నేరుగా అంబులెన్స్‌లోకి దింపారు. అందులోని వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి విమానాశ్రయంలో ఉన్న అమర ఆస్పత్రి అవుట్ పేషెంట్ సెంటర్‌లో చికిత్స అందించడంతో శశిధర్ కోలుకున్నాడు. ఆయన నారా భువనేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు.


అస్వస్థతకు గురైన శశిధర్

# ఎడారిలో కష్టాలు పడ్డ శివకు విముక్తి

### రాష్ట్ర మంత్రి చొరవతో సొంతూరుకు చేరుకున్న శివ, కుటుంబంలో వెల్లువిరుస్తున్న ఆనందం, ఆదుకున్న అందరికి పాదాభివందనం


కుటుంబ సభ్యులతో కువైట్ బాధితుడు శివ

**పీలేరు, జులై 17 ప్రభాతవార్త:** గత వారం రోజులుగా తెలుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి శివ గత ఏడాది క్రితం భార్య పిల్లలను పోషించుకోవాలని భావించి అధిక వడ్డీలకు అప్పుచేసి జీవనోపాధికోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన విషయం విధితమే. అయితే నమ్మిన ఏజెంటే నట్టేట ముంచి శివ కు మాయమాటలు చెప్పడమే కాకుండా మోసగించి ఇరాన్ సరిహద్దులలో మేకల కాపరిగా ఏడారిలో ఉద్యోగం వేయించాడు. అయితే కుటుంబ పోషణ కోసం గత కొన్ని నెలలుగా అష్టకష్టాలు పడి ఉద్యోగం చేస్తున్నా అక్కడి కువైట్ యజమాని శివను మరింత దుర్భర జీవితంలోకి నెట్టివేయడంతో ఆకలికి అలమటిస్తూ నిరుపేదను ఆదుకోవాలని తమ కష్టాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సోషియల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇది చూసిన, విన్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు స్పందించి ఇండియా ఎంబసీతో మాట్లాడి శివను ఇండియాకు రప్పించి ప్రాణాలను కాపాడారు. కుటుంబ స్థితి గతులను తెలుసుకుని గల్ఫ్ దేశాలలో ఉన్న ఎన్ఆర్ఐ తెలుగుదేశం అనుబంధ సంఘాల నాయకులతో చర్చించి ఎట్టికేలకు శివకు విముక్తి కల్పించారు. వివిద పార్టీల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయంతో పాటు సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. జనసేన పార్టీ బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో కీలకపాత్ర పోషించింది. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్, నవీన్, చిరంజీవి బాధిత కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు.

# మొహారం పండుగ వేళ.. కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తత

- పీర్ల ఊరేగింపులో ఇరు సామాజిక వర్గాల మధ్య గొడవ
- పీర్లతో రోడ్డుపై బైఠాయించిన ముస్లిం సోదరులు
- పోలీసులతో ఇరు వర్గాల తీవ్ర వాగ్వాదం
- ఎమ్మెల్యే ఉగ్ర రాకతో తప్పెట్లతోనే పీర్ల ఊరేగింపు

**కనిగిరి, జులై17, ప్రభాతవార్త** కుల మతాలకు అతీతంగా జరుపుకునే మొహారం పండుగ.. కనిగిరిలో తీవ్ర ఉద్రిక్తకు దారి తీసింది. పీర్ల ఊరేగింపులో ఇరు సామాజిక వర్గాల మధ్య జరిగిన వాదన చిలికి చిలికిగాలి వానలా మారింది. ముస్లిం సోదరులు ఒక అడుగు ముందుకేసి ఒంగోలు బస్టాండ్ ప్రధాన రహదారిపై రెండు దఫాలుగా బైటాయించడంతో ట్రాఫిక్ భారీ స్థాయిలో నిలిచింది. పోలీసులు వరు సామాజిక వర్గాల వారితో సంప్రదింపులు జరిపి సర్దిచెప్పిన వినకపోవడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది. దీంతో గంటల తరబడి కనిగిరి బొడ్డు చావిడి వద్ద పీర్ల ఊరేగింపు.. సలాం తీసుకునే ప్రక్రియ గంటల తరబడి ఆలస్యమైంది. బొడ్డు చావిడి వద్ద బుధవారం కనిగిరిలో జరిగిన మొహారం పండుగ వేడుకలు ముస్లిం, ఆర్యవైశ్యల సామాజిక వర్గాల మధ్య జరిగిన వాధన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కనిగిరి శంఖవరం పీర్ల బొడ్డు చావిడి వద్ద సలాం అందుకొనే సాంప్రదాయం ఉంది. ఈ క్రమంలో ఆర్యవైశ్యులు బొడ్డుచావిడి వద్ద తప్పెట్లు కొట్టకుండా సలాం అందుకోవాలని కోరారు. దీంతో పాటుగా తొలిఏకాదశి పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద తప్పెట్లు కొట్టకుండా వెళ్లాలని పట్టు పట్టారు. పీర్లను ఊరేగించే ముస్లిం సోదరులు మాత్రం ఆనవాయితీగా తప్పెట్లు కొడుతూ సలాం అందుకునే సాంప్రదాయం ఉంది. కాబట్టి తప్పెట్లతోనే వెళ్తామని భీష్మించుకుని కూర్చున్నారు. తొలుత రెండు సార్లు ముస్లిం సోదరులు పీర్లతో పాటు తప్పెట్లు మోగించుకొని రావడంతో ఆర్యవైశ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాదనలు పోలీసులు ఇరు సామాజిక వర్గాల పెద్దలను సంప్రదించి సర్ది చెప్పిన వినకపోవడంతో పోలీసులు పలు ఇబ్బందులు పడ్డారు. దీంతో పాటుగా పీర్ల ఊరేగింపులో కొంత మంది ఆకతాయిలు చేసిన చేష్టాలు, హావ భావాలను నియంత్రించడంలో పోలీసులు అవస్థలు పడ్డారు. బొడ్డుచావిడి వద్ద ముస్లిం యువకులు పచ్చ జెండాను ప్రదర్శిస్తూ నృత్యాలు చేస్తుండగా, ఆర్యవైశ్యులు తప్పెట్ల మోత ఆపలేదని కోపోద్రిక్తులై .. జై శ్రీరామ్ అంటూ కాషాయ జెండాలను ప్రదర్శించారు. దీంతో పోలీసులు తీవ్ర స్థాయిలో ఇరు సామాజిక వర్గాలను నియంత్రించిన శాంతించలేదు. అనంతరం ముస్లిం సోదరులు ఒంగోలు బస్టాండ్ ప్రధాన రహదారిపై రెండు దఫాలుగా బైటాయించడంతో వాహనాల రాకపోకలు భారీ స్థాయిలో నిలిచాయి. పోలీసులు ఇరు వర్గాల పెద్దలతో చర్చలు జరిపినా ఫలించలేదు. తర్వాత సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఇరు సామాజిక వర్గాలు సమన్వయం పాటించాలని, ఇరు వర్గాలు గొడవలు పడరాదని, ముస్లిం సోదరులతో మాట్లాడి పీర్లతో సహా తప్పెట్లు మోతతో బొడ్డుచావిడి వద్దకు చేరుకున్నారు. అనంతరం ఉగ్ర ఆర్యవైశ్యులతో మాట్లాడారు. ఎప్పటి లాగానే పీర్లు తప్పెట్ల మోతలతో ముస్లిం సోదరులు కోలాహాల మధ్య సలాం అందుకుని రామాలయం మీదుగా వెళ్ళటం జరిగింది. ఈ క్రమంలో ఆర్యవైశ్యులు వారి మనోభావాలు దెబ్బతిన్నాయని పలువురు చర్చించుకోవడం కనిపించింది. దేవాలయాల వద్ద తప్పెట్లను మోగించడం భావ్యం కాదని,

అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ముస్లిం సోదరులు వినలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర దగ్గరుండి తప్పెట్లతోనే పీర్లను తీసుకుని రావడం బాధాకరమని ఆర్యవైశ్యులు చర్చించుకుంటున్నారు. ఉగ్ర గెలుపులో అత్యధిక మెజార్టీ తెచ్చిన రామాలయం వార్డులో ఇలా జరగడం పలువురు ఆర్యవైశ్యులు జీర్ణించుకోలేక పోతున్నారు. తొలి ఏకాదశి పండుగ రోజున మానసిక వేదనకు గురవుతున్నామని చర్చించుకోవడం కొసమెరుపు.



# ఫ్యాక్టరీల్లో ప్రమాద ఘటనలు విషాదకరం

- వైఎస్సార్సీ నేతలు, అధికారుల అవినీతితోనే నేడు ప్రమాదాలు
- అన్ని ఫ్యాక్టరీలు, బాయిలర్స్‌ను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించాం:కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్లలో వైఎస్సార్సీపాలనలో అనుభవం లేని అధికారులను నియమించి, థర్డ్‌పార్టీ చేతిలో సేఫ్టీ ఆడిట్‌ను పెట్టి లంచాలు కొల్లగొట్టటంతోనే నేడు రాష్ట్రంలో ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్, వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉచిత ఇసుకపై వైఎస్సారీసన నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయని అన్నారు. ఇసుక గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. గత ఐదేళ్ల ఇసుక మాఫియాను గుప్పిట్లో పెట్టుకుని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తి జగన్‌రెడ్డి అని అన్నారు. ఇసుకను గుప్పిట్లో పెట్టుకుని భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారన్నారు. సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు వైఎస్సార్సీ అరాచక పాలనలో రోడ్డునపడ్డారన్నారు. వైఎస్సార్సీ పాలనలో ఇసుకలో రూ.9,750 కోట్లు కొట్టేశారన్నారు. రైతుల గురించి మాట్లాడే హక్కు వైఎస్సార్సీ కి లేదన్నారు. ఆ పార్టీ అరాచక పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఎపి దేశంలో మూడోస్థానంలో ఉందన్నారు. ఖజానాను ఖాళీ చేసి ధాన్యం డబ్బులు కూడా చెల్లించుకుండా రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.వెయ్యి కోట్లు చెల్లించి రైతులను ఆదుకున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 1వ తేదీన రూ.7వేల పింఛన్ ఇచ్చామని మంత్రి తెలిపారు. ఓటమిని జీర్ణించుకోలేని వైఎస్సార్సీ నేతలు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. అబద్ధాలతో అవగాహనలేని ప్రెస్‌మీట్‌లు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలపై జగన్‌రెడ్డి మాటలు హాస్యాస్పందంగా ఉన్నాయన్నారు. వికాస సంస్థతో ద్వారంపూడి దోపిడి గురించి అందారికీ తెలిసిందే అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా నిరుద్యోగ భృతి, మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పామని, అన్నట్టుగానే మెగా డిఎస్సీకి ఏర్పాట్లు జరుగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దానిపై సిఎం చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే సంతకం చేశారని గుర్తుచేశారు. నిరుద్యోగ భృతికి మేం కట్టుబడి ఉన్నామని, స్కిల్ సెన్సెస్‌తో ఉపాధి కల్పనకు కృషిచేస్తామని తెలిపారు. చంద్రబాబు పాలనలో కచ్చితంగా ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, మీ అవినీతి, అరాచక పాలనకు ఫలితమే. మీకు వచ్చిన 11 సీట్లు అని అన్నారు.




ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# చంద్రబాబు పాలనలో గిరిజనుల అభివృద్ధి

**విజయవాడ, జులై 17, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో గిరిజనులు ఎంతో అభివృద్ధి సాధించారని ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ సింగ్‌నగర్‌లో జరిగిన ఏకలవ్య జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో 108 నియోజకవర్గాల్లో ఏకలవ్యుని విగ్రహాలకు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. పట్టుదల, గురుభక్తి కలిగిన మహనీయుడు, గిరిజనులకు మూలపురుషుడు అయిన ఏకలవ్యుడుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళుతున్న గిరిజన సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వ హాయంలో జగన్ మోహన్‌రెడ్డి అనుచరులు, ప్రజాప్రతినిథులు గిరిజనులపై దాడులు చేసి ట్రాక్టర్లతో గిరిజన మహిళలను తొక్కించి వారి భూములను ఆక్రమించుకున్నారని, ఉన్నత విద్యనభ్యసించి ఉద్యోగాల్లో వున్న వారి కుటుంభాలను ప్రలోభాలకు గురిచేసి వారి కాపురాలు చిన్నాభిన్నం చేస్తున్నారని, గిరిజన మహిళలను ఆటబొమ్మలుగా చూస్తున్నారన్నారు.

# నాయకత్వ నైపుణ్యానికి నిండైన నిదర్శనం

## - కెనరా బ్యాంకు ఒఎ జనరల్ సెక్రటరీగా రవికుమార్ సత్కార సభలో ప్రముఖుల అభినందన


రవికుమార్‌ను సత్కరిస్తున్న అసోసియేషన్ నేతలు

**అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాంకింగ్ రంగంలో ఛాంపియన్ ఆఫ్ ఛేంజ్: ఎ రిమారకబుల్ యూనియన్ లీడర్‌గా కె.రవికుమార్ గణనీయమైన ప్రభావాన్ని చూపారు. 2021లో ఆయన సిబిఓఏలో అతిపిన్న వయస్సులోనే జనరల్ సెక్రటరీగా విశేష ఘనత సాధించారు. అదనంగా ఎఐబిఓసి ఇటీవల త్రైవార్షికంలో, ఆయన సీనియర్ వైస్ ప్రెసెడెంట్‌గా ఎన్నికయ్యారు. పరిశ్రమలో ఆయన వేగంగా ప్రతిభాపాటవాలతో ఎదగటం ఆయన అంకిత భావానికి, నాయకత్వ నైపుణానికి నిదర్శనంగా పలువురు ప్రముఖులు ప్రస్తుతించారు. కాగా బుధవారం సిబిఓఎ విజయవాడ ఆధ్వర్యంలో రవికుమార్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి సిబిఓఎ ఉపాధ్యక్షుడు పి.రామప్రసాద్ అధ్యక్షత వహించారు. విజయవాడ సర్కిల్ ఆఫీస్ జిఎం పి.రవివర్మ, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ఎజిఎం జిఎన్‌బి ఆనంద్‌కుమార్‌లను సన్మానించారు. జెజిఎస్, సిబిఓఎ జీవన్ సత్య ప్రకాష్ ప్రారంభోత్సవ ఉపన్యాయం చేశారు. రవికుమార్ ఎఐబిఓసి త్రైవార్షిక సదస్సు కార్యక్రమాలను చర్చించారు. అనంతరం సమావేశంలో సిబిఓఎ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథులు జిఎం రవివర్మ, ఎజిఎం ఆనంద్‌కుమార్ తదితరులు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా పదోన్నతి పొందిన రవికుమార్‌ను ప్రశంసించారు. ఎఐబిఓసిలో సిబిఓఎ పాత్రను అభినందించారు. మేనేజ్‌మెంట్‌కు సిబిఓఏ అందించిన మద్దతు మరియు రవికుమార్ నాయకత్వంలో సాధించిన విజయాలను పేర్కొన్నారు. సిబిఓఎ వైస్ ప్రెసిడెంట్ రామ ప్రసాద్ రవికుమార్ పదోన్నతిపై అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా రవికుమార్ కెనరా బ్యాంకులో తన ప్రయాణం గురించి పలు అంశాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం తనకు లభిస్తున్న గుర్తింపు కేవలం కెనరా బ్యాంకు మద్దతు వల్లనే అని అన్నారు. రోజువారీ కార్యకలాపాల్లో సమగ్రత, అప్రమత్తత ప్రముఖ్యత, వర్తమానంలో జీవిచంటం ప్రాముఖ్యతల గురించి తెలిపారు. తనకు జరిగిన సత్కారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో

### ముగ్గురు ఐటిఐ విద్యార్థులకు గల్ఫ్‌లో ఉద్యోగాలు


జాబ్ ఆఫర్స్ లెటర్లు అందజేస్తున్న మంత్రి సవిత

అమరావతి, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి: టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్‌లో శిక్షణ పొందిన ముగ్గురు విద్యార్థులు గల్ఫ్‌లో ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు పొందిన వారిలో ఈపూరి హరీష్‌బాబు (గుంటూరు), షేక్ వలీ (బాపట్ల), చింతా హరినాథ్ (యలమంచిలి) ఉన్నారు. వీరు ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచితంగా శిక్షణ పొందటంతోపాటు టిడిపి ఎంపవర్మెంట్ సహకారంతో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత బుధవారం ఇక్కడి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమం వీరికి జాబ్ ఆఫర్ లెటర్స్ అందజేశారు.

విద్యార్థులను మంత్రి అభినందిస్తూ సిఎం చంద్రబాబునాయుడు పేరు నిలబెట్టేలా పనిచేయాలని అన్నారు. కార్యనరకమంలో టిడిపి బ్రాహ్మణ సాధికారిత విభాగం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కె.బుచ్చిరామ్ ప్రసాద్, బిసి వెల్ఫేర్ విభాగం కో-ఆర్డినేటర్ వి.గురుమూర్తి, టిడిపి ఎంపవర్మెంట్ సెంటర్ ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ యామిని, ట్రైనర్లు వి.భాను, అధికారి ఉమామహేశ్వరి ప్రతినిధులు డివి రావు, డొమ్నిక్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ మార్షల్ లుధియారావు హఠాన్మరణం

## - నేడు బాపట్ల జిల్లా అల్లూరులో అంత్యక్రియలు



**బాపట్ల, జులై 17, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా పిట్టలవానిపాఎలం మండలం అల్లూరుకు చెందిన అసెంబ్లీ మార్షల్ కె.లుధియారావు (39) విధి నిర్వహణలో బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. విధుల్లో ఉన్న ఆయన అకస్మాత్తుగా గుండెపోటు రావటంతో మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్టు పోలీసువర్గాలు తెలిపాయి. ఎపిఎస్పీ విభాగంలో చేరిన లూధియారావు గ్రేహౌండ్స్ ఏఆర్‌లో పనిచేఇస్తూ, అసెంబ్లీలో మార్షల్‌గా విదులు నిర్వహిస్తున్నారు. మృతుడికి భార్య మెస్సీ గ్రెస్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. లూధియారావు అంత్యక్రియలు గురువారం పోలీసు అధికార లాంఛనాలతో పిట్లలవానిపాలెం మండలం, అల్లూరులో నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# భక్తిప్రపత్తులతో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

**జగ్గయ్యపేట, జులై 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో తొలి ఏకాదశి వేడుకలు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ జన్మదిన వేడుకలు శోభాయమానంగా జరిగాయి. సద్గుణ సంపదను సాధించుకోవటం ద్వారా శాంతి లభిస్తుందని, అహంకారంతో కూడిన వ్యక్తిత్వమే సర్వ అనర్థాలకు మూలమని తత్వోపదేశం చేసిన శ్రీగెంటేల వెంకటరమణ ప్రస్తుతం లండన్ ఆధ్యాత్మిక ధర్మప్రచార యాత్రలో ఉన్నారు. బుధవారం ఉదయం జగ్గయ్యపేట. మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో సద్గురు శ్రీశివానందస్వామి సన్నిధానంలో ప్రత్యేక గుర్వారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మీ గురుదంపతులు లండన్ నుండి భక్తులకు ఆన్‌లైన్‌లో శుభాశీస్సులు అందజేశారు. శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధి గెంటేల రాజానారాయణరావు దంపతులు సద్గురు శ్రీశివానంద భగవాన్ల ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సద్గురు మూర్తికి రుద్రాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి, నక్షత్ర హారతి కార్యక్రమాలను దివ్యంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదగోష్టి కొనసాగింది. జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డున వేంచేసివున్న పంచాయతన క్షేత్రం (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.

# ప్రైవేటు రంగంలో 100% రిజర్వేషన్లు!



## వెంటనే పోస్టు కూడా డిలిట్ చేసిన కర్ణాటక సిఎం

**బెంగళూరు, జులై 17:** కర్ణాటకలో అన్ని గ్రూప్ సి, గ్రూప్ డి పోస్టుల్లో ప్రైవేటు కంపెనీలతో సహా రాష్ట్రంలో నూరుశాతం రిజర్వేషనన్లు అమలు చేస్తామని ప్రకటించి సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుపెట్టిన ముఖ్యమంత్రి సిద్దరామయ్య వెను వెంటనే ఆ పోస్టును డిలిట్‌చేసారు. అయినా కూడా ఆపోస్టు భారీగా వైరల్ అయిపోయింది. ప్రైవేటు సంస్థల్లో రిజర్వేషన్లు 70శాతానికి పరిమితిచేస్తామని, మేనేజ్‌మెంట్ కాని స్థాయి పదవుల్లో 50శాతం, మేనేజ్‌మెంట్ స్థాయి ఉద్యోగులకు 50శాతం వంటివి అమలుచేస్తామని కార్మిక మంత్రి సంతోష్ లాడ్ వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ స్థాయిలో రిజర్వేషన్లు 50శాతానికి అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక ఇతర కోటాలో 70శాతం వరకూ రిజర్వేషన్లు అవసరం అవుతాయని చెపుతున్నారు.

ఈరిజర్వేషన్ పూల్‌లో అర్హులైన అభ్యర్థులు లభించనిపక్షంలో రాష్ట్రం బయటినుంచి తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కన్నడిగుల్లో నిపుణులైన వారు లభించనిపక్షంలో ఔట్‌సోర్సింగ్‌లో నియమించుకోవచ్చన్నారు. స్థానికులకే ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నదే తమ అభిమతమని అన్నారు. నిపుణులైన ఉద్యోగులకోసం ప్రత్యేకచట్టం తీసుకునిరాను న్నట్లు తెలిపారు. కర్ణాటకలో నిపుణులైన ఉద్యోగులు ఉన్నారని, మంచి ప్రతిభ కలిగిన ఉద్యోగులున్నారని, అనేక ఇంజనీరింగ్‌కళాశాలలు కూడా ఉన్నాయని, వైద్యకళాశాలలు, అంతర్జాతీయ స్కూళ్లు ఎన్నో ఉన్నాయన్నారు. అందువల్లనే మేం స్థానికులకు 70శాతం రిజర్వేషన్ అమలుచేయాలనికోరుతున్నట్లు తెలిపారు. ప్రతిభ అందుబాటులో లేనిపక్షంలో వారు బయటినుంచి ఎలాగూ తీసుకుంటారని కార్మిక మంత్రి చెప్పారు. ముందురోజు సిద్దరామయ్య 100శాతం రిజర్వేషన్ ప్రకటిస్తామని ఎక్స్‌లో ప్రకటించారు.

కేబినెట్ సమావేశంలోనే కన్నడిగులకు నూరుశాతం రిజర్వేషన్లు అమలుచేయాలని చట్టం తీసుకువచ్చేందుకు ఆమోదం లభించిందని, కేటగిరి, సీ, డి గ్రేడ్ పోస్టుల్లో అన్ని ప్రైవేటు పరిశ్రమల్లో ఈ రిజర్వేషన్ అమలుచేయాల్సి ఉంటుందని తెలిపారు. కన్నడిగులు తమ సొంత రాష్ట్రంలో సంతోషకరమైన జీవనం సాగించాలన్నదే తమ అభిమతమని అన్నారు. కన్నడ భూమిలో ఉపాధికోసం వెంపర్లాడాల్సి పరిస్థితి రాకూడదన్నారు. అయితే బిజినెస్ లీడర్లు మాత్రం ఈ విధానంపై తీవ్ర వ్యతిరేకత చూపించారు. ఐటి రంగంపరంగా బెంగళూరు క్యాపిటల్‌గా నడుస్తోంది. అత్యంత నిపుణులైనవారికి మినహాయింపు ఉండాలని పారిశ్రామికవేత్త కిరణ్ మజుందార్‌షా అన్నారు. కిరణ్‌మజుందార్‌షా కంపెనీ రిజిస్టరు కార్యాలయంలో బెంగళూరు ఎలక్ట్రానిక్స్ నగరంలో ఉంది. 800 ఎకరాల విస్తీర్ణంలోని టెక్నాలజీ హబ్‌లో ఉంది. ఇక్కడే విప్రో,ఇన్ఫోసిస్; టెక్‌మ్‌ఈంద్ర మరికొన్ని సంస్థలున్నాయి. బయోకాన్ పరిశ్రమలో 16,500 మందికిపైగా పనిచేస్తున్నారు. కర్ణాటక అసోచామ్ కోఛైర్మన్ ఈ నిర్ణయం హ్రస్వదృష్టితో కూడుకున్నదని గేలిచేసారు.



### నా కొడుకు తప్పు చేసి ఉంటే

# ఉరి తీయండి

### కర్ణాటక మాజీ మంత్రి రేవణ్ణ

**బెంగళూరు, జులై 17:** 'నా కొడుకు తప్పు చేసి ఉంటే ఉరి తీయండి' అంటూ శాసనసభలో మాజీ మంత్రి, జెడిఎస్ నేత రేవణ్ణ విరుచుకుపడ్డారు. ప్రతిపక్షనేత అశోక్ వాల్మీకి కార్పొరేషన్‌కు సంబంధించిన అవినీతి కేసును విచారిస్తున్న సిట్ అధికారుల తీరుకు, ప్రజ్వల్ రేవన్న కేసులో సిట్ ప్రవర్తించిన విధానాన్ని పోల్చారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రిజ్వాన్ అర్షద్, నారాయణస్వామి, నరేంద్రస్వామి తదితరులు అదేం చిన్న కేసా? అంటూ మండిపడ్డారు. ఒకానొక దశలో మహిళ మర్యాద వెనక్కొస్తుందా అంటూ ప్రశ్నించారు. కోట్ల రూపాయలు అవినీతి ఉంటే కట్టించవచ్చు అన్నారు. ఇదే సందర్భంలో రేవన్న జోక్యం చేసుకుని తన పేరు ప్రస్తావించారని, తాను మాట్లాడాలంటూ అభ్యంతరం తెలిపారు. తన కుమారుడు తప్పు చేసి ఉంటే ఉరి తీయనీ, డిజి ఆఫీసులో ఓ మహిళ చేత ఫిర్యాదు రాయించారని ఆరోపించారు. పోలీసు అధికారుల పట్ల అనుచితంగా మాట్లాడారంటూ అధికార పక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో మరోసారి సభ గందరగోళమైంది.

# ఉద్యోగాలకోసం తొక్కిసలాట

**ముంబయి, జులై 17:** ఉద్యోగాలకోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ డ్రైవ్ తొక్కిసలాటగా మారింది. 2216 ఉద్యోగాలకోసం 25వేల మంది అభ్యర్థులు హాజరుకావడంతో ముంబయిలో ఎయిర్ ఇండియా ఆవరణ మొత్తం తొక్కిసలాటగా మారింది. వీరందరిని నియంత్రించేందుకు ఎయిర్ ఇండియా ఎయిర్‌పోర్టు సర్వీసెస్ లిమిటెడ్ సిబ్బంది ఎంతో సతమతం అయ్యారు. భారత్‌లోని మేజర్ ఎయిర్‌పోర్టుల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు ఈ కంపెనీ అందిస్తున్నది.

అభ్యర్థులు ఒకరినొకరు తోసుకుంటూ ఫారం కౌంటర్లవద్దకు చేరుకోవడం కనిపించింది. అభ్యర్థులు నీరు ఆహారం లేకుండా గంటలకొద్దీ వేచి ఉండేపరిస్థితి ఏర్పడింది. విమానాల్లోకి లగేజి, కార్గో లోడింగ్ అన్‌లోడింగ్ సేవలు అందిస్తుంది. బ్యాగేజి బెల్టులు, ర్యాంప్ ట్రాక్టర్లను కూడా ఈ సిబ్బంది నిర్వహిస్తారు. ప్రతి విమానానికి కనీసం ఐదుగురు లోడర్లు అవసరం అవుతారు. లగేజి,కార్గో, ఆహారసరఫరాకోసం వీరిని నియమిస్తారు. ఎయిర్‌పోర్టు లోడర్లకు 20 వేలనుంచి 25 వేలు ఉంటుంది. ఓవర్‌టైమ్ అలవెన్సులు అన్నీ కలుపుకుంటే 30 వేలవరకూ ఉంటుంది. విద్యార్హతలు కేవలం బేసిక్ అర్హతలుంటే చాలు. అయితే అభ్యర్థుల మంచి శారీరక దారుఢ్యంతో ఉండాలి. అయితే ఈ పోస్టులకు డిగ్రీ హోల్డర్లు, పిజి హోల్డర్లు కూడా హాజరయ్యారు. గతవారంలోనే గుజరాత్ బారుచ్ జిల్లాలోని అంక్లేశ్వర్‌లో ఉద్యోగార్థులకోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు వందలాది మంది తోసుకుని రావడం విడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఒకప్రైవేటు సంస్థలో పది ఉద్యోగలకు 1800 మంది అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నారు. అయితే ముంబయి తొక్కిసలాటపై ఎయిర్ ఇండియా ఇప్పటివరకూ స్పందించలేదు. ఇదే అదనుగా దేశంలో నిరుద్యోగ సమస్య



ఎంతగా పెరిగిందో అర్థం అవుతోందంటూ విపక్ష ఎంపిలు, విపక్ష మంత్రులు మండిపడుతున్నారు. బిజెపి హయాంలో నిరుద్యోగం ఎంత ప్రబలిపోయిందో తెలుస్తోందని దేశవ్యాప్తంగా ఇదే తీరును మోడీ ప్రభుత్వం అమలుచేయాలని చూస్తున్నదంటూ విమర్శలతో ధ్వజమెత్తారు.

# యుపి సిఎం, డిప్యూటీ సిఎం మధ్య విభేదాలు!



**లక్నో, జులై 17:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి యూనిట్‌లో లుకలుకలు బయటపడుతున్నాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సిఎం కేశవ్ ప్రసాద్ మౌర్యకు మధ్య బేదాభిప్రాయాలు ఉన్నాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డాతో కేశవ్‌ప్రసాద్ ఢిల్లీలో ఒంటరిగా భేటీ అయ్యారు. వీరి భేటీ ఈ ఊహాగానాలకు మరింత ఊతమిస్తోంది. అంచనాలకు భిన్నంగా ఇటీవల లోక్‌సభ ఫలితాలు వెలువడ్డాయి. దీంతోపాటు రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నడ్డాతో కేశవ్ ఒంటరిగా ఢిల్లీలో సమావేశం కావడం చర్చకు దారి తీసింది. గంటపాటు జరిగిన ఈ భేటీలో 10 అసెంబ్లీ స్థానాల్లో జరగనున్న ఉప ఎన్నికలపై నేతలు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో సిఎం పదవిలో మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని సమాచారం. అయితే ఉప ఎన్నికల అనంతరం యోగి ఆదిత్యనాథ్ మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కొన్ని స్థానాల్లో పరాజయం పాలైంది. దీనికి యోగి పనితీరు కూడా ఒక కారణమని పార్టీ నేతలు విమర్శించారు. బిజెపి అతి విశ్వాసమే ఓట్లు కోల్పోయేలా చేసిందని యోగి ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. యుపి బిజెపి చీఫ్ భూపేంద్రచౌదరి కూడా నడ్డాతో విడిగా సమావేశమైనట్లు సమాచారం. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను తొలగించేందుకు కృషి చేయాలని నడ్డా సూచించినట్లు వర్గాల పేర్కొన్నాయి. యుపి బిజెపి యూనిట్‌లోని అంతర్గత విభేదాలు బయటకురావడంతో ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శలు గుప్పించారు. కాషాయ పార్టీ అంతర్గత విభేదాల ఊబిలో చిక్కుకుపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గురించి ఆలోచించడం మానేసింది అని విమర్శించారు.

### పోలీస్ స్టేషన్‌లోనే తల్లికి

# నిప్పంటించిన తనయుడు



**లక్నో, జులై 17:** ఆస్తి తగాదాల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఒక వ్యక్తి అక్కడ తన తల్లికి నిప్పంటించాడు. షాకైన పోలీసులు మంటలు ఆర్పి ఆమెను కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే తీవ్రంగా కాలిన గాయాలైన ఆ మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆలిగఢ్‌లో ఈ సంఘటన జరిగింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భూమి వివాదం నేపథ్యంలో ఒక కుటుంబం ఖైర్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. ఒక మహిళ, ఆమె కొడుకు ఒక పక్కకువెళ్లారు. ఆమహిళ తన ఒంటిపై పెట్రోలు పోసుకుంది. లైటర్‌తో నిప్పంటించుకుంటానని బెదిరించింది. కాగా పోలీసులు ఆమహిళప్రయత్నాన్ని అడ్డుకునాను. ఆమె చేతిలోని లైటర్‌ను లాక్కోగా కిందపడింది.

అయితే మొబైల్ ఫోన్‌లో విడియో రికార్డుచేస్తున్న మహిళ కుమారుడు వెంటనే కిందపడిన లైటర్‌తీసుకున్నాడు. ఆ లైటర్‌తో తన తల్లికి నిప్పంటించాడు. మంటల్లో ఆమె కాలుతుండటాన్ని మొబైల్‌ఫోన్‌లో రికార్డు చేసాడు. మరోవైపు ఇది చూసి పోలీసులు షాక్ అయ్యారు. మంటల్లో కాలుతున్న ఆమహిళను కాపాడేందుకు ప్రయత్నించారు. గోనెసంచులు కప్పి, మట్టిచల్లి మంటలు ఆర్పివేసారు.

40శాతం కాలినగాయాలయిన ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్సపొందుతూ ఆ మహిళ మరణించింది. మృతురాలిని హేమలతగా పోలీసులు గుర్తించారు. తల్లికి నిప్పంటించిన 22 ఏళ్ల కుమారుడు గౌరవ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌ప్రాంగణంలోని సిసిటివిల్లో రికార్డయిన విడియో క్లిప్ సోషల్‌మీడియాలోవైరల్ అయింది.

# పూజా ఖేడ్కర్ ఇంటిపైకి బుల్డోజర్

## అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు

**ముంబయి, జులై 17:** అధికార దుర్వినియోగం, యూపిఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పించారన్న ఆరోపణలతో మహారాష్ట్రకు చెందిన ట్రెయినీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా పుణెలోని ఆమె కుటుంబం నివాసం బయట ఉన్న అక్రమ నిర్మాణాలపై పుణె మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టింది. ఆ ఇంటికి ఆనుకుని ఉన్న నిర్మాణాలను బుల్డోజర్‌తో కూల్చివేసింది. ఇందుకు సంబంధించిన పిఎంసి ఇప్పటికే నోటీసులు ఇచ్చినా ఆ కుటుంబంనుంచి ఎలాంటి స్పందనా రాలేదని అధికారులు వెల్లడించారు. పుణెలో బ్యూరోక్రాట్‌గా పదవిని దుర్వినియోగం చేయడం, ఇతర డిమాండ్లతో కొద్దిరోజుల క్రితం ఖేడ్కర్ పేరు వార్తల్లోకి ఎక్కింది. ఆమె తన ప్రైవేట్ ఆడి కారుకు సైరన్, మహారాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్, విఐపి నంబర్ ప్లేట్లను అనుమతి లేకుండా వాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆమెను మహారాష్ట్ర ప్రభుత్వం వాసిమ్‌కు బదలి చేసింది.

వాస్తవానికి ప్రొబెషన్‌లో ఉండే జూనియర్ అధికారులకు ఈ సౌకర్యాలు లభించవు. ఇక ఆ వివాదం తర్వాత నుంచి ఆమెకు సంబంధించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తన దివ్యాంగ ధృవీకరణకు చూపిన పత్రాల్లో కూడా అవకతవకలు ఉన్నట్లు సమాచారం. ఆమె చూపిన ఓ పత్రాల్లో ఇంటి చిరునామా కాకుండా ఓ ఫ్యాక్టరీ అడ్రెస్ ఉన్నట్లు తాజాగా బయటకు వచ్చింది.

సదరు ఇంజనీరింగ్ కంపెనీ స్థానిక పురపాలక సంఘానికి రూ.2.7 లక్షల పన్నులు బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే పుణె కలెక్టర్ సుహాస్ దివాసె తనను వేధిస్తున్నారని ఖేడ్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాసిమ్‌లోని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె తండ్రి దిలీప్ ఖేడ్కర్‌పై కూడా ఆరోపణలు వస్తున్నాయి.

ఆయన మహారాష్ట్ర ప్రభుత్వం పనిచేసిన సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల్ని కూడబెట్టారని వాటి సారాంశం. ప్రస్తుతం ఈ వ్యవహారంలో అవినీతి నిరోధక సంస్థ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించింది.

# యేడాదికి రెండుసార్లు సిబిఎస్‌ఇ పరీక్షలు!

**న్యూఢిల్లీ,జులై 17:** సిబిఎస్‌ఇ పది, 12వ తరగతి బోర్డుపరీక్షలను ఏడాదికి రెండుసార్లు నిర్వహించేలా కేంద్ర విద్యాశాఖ కొంతకాలంగా ముమ్మర కసరత్తుచేస్తోంది. 2025-26విద్యాసంవత్సరం నుంచే ఈ సరికొత్త విధానాన్ని అమలుచేసేలా వ్యూహరచన చేయాలని ఇప్పటికే సిబిఎస్‌ఇని కోరింది. ఈ క్రమంలోనే 12వ తరగతి పరీక్షలపై త్వరలోనే ఒక నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం మార్చిలోఒకసారి, జూన్‌లో రెండోసారి నిర్వహించే అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఏడాదిలో రెండుసార్లు బోర్డుపరీక్షలనునిర్వహించే అంశంపై పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సిబిఎస్‌ఇ విస్తృత చర్చలు జరిపింది. ఇందులో సెమిస్టర్ విధానంపై చర్చించగా దానిపైఏకాభిప్రాయం కుదరలేదు. ఎప్పటిలాగే ఫిబ్రవరి మార్చిలో 12వ తరగతి విద్యార్థులకు బోర్డుపరీక్ష నిర్వహించి ఆ తర్వాత జూన్‌లో మరోసారి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ సిఫారసులను కేంద్ర విద్యాశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 12వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి మార్చిలో బోర్డు పరీక్షలు నిర్వహిస్తూ మేనెలలో ఫలితాలు విడుదలచేస్తున్నారు. ఆ తర్వాత విద్యార్థులు ఏదైన ఒక సబ్జెక్టులో మాత్రమే మార్కులను పెంచుకునేందుకు సప్లిమెంటరీ పరీక్షలు రాయవచ్చు.

పాస్‌కాని కంపార్ట్‌మెంట్ విద్యార్థులకు సప్లిమెంటరీ రాసే విధానం ఉంది. ఇపుడు కొత్త విధానం అమలుకువస్తే మార్చిలో పరీక్షలురాసిన విద్యార్థులు జూన్‌లోమరోసారి అన్ని పరీక్షలు రాసేందుకు వీలుంటుంది. అయితే అదిపూర్తిగా విద్యార్థుల ఇచ్ఛికమే కానీ తప్పనిసరేంకాదట. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశపరీక్ష జెఇఇ మాదిరిగానే విద్యార్థులు తమ ఉత్తమ స్కోరును ఎంచుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. రెండోసారి అన్నిపరీక్షలు కాకుండాతమకు మార్కులు తక్కువ వచ్చిన ఒకటో, రెండోపరీక్షలు కూడా రాసుకునే వెసులు బాటు ఇస్తారని అంచనా.సిబిఎస్‌ఇ బోర్డు పరీక్ష లను సంస్కరించడం ఇదితొలిసారేమీ కాదు. 2009లో పదో తరగతికి సిసిఇవిధానంప్రవేశపెట్టారు. 2017లో దీన్నిఎత్తివేసి మళ్లీ పాతవిధానమే అమలుచేసారు. కొవిడ్‌సమయంలోనూ 10,12 తరగతుల వార్షిక పరీక్షలను రెండుసార్లు నిర్వహించి తిరిగి పాతపద్ధతినే కొనసాగిస్తున్నారు.



భారీ వర్షాలతో గోరక్‌పూర్‌లోని పలు ప్రాంతాలు వరదనీటిలో మునిగిన దృశ్యం

# పూరీలో నేడు తెరుచుకోనున్న రహస్య గది

## తాత్కాలిక స్ట్రాంగ్ రూంకు సంపద తరలింపు

**భువనేశ్వర్, జులై 17:** ఒడిశాలోని పూరీ శ్రీక్షేత్ర రత్న భాండాగారం రహస్య గది తలుపులు గురువారం తెరుచుకోనున్నాయి. ఇందుకు ఉదయం 9.15 నుంచి 12.15 గంటల వరకు శుభముహూర్తంగా నిర్ణయించారు. దీంతో దేశమంతా ఇప్పుడు ఆసక్తిగా చూస్తోంది. శ్రీక్షేత్ర కార్యాలయంలో భాండాగారం అధ్యయన సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. సమావేశం అనంతరం జస్టిస్ రథ్, ఆలయ పాలనాధికారి అరవింద పాడి విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14న భాండాగారంలోని తొలి రెండు గదుల్లో ఉన్న పురుషోత్తముని సంపద బయటకు తీసి తాత్కాలిక స్ట్రాంగ్‌రూంకు తరలించాం. ఇదంతా వీడియోగ్రఫీ చేయించాం. ఈ నెల 18న రహస్య గదిని తెరిచి, అందులోని సంపదను మరో తాత్కాలిక స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తాం. అనంతరం ఈ భాండాగారాన్ని పురావస్తు శాఖకు మరమ్మతుల నిమిత్తం అప్పగిస్తాం. పనులు పూర్తయ్యాక సంపదనంతా మళ్లీ రహస్య గదికి తెచ్చి, ఆభరణాల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. రహస్య గది తెరుస్తున్న కారణంగా శ్రీక్షేత్రంలోకి గురువారం ఉదయం నుంచి భక్తుల ప్రవేశాన్ని నిలిపివేసినట్లు ఆలయ పాలక మండలి ప్రకటించింది.

# హర్యానాలో అగ్నివీర్‌లకు 10% రిజర్వేషన్



## సిఎం నాయబ్‌సింగ్ సైనీ

**చండీఘడ్, జులై 17:** హర్యానాలోని పోలీస్, మైనింగ్ గార్డు ఉద్యోగాల్లో అగ్నివీర్‌లకోసం పది శాతం ఉద్యోగాలు రిజర్వుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ప్రకటించారు. అగ్నిపథ్ స్కీంపై కేంద్రం, విపక్షాలమధ్య నడుస్తున్న వివాదం నేపథ్యంలో బిజెపి పాలిత రాష్ట్రాలు అగ్నివీర్‌కు రిజర్వేషన్లుప్రకటిస్తున్నాయి. వచ్చే అక్టోబరులోనే రాష్ట్రం ఎన్నికలకు వెళుతున్నందున ప్రభుత్వం ఇప్పటినుంచే ఓటర్లను ఆకర్షించే కార్యక్రమాలు ప్రారంభించింది. 2022లో ప్రారంభించిన అగ్నిపథ్ స్కీంతో స్వల్పకాలింగా సాయుధ బలగాల్లోకి అభ్యర్థులుప్రవేశించే వీలుంటుంది. 17.5 నుంచి 21 ఏళ్ల వయసువారు నాలుగేళ్ల కాలానికి మిలిటరీలో పనిచేసే వీలు కలుగుతుంది. అయితే సైనికాధికారుల విచక్షణమేరకు వీరిలో 25శాతం మందిని 15ఏళ్లపాటు కూడా కొనసాగించుకోవచ్చు. మిగిలినవారికి ఆర్థిక ప్యాకేజిని ప్రకటించి పంపిస్తారు. ఈ పథకం కింద రిక్రూట్ అయినవారిని అగ్నివీర్‌లని పిలుస్తారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పథకంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని నిపుణులైన యువతకోసం ప్రధానిమోడీ అన్ని వర్గాలతో చర్చలు జరిపి ఈ పథకం ప్రారంభించారని అన్నారు.

గ్రూప్‌సి, గ్రూప్‌డి పోస్టుల్లో మరో మూడేళ్ల వీరికి వయోపరిమితి సడలింపులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. అయితే మొదటి బ్యాచ్ అగ్నివీర్‌లకు ఐదేళ్లపాటు వయోపరిమితి సడలింపు ఉంటుందనికూడా సైనీచెప్పారు. ఒక అగ్నివీర్‌కు ప్రైవేటు కంపెనీ 30 వేల వరకూ జీతం చెల్లిస్తుంటే ప్రభుత్వం ఆ కంపెనికి 60వేల వరకూ వార్షిక సబ్సిడీ అందిస్తుందని సీఎం తెలిపారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, విభాగాలుకూడా మాజీ అగ్నివీర్‌లను ఎంపికచేసుకునేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు.

# అమెరికాలో భారత రాయబారిగా వినయ్‌క్వాత్రా

**న్యూఢిల్లీ,జులై 17:** రిటైర్డ్ దౌత్యవేత్త వినయ్ క్వాత్రాను కేంద్ర ప్రభుత్వం అమెరికా తదుపరి రాయబారిగా నియమించింది. అతిత్వరలోనే అమెరికా అధ్యక్ష ఎన్నికలకు వెళుతున్న తరుణంలో కొత్తరాయబారి నియామకం రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత పెంచుతుందని భారత్ విశ్వసిస్తోంది. ఈనెలలోనే వినయ్‌క్వాత్రా భారత విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసారు. ఆయన్ను ఇపుడు కొత్త అమెరికా రాయబారిగా నియమించడంవల్ల అమెరికాలో నవంబరు ఎన్నికల తర్వాత నాయకత్వ మార్పు వస్తే రెండుదేశాలమధ్య సంబంధాలను పటిష్టంచేయడంలో క్వాత్రా కీలకంగా వ్యవహరించగలరని కేంద్రం అంచనా వేస్తోంది.

గడచిన రెండు దశాబ్దాలుగా భారత్, అమెరికాలు ఎంతో సన్నిహిత సంబంధాలతో కొనసాగుతున్నాయి. గత ట్రంప్, ప్రస్తుత బైడెన్ హయాంలో కూడా మంచి సంబంధాలే నడిచాయి. అంతేకాకుండా అమెరికాలో 2019లో




నిర్వహించిన ర్యాలీలో ఆనాటి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు మోడీ కూడా పాల్గొన్నారు. గతంలో చైనా రాయబారిగా కూడా పనిచేసారు. విదేశాంగశాఖ కార్యదర్శిగా పదవీ విరమణచేసిన తర్వాత ఫ్రాన్స్ రాయబారిగా కూడా పనిచేసారు. ప్రస్తుత అమెరికా రాయబారి తరన్‌జిత్ సింగ్ సంధు తన పదవీకాలం జనవరిలోనే పూర్తిచేసుకోవడంతో ప్రస్తుతం ఖాళీగా ఉంది. అందుకే కేంద్రంతక్షణమే ఈ ఖాళీని భర్తీచేసింది.

### ధోవతి, తలపాగాతో వచ్చిన రైతును

# అడ్డగించిన మెట్రోమాల్ సెక్యూరిటీ

## సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దిగివచ్చిన మేనేజ్‌మెంట్



**బెంగళూరు,జులై 17:** మెట్రోపాలిటన్ నగరంలో పంచెచొక్కా కండువాతో వచ్చిన ఒక వృద్ధరైతును మాల్ నిర్వాహకులు సిబ్బంది లోపలికి ప్రవేశించకుండా నిలిపివేసారు. కేవలం పంచకట్టుకుని వచ్చినందుకే ఈ రైతును నిలిపివేసారని నెటిజన్లు తీవ్ర విమర్శలతో ధ్వజమెత్తారు. జిటి మాల్‌కు వచ్చిన ఆ రైతు తన కుమారుడితో కలిసి సినిమా చూడాలని వచ్చాడు. అయితే సెక్యూరిటీ గార్డులు ఆతడి ధోతీ చొక్కాలను చూసి లోనికి అనుమతించలేదు. పంచెలుకట్టుకున్నవారిని అనుమతించవద్దని మేనేజ్‌మెంట్ నిబంధనలు ఉన్నాయని, లోనికి వెళ్లాలంటే ప్యాంట్లు వేసుకుని రావాల్సిందేననిసెక్యూరిటీ గార్డులు స్పష్టంచేయడం మరింత విడ్డూరంగా ఉంది. అయితే ఈ విడియోలు వైరల్ కావడంతో సెక్యూరిటీ సిబ్బంది రైతు ఆతని కుమారుడికి క్షమాపణలు చెప్పారు. సోషల్ మీడియాలోకూడా అనేకమంది మేనేజ్‌మెంట్‌పై ధ్వజమెత్తారు.

ఒక వయోవృద్ధుడిపట్ల ఇదేనా మేనేజ్‌మెంట్ అనుసరించే వైఖరి అంటూ నిప్పులు చెరిగారు. రైతు సంఘాలుకూడా జిటిమాల్ ఎదుట బుధవారం ఉదయం భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. మాల్ నిర్వాహకులపై పోలీపులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వేలాదిగా రైతులు ఉద్యమిస్తారని రైతునేత కురుబురు శాంతకుమార్ స్పష్టం చేసారు. అలాగే బెంగళూరులోని రాజాజినగర్ స్టేషన్‌లో తలపాగా చుట్టుకుని వచ్చిన ఒక రైతును మెట్రో రైలు సిబ్బంది అడ్డగించారు. అప్పుడు కూడా విడియోలు వైరల్ కావడంతో తర్వాత ఆ రైతును ప్లాట్‌ఫామ్‌పైకి అనుమతించారు.

# మురుగు తొలగింపునకు శ్రీకారం

వార్త ప్రభావం

## స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు



చింతూరు, జూలై 17, ప్రభాతవార్త:

చింతూరు గ్రామపంచాయితీ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు,హాస్టల్ పరిసరాల్లో మురుగునీరు,చెత్త పేరుకొని పోయి దోమలు,ఈగలు ముసురుకోని విద్యార్థులకు ప్రమాదం పొంచిఉన్నట్టు (ఆశ్రమ పాఠశాల హాస్టల్‌ను ఆనుకొని నిలిచిన మురుగు–దుర్గంధంతో ముసురుకుంటున్న దోమలు–ఈగలు–విద్యార్థులకు పొంచిఉన్న ప్రమాదం) అనే శీర్షికన బుధవారం వార్త ప్రచురించిన కథనం అధికారుల్లో కదలిక తెచ్చింది.బుధవారం తెల్లవారగానే అధికారుల నుంచి వత్తిడి రావటంతో స్పందించి గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రసాద్ తన సిబ్బందిని తీసుకొని ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. చెత్తను తొలగించగా, మురుగునీరు తొలగించటానికి గురువారం జేసిబి సహాయంతో కాలువను తీసి మురుగునీరు తొలగించి బ్లీచింగ్ చల్లించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆశ్రమ పాఠశాల అధికారులు కూడా చెత్తను గోడలబయట, కాలువలో పడవేయకుండా చెత్తబుట్టలను వాడాలని, తద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయని ఆయన తెలిపారు.

# మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## చింతూరులో జర్నలిస్టుల నిరసన



చింతూరు, జూలై 17 ప్రభాతవార్త :

మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేయటంతో పాటు విలేఖరుల సమావేశంలో మీడియా మిత్రులను విజయసాయిరెడ్డి అవమానకరంగా మాట్లాడటాన్ని రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు సంఘాలు తప్పుపట్టాయి. విశాఖలో జరిగిన ఈ ఘటనను నిరసిస్తూ బుధవారం చింతూరులో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి సమాజంలో నాలుగవ స్తంబంగా ఉన్న మీడియాపై విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించి ఆయనపై ప్రభుత్వం విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చింతూరు ఎఎస్‌పి రాహుల్‌మీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో సీనియర్ పాత్రికేయులు చదలవాడ విజయ్‌కుమార్, మంత్రి సత్యనారాయణ, ఎస్.కె.మస్తాన్‌జాని, ఎస్.కె.షాజహాన్, బి.నాగేంద్రకుమార్‌తో పాటు చంద్రశేఖర్, సత్యప్రసాద్, జీవన్,రియాజ్, శ్రీనివాసచారి, ఈశ్వరాచారి, సతీష్, టింకు, రామారావు, నరసింహారావు ఓబిలనేని, ఆసీఫ్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

మధురవాడ, జూలై 17, ప్రభాతవార్త

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్–3 విశాఖపట్నం పోలాకి శ్రీనివాసరావు మాట్లాడుతూ గురువారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బక్కన్నపాలెం ఇండోర్ సబ్ స్టేషన్ నుందు గల 11కేవి శంభువానిపాలెం ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం కొన్ని ప్రాంతాలు విద్యుత్ నిలువుదల చేయబడునని బక్కన్న పాలెం, ఎన్‌టిఆర్ కాలనీ, లచ్చిరాజు లేఅవుట్, రైల్లే లే అవుట్, పోలీస్ బెటాలియన్, అలాగే 11కెవి నాగమల్లి నగర్ ఫీడర్‌పై మరమ్మత్తుల నిర్వహణ లైన్ వర్క్ పనిని చేపట్టాలని నిర్ణయించడంతో సిఐ సి–2, జోన్ కార్మిక నగర్, గిరిప్రసాద్ నగర్ 1,2,3, వెంజటాద్రినగర్, డాక్‌యార్డ్ లే అవుట్ టీచర్స్ లే అవుట్ నాగమల్లి నగర్, ఆంజనేయులు నగర్, ఏరియా సుజాత నగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని తెలిపారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం 19న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, 11కేవి సుజాత నగర్ ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడింది. ఈక్రింద ప్రాంతాలైన జోన్ ఏ, జోన్ బి, పెట్రోల్ బంక్ ఏరియా, సుజాత నగర్ మెయిన్‌రోడ్డు ఓ జోన్, సప్తగిరి నగర్ శారదా నగర్ గణేష్ నగర్ అంబేద్కర్ నగర్, వెంకటేశ్వరస్వామి టెంపుల్ బ్యాంకు కాలనీ వెంకటాద్రినగర్, ఏరియా సుజాత నగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

# మల్లె తోటలను ధ్వంసం చేస్తున్న కొత్త రకం కీటకం

## సస్యరక్షణ చేపట్టినా దక్కని ఫలితం -చేతులెత్తేసిన ఉద్యానవన శాఖ అధికారులు -రైతులకు తీవ్ర నష్టం

ఆనందపురం, జూలై 17, ప్రభాతవార్త



మండలంలోని విస్తారంగా సాగుతున్న మల్లె తోటలకు ఎన్నడూ లేని విధంగా కొత్తరకం కీటకాలు ఆశించడంతో తోటలు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. మెట్ట ప్రాంతాలలో గల రైతులు కేవలం పూల పంటలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందులో మల్లె పంట సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అన్ని పంటల కంటే రైతులను ఎక్కువగా ఆదుకేనేవి పూలతోటలే స్థానికంగా ఆనందపురం జంక్షన్‌లో రోజువారి పూల మార్కెట్ ఉండి మార్కెటింగ్ సదుపాయం ఉండడంతో ఎక్కువ మంది రైతులు ఆసక్తి కనబరుస్తూ పూల తోటలను సాగు చేస్తున్నారు. మండలంలోని బంటు పల్లి వారికల్లాలు తర్లువాడ, ఆనందపురం పెద్దిపలెం, గిడిజాల, లోడ గల వానిపాలెం గుడిలోవ, పాలవలస పొడుగుపాలెం, గొట్టిపల్లి, పందలపాక నేలతేరు తదితర గ్రామాలలో సుమారు 60ఎకరాలలో మల్లె తోటలను రైతులు సాగు చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా గత ఆరు నెలలుగా తెల్లని, ఆరంజి, రంగులో ఉన్న కీటకాలు ఆశించి తీవ్రం గా నష్ట పరుస్తున్నాయి కీటకాలు మొగ్గలలోకి ప్రవేశించి తిని వేస్తున్నాయి దీంతో పువ్వు ఆకృతి పొందక ముందే మొగ్గలు ఎండిపోయి రాలిపోతున్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోతోందని రైతులు వాపోతున్నారు. దీంతో ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ఉద్యానవన శాఖ అధికారులను రైతులు సంప్రదించగా పరిశీలన చేసిన అధికారులు కొత్తరకం కీటకమని ఇంతవరకు చూడలేదని పురుగు ఉధృతి ఎక్కువడా ఉండటం వలన సస్యరక్షణ చేపట్టినా ఫలితం ఉండదని చేతులెత్తేశారు దీంతో మల్లె తోటలపై ఆధారపడి జీవిస్తున్న రైతులు పరిస్థితి అయోమయంగా మారి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

# అన్నదానానికి రూ.లక్ష విరాళం



ఆనందపురం, జూలై 17, ప్రభాతవార్త

సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో అన్నదానం నిర్వహించడానికి ఆనందపురం సర్పంచ్ చందకలక్ష్మి, సూరిబాబు దంపతలు బుధవారం దేవస్థానం అధికారులకు విరాళం అందజేశారు ఈసందర్భంగా చందక లక్ష్మి మాట్లాడుతూ మనమరాలు విద్యశ్రీ, పేరు మీద రూ.1,010,16,లు స్వామివారికి విరాళంగా అందజేసామని తెలిపారు. తమపై స్వామి వారి కరుణా కటాక్షాలు ఉండాలని ప్రత్యేక పూజలు చేశామని చెప్పారు.

# ప్రతీనెలా లేదు' జాప్యం'.. జూలైలోనే ఆలస్యం!

## పౌష్టికాహారంపై 'జాజులబంద'లో ఐసిడిఎస్ అధికారుల విచారణ

కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త

వార్త ప్రభావం



ప్రతీనెలా అంగన్వాడికేంద్రం నుండి పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి జాప్యంలేదని, అయితే ఒక్క ఈ జూలై నెలలోనే వర్షాల కారణంగా ఆలస్యం జరిగినట్టు విచారణలో నిర్ధారణైందని మండలంలోని మూలపేటపంచాయితీ, జాజులబంద లో బుధవారం నిర్వహించిన విచారణలో నిర్ధారణైనట్టు స్థానిక సిడిపిఓ విజయ కుమారి తెలిపారు. 'పాఠశాల తెరుచుకోదు– పౌష్టికాహారం కానరాదు' అనే శీర్షికన జాజులబంద గ్రామగిరిజనుల ఆవేదన 'వార్త'లో ప్రచురితమైన నేపథ్యంలో బుధవారం గ్రామానికి ఉన్నతాధికారులుతోపాటు, సిడిపిఓ విజయకుమారి ఆదేశాలమేరకు సూపర్ వైజర్ సునీత జాజులబంద గ్రామంవెళ్లి గిరిజనులతో విచారణ నిర్వహించారు. జాజులబంద, పొర్లుబంద గ్రామాలకు కొండసంత నుండి ప్రతీనెలా లక్ష్మణ్ అనే వ్యక్తి ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, అయితే జూలైలో వర్షాల కారణంగా వాగులు పొంగిప్రవహించడంతో ఆలస్యమైందని విచారణలో తేలినట్టు తెలిపారు. అయితే కొండసంత గ్రామం నుండి జాజులబంద, పొర్లుబంద గ్రామాలు సుమారు 40కి.మీ.లు దూరంలో ఉన్నందున ఇకపై ఈ గ్రామాలకు దగ్గరలోఉన్న కుమ్మర్ల అంగన్వాడికేంద్రం నుండి జాజులబంద. పొర్లుబంద గ్రామాలకు పౌష్టికాహారం సరఫరా చేసేందుకు అధికారులు నిర్ణయించారు. అయితే అర్ల నుండి సరఫరా చేయాలని జాజులబందకు సరఫరా చేయాలని గిరిజనులు కోరినప్పటికీ, అర్ల అన కాపల్లిజిల్లా నర్సీపట్నం ఐసిడిఎస్‌పరిధిలో ఉండటంతో వీలుకాదని అధికారులు గ్రామస్తులకు తెలిపారు. కాగా జాజులబంద,పొర్లుబంద గ్రామాల్లోని బాలింతలు, గర్భిణీలు, అంగన్వాడి వయస్సు పిల్లల వివరాలను గణాంకాలతో సహా విచారణాధికారులు సేకరించారు.ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందించారు.

# వాగులో కాలు జారిపడి గిరిజన యువకుడి మృతి



రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త

వంచంగి పంచాయితీ కుంతీదేవివాగులో కాలుజారిపడి గిరిజన యువ కుడు మృతి చెందాడు. మారేడుబాక పంచాయతీ సర్పంచ్ తొంటా ఆది రాజు, వార్డుమెంబరు మంపా నరసింహ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మారేడుబాక గ్రామానికి చెందిన చదల శివప్రసాదు (25)సం.లు బుధవారం గ్రామానికి చెందిన యువకులుతో కలిసి కుంతీదేవి వాగు మీదుగా ఉన్న రహదారి వెంబడి ప్రత్తిపాడు మండలం మెట్టచింత గ్రామానికి మధ్యాహ్నం వెళ్తుండగా కుంతీదేవి వాగులో కాలుజారి పడి లోపల లోతు ప్రాంతంలోకి వెళ్లిపోవడం జరిగిందన్నారు. యువకులు, గ్రామస్థులు వాగులో గాలించి మృతదేహాన్ని బయటకు తీసామన్నారు. మారేడుబాక గ్రామానికి చెందిన చదల కృష్ణ, అర్జమ్మ దంపతులకు శివప్రసాదు ఒక్కడే సంతానం. శివ ప్రసాదు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అంత్యక్రియలు మారేడుబాకలో జరిగాయి.

# శాస్త్రోక్తంగా తొలి ఏకాదశి పూజలు



ఆనందపురం, జూలై17, ప్రభాతవార్త

ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని గంభీరంలో పైడా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉన్న శ్రీ శరణ్య వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి నవకలశ అష్టోత్తర, సహస్ర నామార్చన పూజలు పంచామృతాభిషేకములు అత్యంత వైభవం గా నిర్వహించారు. భక్తులు వేకువ జామునే దేవాలయానికి చేరుకొని స్వామి వారిమేలు కొలువు కీర్తనలు ఆలపించారు. ఈసందర్భంగా అర్చకులు భక్తులకు ప్రసాద్ వితరణ చేశారు.

# డీఐజీ గోపీనాథ్ జెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ ఎం.దీపిక



అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

నూతన డీఐజీగా బాధ్యతలు చేపట్టిన గోపీనాథ్ జెట్టిని మర్యాదపూర్వకంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ ఎం.దీపిక కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూసేకరణ కార్యాలయంలో ఒప్పంద ఉద్యోగిపై వేటు

అగనంపూడి, జూలై 17, ప్రభాతవార్త

ఉక్కుభూసేకరణ కార్యాలయంలో ఒప్పంద ఉద్యోగుపై వేటు పడింది. వివరాలకు వెళ్తే ప్రజా వేగు సమాచార హక్కు చట్టం పట్టా రామ అప్పారావు జిల్లా పాయింట్ కలెక్టర్కు భూసేకరణ కార్యాలయంలో అవినీతిపై ఫిర్యాదు చేశారు. ఆర్ కార్డు మార్చడంలో అవినీతి రికార్డులు టాంపరింగ్ లంచాలు తీసుకోవడంలో హస్తయుందని, అగనంపూడి చెందిన కొంతమంది ఫిర్యాదుల పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వెంటనే ఆమెను విదుల నుంచి తొలగించారు. ఆమెపై పూర్తి విచారణ చేయాలని పట్టా రావమ అప్పారావు కొరారు.

# ఆగస్టు 1 నుంచి మూడురోజులపాటు నటనపై వర్క్‌షాప్

జగదాంబ, జూలై 17, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం సహకారంతో వైజాగ్ సార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ నిర్వ హిస్తున్న ఫిలిం యాక్టింగ్ వర్క్‌షాప్‌కు సంబంధించిన విలేకరుల సమావేశంను డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఆగస్టు 1వతేదీ నుంచి 3వ తారీఖు వరకు అల్లూరి విజ్ఞానకేంద్రంలో నగరంలోను, ఇతర జిల్లాల్లో నటన నేర్చుకోవాలని ఆసక్తికలిగిన కళాకారులకు ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్టు వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేసన్ అధ్యక్షులు అబ్దుల్ అష్రఫ్ మీడియాకు తెలియచేసారు. కార్యదర్శి ఎల్లాజీ మాట్లాడుతూ నగరంలో అనేక మంది నటించాలనే కుతూహలంతో ఉన్న వారికి ఈ మూడు రోజు వర్క్‌షాప్‌లో పాల్గొంటే నటనపై ఉన్న ప్రాథమిక అంశాలపై నిపుణులైనెఫ్‌ఎం బాబాయ్, గద్దె వరప్రసాద్ వంటి వారితోపాటు కొంత మంది రిసోర్స పర్సన్స్ కూడా ఈ వర్క్‌షాప్‌లో నటనపై తర్ఫీదు ఇవ్వనున్నారు. కళాకారులంతా ఈనెల 28వ తేదీ లోపు తమ పేర్లను ఎల్లాజీసెల్: 8919347875, ఉమామహేష్ 9642707036 సెల్ నెంబర్లలో ముందుగా రిజిష్ట్రేషన్ చేసుకో వాలని తెలిపారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు వై.అపాప్రావు మాట్లాడుతూ మూడురోజుల వర్క్‌షాప్‌కు అతి తక్కువ ఫీజుతోపాటు పాల్గొన్న కళాకారులు అందరికీ మూడు రోజులపాటు మధ్యాహ్నం భోజనంతోపాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సహాయ కార్యదర్శిఉమామహేష్, సభ్యులు గణేష్ పాల్గొన్నారు.

# నేడు నూతనంగా ఎన్నికైన ఎంపి, ఎమ్మెల్యేలకు ఆత్మీయ అభినందన సత్కారం

జగదాంబ, జూన్ 17, ప్రభాతవార్త

శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన సంఘం శ్రీవాసవి కళ్యాణమండప సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీవాసవి విజ్ఞాన మండలి (కాలేజీ) వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ వి–201ఎ వాకర్‌సక్బ్ విశాఖపట్నం వారి సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్‌కు, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణయాదవ్‌కు ఆత్మీయ అభినందన సత్కారంను వన్‌టౌన్‌లో గల వుడ్‌యార్డ్‌స్ట్రీటని శ్రీవాసవికళ్యాణమండంలో 18వ తేదీ సాయంత్రం 7గంటలకు నిర్వహించనున్నట్టు పిఆర్ఓ బాబురావు, కార ్యక్రమ నిర్వాహకులు బొడ్డురఘు తెలిపారు.

# 21న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో మాన్యుసూక్త హోమం



విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

విశాఖ నగర మెయిన్ రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీఆంజనేయస్వామివారి ఆలయంలో ఈనెల 21న మాన్యుసూక్త హోమం నిర్వహించనున్నారు. ప్రతి పౌర్ణమి నాడు ఆదివారం ఉదయం 9గంటలకు మన్యుసూక్త హోమం జరుగునని ఈ హోమం రుసుము రూ.516లు ఈ మాన్యుసూక్త హోమం ఫలితం నరఘోష, శత్రుఘోష, ఋణ బాధ నివారణ గృహదోష శాంతి, కార్యసిద్ధి కలుగును అని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.

# మేజర్ పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



గొలుగొండ , జూలై 17,ప్రభాతవార్త

ఎపిఎల్ పురంలో మేజర్ పంచాయితీలో ముమ్మం గా పారిశుద్యం పలనులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంచాయితీలో వీధి కాల్వలు మెరాయిస్తుడటంతో కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టారు. మేజర్ పంచాయతీ కావడంలో గ్రామ వీధిరోడ్లు వెంట ఉన్న డ్రైనేజీలు అధికంగా ఉన్నాయి. ప్రధానంగా మురుగు ప్రవాహంకు సరైన తగిన వసతులు లేకపోడంతో కాల్వలు ఏప్పుడు మెరాస్తునే ప్రవహిస్తున్నాయి.దీనికి తోడు వర్షాలు తోడవడంలో రోడ్లుపైనే ప్రవహిస్తున్నాయి. దీంతో పంచాయతీ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ పర్య వేక్షణలో పూడిక తీతపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా గ్రామానికి ఇరువైపులా ఏక్కడకక్కడ కాల్వల్లో చెత్త చేరిపోయి ప్రవాహలు నిలిచిపోతున్నాయి. అంతే కాకుంగా ప్రభుత్వం కూగా ప్రజా అరోగ్యంపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కోనసాగించడంతో ప్రతీ పంచాయితీలో పరాశుధ్యం పనులు నిర్వహిస్తున్నారు. అధికారులు కూడా ఇందుకు అనుగుణంగా ముందకు సాగుతూ ప్రతీ గ్రామంలో పనులు చేపట్టారు.

# ఇంటింటికీ కొళాయి పనులు ప్రారంభం

గొలుగొండ , జూలై 17, ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ ఎపిఎల్ పురంలో ఇంటింటి కోళాయి పనులు వేగంగా సాగుతున్నాయి. ఇందుకు మాజీ జెడ్పిటీసి చిటికెల తారకవేణుగోపాల్ చొరవచూపి అర్‌డబ్ల్యూఎస్ అధికారులో గ్రామంలో పర్యంటించి తారునీరు మస్యలు పరిస్కారం కోసం తక్షణం చర్యలు చేపట్టాలని అదేశించడంలో అధికారులు అధిశంగా పనులు ప్రారంభించారు. సమస్యలను గుర్తించి తగినచర్యలను ఉపక్రమించారు. మండలంలోనే మేజర్ పంచాయితీ కావడం నివాస ఉండే ఇళ్ళు అధికంగా ఉండటంతో తాగునీరు సర ఫరా అంతతమాత్రంగా ఉంది. ఇంటింటి కోళాయి పైపులైన్లు ఉన్నప్పటికి పూర్తి స్థాయిలో సరఫరా జరగడం లేదు. అలాగే నీటి సరఫరా ఉన్నా పలు వీధుల్లో కోళాయి కనెక్షన్లు లేకపోడంపై అధికారుల దృష్టికి సమస్యలు తీపుకోచ్చి కోళాయిలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దీంతో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామంలో అన్ని వీధులకు నీటి పరఫరా జరిగేలా చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# ఆ ఎమ్మెల్యేకు అత్యధిక శాతం ఓట్లు...

## నోటాకు ఎన్ని ఓట్టు పడ్డాయో తెలుసా..?

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పురుషుల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, (70.24శాతం) మహిళల్లో విజయనగరం నుంచి పోటీ చేసిన టీడీపీ అభ ్యర్థి అదితి విజయలక్ష్మి, గజపతిరాజు(64.21శాతం) లకు అధ్యధిక శాతం ఓట్లు వచ్చినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పురుషులో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి అదితి విజయలక్ష్మి గజపతిరాజు (64.21శాతం) లకు అత్యధిక శాతం ఓట్లు వచ్చినట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్)సంస్థ వెల్లడించింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల విశ్లేషణ పత్రాన్ని ఆ సంస్థ విడుదల చేసింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర టీడీపీ అభ్యర్థి ఎం ఎస్ రాజు (0.91శాతం) ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి (0.47శాతం) అత్యల్ప ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో టీడీపీ కు 45.60శాతం వైఎస్సార్సీపీకు 39.37శాతం, జనసేనకు 6.87శాతం బీజేపీ కు 2.83శాతం కాంగ్రెస్ కు 1.72, నోటాకు 1.ఊ9శాతం బీఎస్పీకి 0.60శాతం సీపీఎంకు 0.13శాతం, సీపీఐకి 0.04శాతం, ఇతర పార్టీలకు 1.75శాతం ఓట్లు పొలయ్యాయి. 175మంది ఎమ్మెల్యేల్లో 22మంది మహిళలు ఉన్నారు. మహిళా విజేతలందరికీ 40శాతం కి పైగా ఓట్లు లభించాయి. శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలిలో నోటాకు అత్యధికంగా 3.79శాతం ఓట్లు పడ్డాయి. తర్వాతి స్థానంలో సాలూరు (3.63శాతం) రంపచోడవరం (3.45శాతం) ఉన్నాయి.

# బిజెపి మండల నూతన అధ్యక్షుడిగా చక్రరావు?



## పార్టీ బలోపేతంపై సమావేశమైన మండల బిజెపి నేతలు

కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త

బిజెపి మండల నూతన అధ్యక్షుడుగా కొయ్యూరు గ్రామానికి చెందిన మేడిబోయిన చక్రరావు నియమితులు కానున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికలముందు టిడిపి నుండి బిజెపిలో చేరిన చక్రరావు చురుకైన నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేగాక మండలంలో పార్టీబలోపేతం కావాలంటే మండలాధ్యక్షుడు మండలకేంద్రానికి చెందినవారు అయిఉండాలన్న ఉద్ధేశ్యంతో మేడిబోయిన చక్రరావును మండల పార్టీ నూతన అధ్యక్షుడుగా నియమించడానికి పార్టీలోని కొందరు స్థానికనేతలు పావులు కదుపుతున్నట్టు తెలియవచ్చింది.

**పార్టీ బలోపేతంపై సమావేశమైన మండల బిజెపి నేతలు**

ఇదిలా ఉండగా బుధవారం మండలబిజెపి అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు అధ్యక్షతన మండలపార్టీనేతలు సమావేశమయ్యారు. మండలంలో పార్టీని బలోపేతం చేయడంపైనా, ఎన్‌డిఎకూటమి నేతలతో అనుసరించాల్సి న సఖ్యతపైనా చర్చించారు. మండలంలోని 33పంచాయితీల్లో శక్తికేంద్రాలకు ఇన్‌ఛార్జిలను విధిగా నియమించుకోవాలని చర్చించుకున్నారు. నేతలు మేడిబోయిన చక్రరావు, అరిమెల రాజు, అర్జున్ రెడ్డి, రేమెలచంద్ర రావు, అన్నపూర్ణ, సంపరశివ, వనగలమల్లేసు, గాలిదేవుడు, నెల్లిసత్తిబాబు, గడుతూరి గోవిందు, బొంకురాము, శరభయ్య, లీలాప్రసాద్, నారాయణమూర్తి పాల్గొన్నారు.

# 'సార్వత్రిక' వెన్నుపోటుపై చర్యలు తీసుకోవాలి!

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు మండల టిడిపి నేతల వినతి

కొయ్యూరు, జూలై17, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గంలో పార్టీ ఓటమిపాలవడానికి పార్టీలోని కొంత మంది నేతలవెన్నుపోటే కారణమని, అటువంటి నేతలను గుర్తించి చర్యలు తీసుకోవాలని బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాస్‌ను కోరినట్టు మండల టిడిపి నేతలు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్య నారాయణ, వై.వరహాలబాబు. పొటుకూరి సన్యాసిరావు, బంటు లక్ష్మణ్ బుధవారం పార్టీరాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను కలిసారు. కొయ్యూరు చెక్‌డ్యాం మరమ్మతులు, కాకరపాడు ఉనండి కొయ్యూరు వరకు రోడ్డు వెడల్పు, గ్యాస్‌గొడౌన్ ఏర్పాటు, కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో బాలికలకు సీట్లు కల్పించి తద్వారా బాలికల పోస్టుమెట్రిక్ హాస్టల్ పునరుద్ధరణ, జాతీయబ్యాంకు ఏర్పాటు తదితర మండలంలోని ధీర్ఘకాలిక సమస్యలను పార్టీఅధ్యక్షుడు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని విన్నవించారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీలో వెన్నుపోటుపై ప్రస్తావించగా, ఈ విషయాన్ని అధినేత సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లనున్నట్టు పార్టీఅధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు తెలిపినట్టు మండలనేతలు వివరించారు.

# నెల రోజుల శిక్షణ పూర్తయి విధుల్లో చేరిన సిడిపిఓ

రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త

బెంగుళూరులో జూన్ 12 తేదీ నుండి నెలరోజులు పాటు జాబ్‌ట్రైనింగ్ కోర్సులో శిక్షణ పొందిన రాజవొమ్మంగి ఐసిడియస్ సిడిపిఓ ఎల్.దేవమణి తిరిగి విధుల్లోకి చేరారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కార్పొరేషన్, చైల్డ్ డెవలఫ్‌మెంట్, సౌతరన్ రీజినల్ సెంటర్‌లో శిక్షణ జరిగిందన్నారు. సిడిపిఓ విధి నిర్వహణలో చేయవల్సి న కార్యక్రమాలు, ఆన్‌లైన్ డేటా, ఫ్రీస్కూల్స్ పనితీరు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్ల విధులపై పర్యవేక్షణపై శిక్షణలో వివరించారని అన్నారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారంపై తనిఖీలు వంటి అంశాలపై విశదీకరించారన్నారు. ప్రతీ రోజూ ఒక్కో అంశంపై నిపుణులు శిక్షణ ఇచ్చారని సిడిపిఓ వెల్లడించారు.

# బడదనాంపల్లిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, జూలై 17, ప్రభాతవార్త



బడదనాంపల్లి గ్రామంలో రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యసిబ్బంది ఆద్వర్యంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం.ఎల్.హెచ్.పి. సంపత్ 56 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యం.యల్.హెచ్.పి.సంపత్, హెచ్‌వి రమాబాయి, ఎఎన్ఎమ్ మహేశ్వరి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుస్టర్ మళ్లీ నిజమయ్యేలా జిఆర్‌పికి సిద్ధంగా ఉండండి

## - రాయల ఎన్ఫీల్డ్ గెరిల్లా 450 ఇక్కడ ఉంది.!

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

సరికొత్త రాయల ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450, విసిరల్ రెస్పాన్సివ్‌నెస్ ముడి ఇన్‌స్టింక్ట్, స్వచ్ఛమైన అంతర్ దృష్టి కోసం నిర్మించిన ప్రీమియం మోడ్రన్ రోడ్‌స్టర్ ఇది స్వాతంత్ర్య ప్రకటన ఇది ధిక్కరించి వేరుగా ఉంది. భారతదేశం, యూరప్ లో బుకింగ్‌లు ఈరోజు ప్రారంభమవుతాయి రాయల్ ఎన్‌ఫీల్డ్ తన ప్రీమియం మోడ్రన్ రోడ్డుస్టర్ రాయల ఎన్‌ఫీల్డ్ గెరిల్లా లాంచ్ చేసినందున రోడ్‌స్టార్లఉ మళ్ళీ ఎప్పటికీ అలాగే ఉండరు. గెరిల్లా 450గురించి మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ ఐషర్ మోటార్స్ లిమిటెడ్ సిద్ధార్థ లాల్ మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ ఐషర్ మోటార్స్ లిమిటెడ్ సిద్ధార్ధ్ లాల్ మాట్లాడుతూ ఆధునిక రోస్టర్ లతో మా టెక్ అది ఎలా మారిందని చాలా సంతోషంగా ఉన్నాము. లాటిన్ అమెరికన్ మార్కెట్లలో చాలా వరకు రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450ని రాయల్ ఎన్‌ఫీల్డ్ జిపిఆర్ 450అని కూడా పిలుస్తారు. లైనప్ మూడు వేరియంట్‌లను కలిగి ఉంది యూరప్‌లో కూడా యుకెలో ఎంఎస్ఆర్‌పి ప్రారంభ ధరతో బుకింగ్ లు ఈరోజు ప్రారంభమవుతాయి. ఇంజిన్ ఛాసిస్ రైడింగ్ పొజిషన్ మోటార్‌సైకిల్ అతిశయోక్తి హ్యాండ్లింగ్ అన్నీ కలిసి దాని భాగాల మొత్తం కంటే చాలా ఎక్కువ చేయడానికి కలిసి వస్తాయ.

# సింహగిరి ప్రదక్షిణ... భూ ఫల ప్రదక్షిణతో సమానం..

## సింహం ఆకారంలో ఉన్న సింహగిరి అత్యంత మహిమాన్వితం -సింహగిరిపై తొలి ఏకాదశి పూజలు

సింహాచలం, జూలై 17, ప్రభాతవార్త



సింహం ఆకారంలో ఉన్న సింహగిరి చుట్టు ప్రదక్షిణ చేస్తే భూ మండలం చుట్టూ ప్రదక్షిణ చేసినంత పుణ్యం కలుగుతుందని ఆలయ చరిత్ర చెబుతుందని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు జాతీయ జర్నలిస్ట్‌ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు. తొలిఏకాదశి సందర్భంగా బుధవారం శ్రీనుబాబు ఆ సిరి లొలికించే సింహాద్రి నాధుడుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింహగగిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల సర్వపాపాలు హరించుకుపోయి వారికి సంతోషాలు కలుగుతాయన్నది అప్పన్న భక్తుల ఆపార నమ్మకమన్నారు. ఈనేపథ్యంలోనే ఈనెల 20న శనివారం సింహగిరి ప్రదక్షిణ ఉత్సవము అత్యంత వైభవంగా జరగనుందన్నారు. ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు కొండ దిగిన తొలిపావంచ వద్ద అప్పన్న పుష్పరథం బయలు దేరుతుందని చెప్పారు. ఇక ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఆఖరి విడత చందన సమర్పణ ఈనెల 21న జరగనుండడంతో భారీగా భక్తులు తరలిరానున్నారన్నారు. ఇందుకు సంబందించి ఆలయ వర్గాలు జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లు ఎంతో అభినందనీయమన్నారు. గతములో వేల సంఖ్యలో వచ్చే భక్తులు నేడు లక్షలోకి చేరిందని అందుకు తగ్గట్లుగానే ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా సింహగిరి భక్తులతో పోటేత్తింది స్వామి వారి దర్శనం కోసం భారీగా భక్తులు తరలి వచ్చారు. అనంతరం చందనం అరగదీత కార్యక్రమంలో శ్రీనుబాబు పాల్గొన్నారు. కొంతసేపు శ్రీ గంధం అరగతీశారు.

# 19న భూషణ్‌బ్రదర్స్ సినీ సంగీత విభావరి

జగదాంబ, జూన్ 17, ప్రభాతవార్త



ఈనెల 19న భూషన్ బ్రదర్స్ సినీ సంగీత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సంస్థ 32వ వార్షికోత్సవంను పురస్క రించుకుని నగరంలోని అల్లూరి ఆడిటోరియంలో 19వ తేదీ సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నం పోర్టు వారి సహకారంతో వరుసగా 7సార్లు మేజర్ పోర్ట్స్ జాతీయ అవార్డు శాస్త్రీయ, లలిత సంగీతంలో సాధించిన ప్రముఖ ఘంటసాల గాయకులు ఫణిభూషణ్‌కి ప్రోత్సహిస్తున్న తరుణంలో ఈ సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సంస్థ కార్యదర్శి డి.భూపతిరావు, నాటక కళాపరిషత్ నాంచారయ్య,. వెంకట్, కృష్ణంరాజు, ఫణిభూషణ్, ఎంవిఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PENMATSA SRINIVASA VARMA S/O PENMETSA SATYA NARAYANA RAJU, R/O FNO. 206, EASWAR HERITAGE APTS., KOMMADI, VIZAG, changing my name from PENMATSA SRINIVASA VARMA to **PENMETSA SRINIVASA VARMA S/O PENMETSA SATYA NARAYANA RAJU**, henceforth being called as **PENMETSA SRINIVASA VARMA** for all purposes. (Ro.No.15818)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


8లో



## ఉపమాక వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

- తొలి ఏకాదశి పర్వదినమే కారణం

### రాంబిల్లి సెజ్‌లో అగ్నిప్రమాదంపై ..
## ఎంపి సిఎం రమేష్ దిగ్భ్రాంతి

- కార్మికుడి మృతిపట్ల విచారం
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదేశం


9లో

### రాంబిల్లి కెమికల్ పరిశ్రమలో..
# పేలిన రియాక్టర్

- ఒడిశాకు చెందిన కార్మికుడు మృతి
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్
- మృతుని కటుంబానికి రూ.35 లక్షల ఎక్స్‌గ్రేషియో
- పరిశ్రమను సందర్శించిన టీడీపీ ఇన్చార్జి ప్రగడ




9లో



### విద్యుత్ మీటర్ రీడర్ల ..
## సమస్యల పరిష్కారానికి కృషి

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



9లో

## ఎర్రమట్టి దిబ్బల తవ్వకాలపై విచారణ కమిటీ

- ఒక్క సెంటు ప్రభుత్వ భూమిని పోనివ్వం - భీమిలి ఎమ్మెల్యే గంటా


9లో


## ఆ ఎమ్మెల్యేకు అత్యధిక శాతం ఓట్లు

- నోటాకు ఎన్ని ఓట్లు పడ్డాయో తెలుసా..?
- అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ సంస్థ వెల్లడి


6లో

## అనకాపల్లి ఎస్పిగా దీపిక బాధ్యతలు

- చట్టాలను గౌరవిస్తూ చట్టప్రకారం పనిచేస్తా


9లో

## మలేరియా రహిత జిల్లాగా మార్చాలి

- పాడేరు జిల్లా ఆసుపత్రి తనిఖీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు


9లో

## మురుగు తొలగింపునకు శ్రీకారం

వార్త కథనానికి స్పందించిన చింతూరు పంచాయతీ పరిధి అధికారులు



6లో

## ఈ నెల రోజుల్లో అద్భుతమైన పాలన

- టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్
- అనకాపల్లిలో విలేఖరులతో సమావేశం
- గత ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శ


9లో

### ప్రజలకు మెరుగైన ..
## సేవలు అందించడమే లక్ష్యం

- గంజాయి నియంత్రణ, నక్సల్స్ ప్రాబల్య ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు
- విశాఖ రేంజ్ డిఐజిగా గోపినాథ్ జెట్టి బాధ్యతల స్వీకరణ


9లో

### విశాఖలో రెచ్చిపోయిన ..
## మరో ప్రేమోన్మాది

- కత్తితో దాడి, యువతి తల్లికి తీవ్ర గాయాలు
- అనకాపల్లి తరహాలోనే జైలు నుంచి వచ్చి తెచ్చిపోయిన వైనం
- నిందితుడి వేటకు గాలింపు చర్యలు


9లో

### విశాఖ డిసిపి -2 గా
## తుహిన్ సిన్హా బాధ్యతలు


9లో

## 18 నుంచి జనసేన సభ్యత్వాలు నమోదు



భీమునిపట్నం జూలై, 17, ప్రభాతవార్త
జూలై 18 నుంచి జరగబోయే జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం కార్యక్రమం ప్రారంభించాలని జనసేన నాయకులు తెలిపారు. భీమునిపట్నం మండలం టి.నగరపాలెం కూడలిలో భీమిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్ నాగసంధ్య ఆదేశాల మేరకు భీమిలి మండల అధ్యక్షులు నక్క శ్రీధర్ ఆధ్వర్యంలో భీమిలి మండల జనసేన పార్టీ సమావేశం జరిగింది. 16 పంచాయతీల్లోనూ 18 నుంచి సభ్యత్వాలు నమోదు చేయాలని, తాళ్లవలస గ్రామపంచాయతీలో మండల అధ్యక్షులు శ్రీ నక్క శ్రీధర్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ బూత్ కమిటీ ఇన్చార్జ్ రాజగిరి సురేష్ కుమార్ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు కొయ్య శ్రీను ముద్దాడ శ్రీను టి.నగరపాలెం జనసేన పార్టీ ప్రెసిడెంట్ నానాజీ భీమిలి మండల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాడవాడలా ముక్కోటి ఏకాదశి



అనకాపల్లి, జూలై, 17, ప్రభాతవార్త
నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవస్థానం గుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి పవిత్ర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో మొదటి రోజు ఆలయ మండపంలో సంకల్పం, దీక్షాధారణ, పంచగవ్య ప్రాశన, మృత్సంగ్రహణం పూజలతో ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సకల గోవిందరావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజా సులోచన, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం శుభ పరిణామం

### మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, జూలై, 17, ప్రభాతవార్త
: జగన్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన వివాదాస్పద ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చంద్రబాబునాయుడు అధ్యక్షతన క్యాబినెట్ మంత్రుల మీటింగ్‌లో రద్దు చేయడం రాష్ట్రానికి శుభ సూచకమని మాజీ శాసన మండలి సభ్యులు నాగ జగదీష్ అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల్లో అనేక భయాందోళన నెలకొన్న సంగతి విధితమేనని అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని నాడు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ప్రకారం నేడు సముచితమైన నిర్ణయం తీసుకొని ప్రజల్లో ఉన్న భయాందోళనను పారదోలిన మహనీయుడు చంద్రబాబు నాయుడు అని నాగ జగదీష్ అన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 43 కు క్యాబినెట్ ఆమోదముద్ర వెయ్యడం శుభపరిణామం అని నాగ జగదీష్ అన్నారు. చంద్రబాబు నాయుడు ఒక నెల పాలనంతా ప్రజా ఆమోదంగా ఉందని ప్రజలు మెచ్చుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు.

## అలరించిన శతావధాన కార్యక్రమం

### అనకాపల్లి జిల్లా నుంచి హాజరైన అమర జ్యోతి



అనకాపల్లి, జూలై, 17, ప్రభాతవార్త
లండన్, యూరోప్ ఖండంలో మొట్టమొదటి సారిగా శతావధాని కార్యక్రమం తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో జరిగింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు బ్రహ్మశ్రీ పద్మశ్రీ పద్మాకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. 25 మంది పృచ్ఛకులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా నుంచి పి. అమర జ్యోతి పృచ్ఛకులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి అనేకమంది సాహిత్యాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. మొదటిసారిగా నిర్వహించిన కార్యక్రమం విజయవంతం కావడం పట్ల తాల్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. రాజేష్ తోటేటి అధ్యక్షతన జరిగిన శతావధానం లో ట్రస్టీలు అల్లిదల (శ్రీదేవి, వంశీకృష్ణ పాలకొల్లు పాల్గొన్నారు.

## జగన్నాథ్ స్వామిని దర్శించుకున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

### కసింకోటలో ఘనంగా రథయాత్ర



కసింకోట, జూలై, 17, ప్రభాతవార్త
మండల కేంద్రమైన కసింకోట లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీ జగన్నాథ స్వామివారు ఆలయంలో కొలువై తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. తొలి ఏకాదశి సందర్భంగా వేణుగోపాల స్వామి ఆలయంలో మరియు శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరంలో శ్రీమాన్ రేజేటి రామాచార్యులు, రేజేటి సీతారామాచార్యులు, జయజయతి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు నిర్వహించారు. ఆలయంలో భజనలు పారాయణాలు తోస్వామివారి ఆలయాలను ఏకాదశి సందర్భంగా మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు శ్రీ జగన్నాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావుకు రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రామాచార్యులు, రేజేటి మారుతి సాదరంగా ఆలయంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గంట శ్రీనివాసరావుకు సాల్వా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేగి గోపికృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, కలగా సోమేశ్వరరావు, బుద్దిరెడ్డి గంగయ్య, రెడ్డి శ్రీనాథ్, డాక్టర్ పుజ్జి సూర్య మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం దాదాపు ఊరేగింపుగా సుభద్ర బలభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర కసింకోట పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపు సాగింది. అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## 19న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల పర్యటన

పాడేరు, జూలై, 17, ప్రభాతవార్త
ఈ నెల 19వ తేదీ శుక్రవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు (ప్రభుత్వ కార్యదర్శి కేడర్) జతోతు హుస్సేన్ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. కమిషన్ సభ్యులు ఆరోజు ఉదయం 10 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి రోడ్డు మార్గంలో పాడేరు చేరుకుంటారు. పాడేరు గిరిజన భవన్ లో అన్ని ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో పరస్పరము చర్చిస్తారు. అనంతరం 11 గంటలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓ, జిల్లా అధికారులతో నిర్వహించనున్న సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు అరకు వ్యాలీ సందర్శనకు బయలుదేరి వెళ్తారు. సాయంత్రం ఐదు గంటలకు హరిత హోటల్ గెస్ట్ సమావేశ మందిరంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ అధికారులు మరియు టూరిస్ట్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం విశాఖపట్నం బయలుదేరి వెళ్తారు అని జిల్లా కలెక్టర్ వివరించారు.

### 19న 'మీకోసం' రద్దు

ఈ నెల 19వ తేదీన శుక్రవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటన నేపథ్యంలో శుక్రవారం పాడేరు ఐ టి డి ఏ లో నిర్వహించనున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. మీకోసం కార్యక్రమం రద్దు చేసినందున ఆరోజు ఫిర్యాదులు స్వీకరించబడవని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీకోసం కార్యక్రమానికి రావద్దని కలెక్టర్ సూచించారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



కసింకోట జూలై, 17, ప్రభాతవార్త
నరసింగపల్లి బయ్యవరం రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం ఉదయం 6 గంటలకు పైబడి గుర్తు తెలియని రైలు బండి గుద్దగా సుమారు 45 50 సంవత్సరాల వయసుగల పురుషుడు శరీరం నుజ్జు నుజ్జు అయ్యి అక్కడే మరణించాడని తుని రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ మారూఫ్ బుధ వారం తెలిపారు. ఇతను ఊరు పేరు ఇతర వివరాలు ఏమీ తెలియ రాలేదు ఇతను ఒంటిపై సిమెంట్ రంగు షార్ట్ ధరించి శవం నకు పది అడుగుల దూరంలో నీలం రంగు టీ షర్ట్ దానిపై పెన్ను సిమెంట్ అని ముద్ర కలిగి ఉన్నదని తెలిపారు. ఇది ప్రమాదమే వద్ద ఎవరైనా ఆధారాలు లేవు ఈ కేసు తుని గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అయిన షేక్ అబ్దుల్ మారూఫ్ దర్యాప్తు చేయుచున్నారు శవం తుని గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ మార్చురీ రూమ్ నందు భద్రపరచామని తెలిపారు. మృతుని యొక్క వివరములు తెలిసిన యెడల 9494887786,9490619020 ఫోను నెంబర్లకు తెలియపరచవలెనని విజ్ఞప్తి చేశారు.

## ప్రయోగాలకు ఇది సమయం కాదు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, జూలై, 17, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకునే నిర్ణయాలు ప్రభుత్వ కేవలం ముందుకు సాగడానికి పనికి వచ్చేవిగా మాత్రమే కాక రాష్ట్ర భవిత్యాలు భవిష్యత్తుకు ఉపకరించేవిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. ఈ స్థితిలో పాలనలో ప్రయోగాలకు చేపట్టే సాహసానికి పూనుకోకూడదని అన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని కార్పొరేట్ సంస్థ నీతిలో తరహా యోచన చేసి తన పాలన సమయంలో గుర్తించిన నిపుణుల సూచనలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరఫున ఓబీసి డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## అధ్యాపకులు కోలాకు డాక్టర్ రేటు విద్యార్థుల్లో సంతోషం..



నక్కపల్లి, జూలై, 17, ప్రభాతవార్త
నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నక్కపల్లిలో భౌతిక శాస్త్రం లో అధ్యాపకునిగా పనిచేస్తున్న కోలా శ్రీమన్నారాయణకు విశాఖపట్నం గీతం విశ్వవిద్యాలయం డాక్టరేట్ పీహెచ్డీ డిగ్రీని బుధవారం ప్రకటించింది. ప్రొఫెసర్ జీవి. స్వామి కె.వి రమేష్ ల పర్యవేక్షణలో మెటీరియల్ -సైన్స్‌లో బేరియం కాల్షియం హెర్కోనియం టిటనేట్ పి ఈ జెడ్ టి ఈ స్ఫటికము ఆకైడ్ సిరీయం డిప్డ్ ప్రతిక్షేపణ వలన ప్రభావం, డైఎలక్ట్రిక్ ఇంపెడెన్స్ ధర్మాలలో కలిగే మార్పులను పరిశోధించినందుకు ఈ డాక్టరేట్ డిగ్రీని ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శివయ్య ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## పునరావాస ప్రాంతానికెళ్లే రహదారి ఇట్లా.. వరదలొస్తే ఎట్లా?

### తక్షణమే రహదారికి మరమత్తులు చేయాలంటున్న జనం





వి.ఆర్.పురం, జూలై, 17, ప్రభాతవార్త
అసలే పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతం. గోదావరికి ఎటు నుండి ఎప్పుడు వరదలు వచ్చి, ఊర్లను ముంచెత్తుతాయో చెప్పలేని సమయం. వద వస్తుందంటే, ఊర్లను ఖాళీచేసి, పిల్లా,పాపలు, తట్టా,బుట్టా సర్దుకొని ఎత్తైన (పునరావాస) ప్రదేశానికి వెళ్లి, గుడారాలు వేసుకోవటానికి జనం పరుగులు పెట్టే ప్రత్యామ్నాయ రహదారి అది. అలాంటి పునరావాస ప్రాంతానికి వెళ్ళే రహదారి ఇట్ల ఉంటే, వరదలొస్తే ఎట్ల అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రహదారి దుస్థితి ఇలా ఉన్న ప్రదేశం ఎక్కడో మారుమూలన అనుకుంటే పొరపాటే. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో సరిగ్గా చెప్పాలంటే, తహసీల్దార్ కార్యాయం నుండి 100 మీటర్ల దూరంలో ఈ రహదారి ఉంది. ఆర్. అండ్.బి రోడ్డు నుండి సుద్దగూడెం గ్రామానికి వెళ్ళే ఈ రహదారి, గోదావరి వరద బాధితులకు అత్యంత ఉపయోగకరం. గోదావరికి వరదలు వస్తే,ఈ రోడ్డు గుండానే సుమారు 200. కుటుంబాలు వారి వివిధ వాహనాల ద్వారా అడవిలోకి తరలివెళ్లి గుడారాలు వేసుకొని,వరదలు తగ్గే వరకు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవనం వెళ్ళ దీయాల్సి ఉంటుంది.

**తక్షణమే సుద్దగూడెం రహదారికి మరమత్తులు చేయాలి......**

గోదావరి వరద ముంపు పొంచి ఉన్న దృష్ట్యా,వరద బాధితులకు ప్రత్యామ్నాయ రహదారి అయిన సుద్దగూడెం రహదారి పై అధికారులు దృష్టి సారించకపోటలం విచారకరమని,మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సంభందిత రహదారికి తక్షణం మరమత్తులు చేయకుంటే, వరదల వేళ ప్రజల ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని,స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బిటిడిపి పిఐ తక్షణమే స్పందించాలి.టిడిపి నేత కన్నారావు......**

వరద బాధితులకు ప్రత్యామ్నాయ రహదారి అయిన సుద్దగూడెం రహదారి పై చింతూరు ఐటీడీఏ పిఓ తక్షణమే స్పందించాలని,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురకా కన్నారావు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం కన్నారావు ప్రభాతవార్త తో మాట్లాడారు. వరద సహాయక ముందస్తు చర్యల్లో సుద్దగూడెం రహదారి ఒక భాగమని, కన్నారావు అధికారులను గుర్తుచేస్తున్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



నక్కపల్లి, జూలై, 17, ప్రభాతవార్త
నక్కపల్లి: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉత్తరాంధ్రలో ప్రముఖ పుణ్యక్షేత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఉదయంనుంచి వివిధ ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయం రద్దీగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దర్శనానికి ఎటువంటి ఇబ్బంది ఏర్పడకుండా తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గాలి గోపురం ఎదురుగా ఉన్న అఖిలాండం వరకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులంతా క్యూలైన్లో నడిచి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు..ఈ సందర్భంగా తెల్లవారు జామున మూడు గంటలకు గరుడాద్రిపై కల్కి అవతారంలో వెలసిన స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించిన పిదప భక్తులకు దర్శనం కల్పించామని ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్, అర్చక స్వాములు శేషాచార్యులు, కె సమాచార్యులు తెలిపారు.. అనంతరం కొండ దిగువన క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, స్వామివారి ఉత్సవ మూర్తుల వద్ద, ఆండాళ్ళమ్మ వారి సన్నిధిలో రోజువారి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. తొలి ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారి ఉత్సవమూర్తులు వేణుగోపాలస్వామి, ఆండాళ్ మువ్వారిని సూతన వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాలనుంచే కాకుండా అనకాపల్లి, విశాఖపట్నం, ఎలమంచిలి నర్సీపట్నం. తుని, అడ్డురోడ్డు తదితర ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు రావడంతో క్యూలైన్లో వెళ్లి స్వామిని దర్శించుకునేందుకు గంటకు పైగా సమయం పట్టింది. టీటీడీకి చెందిన విజిలెన్స్ విభాగం వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, భక్తులకు అసౌకర్యం. కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. సాయంత్రం ఉపమాకకు చెందిన శ్రీనివాస భక్త సమాజం అధ్వర్యంలో స్వామివారి గిరిప్రదక్షణ కార్యక్రమం జరిగింది.

## ఇన్సూరెన్స్ పాలసీని జన సైనికులు సద్వినియోగం చేసుకోవాలి



వి.ఆర్.పురం, జూలై, 17, ప్రభాతవార్త
జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్,జనసేన కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పాలసీని జన సైనికులు సద్వినియోగం చేసుకోవాలని, ఆ పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడారు. ఇన్సూరెన్సు పాలసీని ప్రమాదం జరిగి ఆసుపత్రి పాలైన పార్టీ కార్యకర్తకు రూ.50 వేల రూపాయలు, దురదృష్టవ శాత్తు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అందుతుందన్నారు. ఈ పథకం పార్టీ కార్యకర్తకు, వారి కుటుంబానికి వరం లాంటిదన్నారు. అధినేత ఆదేశాల మేరకు 18.వ తేదీ నుండి జరగబోయే పార్టీ క్రియాశీలక సభ్యత్వాల కార్యక్రమాన్ని, మండలంలోని గ్రామ గ్రామాన శరవేగంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జనసేన మండల కార్యదర్శి బాగుల అంజనరావు, నాయకులు కొత్తూరి శేషు, మండల సహాయ కార్యదర్శి ముంజపు శ్రీరామ్,మండల యూత్ నాయకులు ముంజపు సాయిరాం,వంశీ,నవీన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ కొత్త కార్యవర్గం ప్రమాణ స్వీకారం



గాజువాక, జూలై, 17,ప్రభాతవార్త
గాజువాక లయన్స్ క్లబ్ భవనం లో జరిగిన గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ కొత్త కార్యవర్గం ప్రమాణస్వీకారం అత్యంత ఆహ్లాదకర వాతావరణం లో జరిగింది. బుధవారం జ్యోతి ప్రజ్వలన చేసిన పిదప రోటరీ గీతం ఆలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమానకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రోటరీ 3020 అసిస్టెంట్ గవర్నర్ రొటేరియన్ కె. మురళీకృష్ణ ఆధ్వర్యంలో 2024-25 కాలానికి గాను గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా రొటేరియన్లు బాసంగి తిరుపతి రావు, సెక్రటరీ గా జి. రామునాయుడు, కోశాధికారి గా బి. శ్రీనివాసరావు గార్లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ విశిష్టత, చేస్తున్న సేవలు గురించి విపులంగా వివరించారు. అనాథ పిల్లలకు పండ్లు, రేపేల సరఫరాలు ఆర్థిక సహాయాన్ని నూతన ప్రెసిడెంట్ తిరుపతి రావు, రామునాయుడు, శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బాసంగి తిరుపతి రావు మాట్లాడుతూ తమ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరంలో ప్రజోపయోగ కార్యక్రమాలు విశేషం గా నిర్వహించడం జరుగుతుందని, క్లబ్ మెంబర్ షిప్ ని పెంచి క్లబ్ స్థాయి పెంచడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ కె. వై. దాస్, తెంటు సత్యనారాయణ, కొల్లి సత్యారావు, చంద్రశేఖర్, వసంత పటేల్, బి. అప్పన్న, ప్రభాకరరెడ్డి, బలివాడ సత్యారావు,బి. బాలమురళీకృష్ణ, సి.హెచ్. వి. రమేష్, పి. శ్రీనివాసరావు, ఎమ్. సత్యనారాయణ నరేష్ పటేల్ మరియు ఇతర క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీలు పాల్గొన్నారు. జాతీయగీతం ఆలాపనతో సభ ముగించడం జరిగింది.

## ట్రాఫిక్ రూల్స్ కేసులపై అవగాహన

### భీమునిపట్నం ట్రాఫిక్ ఎస్ ఐ సి హెచ్ చిరంజీవి రావు




భీమునిపట్నం జూలై, 17, ప్రభాతవార్త
భీమునిపట్నం మండలం తగరపువలస జంక్షన్ పోలీస్ ఔట్ గేట్ వద్ద ట్రాఫిక్ రూల్స్ పై బుధవారం ట్రాఫిక్ రూల్స్ మరియు కేసులు పై ట్రాఫిక్ ఎస్ఐ సి.హెచ్ చిరంజీవి రావు ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే మోటర్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించటం, సౌండ్ పొల్యూషన్ ,హెల్మెట్ ధరించకపోవడం, 18 సంవత్సరాల లోపు పిల్లలు మోటార్ సైకిల్ నడుపుతూ పట్టుబడ్డ వారికి 1035/-రూపాయలు జరిమానా వేయడం జరుగుతుందని మైక్ ప్రచారం చేశారు అలాగే మందు తాగి బండి నడుపుతూ పట్టుబడ్డ వారికి 10,000 రూపాయలు జరిమానా వేస్తారని డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి 500 రూపాయలు జరిమానా విధిస్తామని తగరపువలస జంక్షన్లో మైక్ ప్రచారం చేయడం జరిగింది అలాగే ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని మైనర్ల చేతికి పిల్లలకు బండి ఇవ్వకూడదని ఇచ్చిన ఎడల జరిమానా తో పాటు ఆరు నెలలు జైలు శిక్ష తప్పదని తెలియజేశారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, జూలై, 17, ప్రభాతవార్త
ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో గల 11 కెవి కరాస ఫీడర్ మరియు 11కెవీ తెన్నేటి నగర్ ఫీడర్,11కెవి సీతన్న గార్డెన్స్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానిక జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో కరకరుర్గా ఫంక్షన్ హాల్ జంక్షన్,మాధవధార,గాయత్రి విద్యా మందిర్ రోడ్, జనతా గ్యారేజ్ జంక్షన్,గ్యాస్ గోడౌన్ జంక్షన్ మరియు తెన్నేటి నగర్,సీతన్న గార్డెన్స్,నరసింహ నగర్,ఎమ్ ఎస్ ఆర్ పార్క్,విద్యా నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## మనస్పర్థలతో మహిళ ఆత్మహత్య



భీమునిపట్నం జూలై, 17, ప్రభాతవార్త
మసీదువాడ్ పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి, గోస్ కులానికి చెందిన టింకు కుమార్ గోస్(36), ఉ బాక్ సుందర్ గోస్ వీరికి 2019లో మధుమిత గోస్ తో వివాహం జరిగింది. వీరికి నాలుగు సంవత్సరాల ఒక అమ్మాయి ఉంది . అయితే వీరు కుటుంబంతో భీమిలి పట్నం మండలం తగరపువలస జీవీఎంసీ 1వ వార్డులో కొండపేటలో గత కొన్ని నెలలుగా నివసిస్తున్నారు. ఇతను తగరపువలస మణికంఠ స్వీట్స్ బేకరీలో మాస్టర్ గా ఇతను వాళ్ల భార్య అయినటువంటి మధుమితకు కొన్ని రోజులుగా మనస్పర్థలు వచ్చి ఒకరికొకరు మాట్లాడుకోకుండా ఉండడం జరిగింది అయితే 16వ తేదీన మంగళ వారం రాత్రి తల్లి, కూతురు వీరిద్దరూ గది లో పడుకున్నారు. ఈయన టీవీ చూస్తూ హాల్ లో పడుకున్నాడు. మరునాడు తెల్లవారుజామున వాళ్ళ భార్య సెల్ ఫోన్ అలారం మోగడం తో లేచి వాష్ రూమ్ కి వెళ్లి వచ్చి రూమ్ లో చూసేసరికి తన భార్య మధుమిత ఫ్యాన్ ఉక్కు కి ఉరేసుకోవడం తో తను చూసి భయపడి వెంటనే మణికంఠ స్వీట్స్ మేనేజర్ అయినటువంటి సురేష్ కి చెప్పారు. వెంటనే సురేష్ మరియు ఆయనతో కలిసి వచ్చిన ఎవరు వెంటనే భీమిలి పట్నం పోలీస్ వారికి తెలియపరచడం జరిగింది. ఈ కేసు భీమునిపట్నం స్టేషన్ ఎస్ఐ హరీష్ దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహ కాలానికి సంప్రదాయ భారతీయ వస్త్రాలు



విశాఖపట్నం, జూలై, 17, ప్రభాతవార్త
రాబోయే వివాహ వేడుకలను ప్రతి ఒక్కరు నూతన వస్త్ర ధారణతో ఒక పండుగ వాతావరణ అనుభూతిని పొందుతారు. వివాహ వేడుకలను మరింత ఘనంగా జరుపుకొనుటకు దేశం నలుమూలల నుండి సేకరించిన మగ్గాల పైన నేసిన అన్ని రకాల సాంప్రదాయ వస్త్రాలను అన్నింటిని ఒకేచోట అందించుటకు నేషనల్ సిల్క్ ఎక్స్ పో వారు స్థానిక గ్రీన్ పార్క్ హోటల్ , మెయిన్ రోడ్ , విశాఖపట్నం నందు 5 రోజులు పాటు జూలై 17వ తేదీ నుంచి 21వ తేదీ వరకు విస్తృత శ్రేణి వస్త్రాలు మరియు ఉపకరణాలతో అద్భుతమైన ఎక్స్ పో నిర్వహిస్తున్నారు. నేషనల్ సిల్క్ ఎక్స్ పో ను దర్శించడం అంటే భారతదేశంలోని నేత సంప్రదాయాల చుట్టూ యాత్ర చేసినట్లే. దేశంలోని వివిధ ప్రాంతాల నేత కార్మికులు అందరు తమ యొక్క వేలాది రకాల పట్టు మరియు కాటన్ వస్త్రాలు మరియు డిజైనర్ బ్లౌజులు, కుర్తీలు వగైరా అన్నింటిని ఒకేచోట నేషనల్ సిల్క్ ఎక్స్ పో నందు 50% తగ్గింపుతో నేరుగా విక్రయిస్తున్నారు. ఈ ప్రదర్శనలో మహారాష్ట్ర వారి అందమైన పైథాని సిల్క్ చీరలు, కర్ణాటక బెంగుళూరు సిల్క్ సాఫ్ట్ సిల్క్ మరియు కాపిరా సిల్క్ చీరలు, మధ్యప్రదేశ్ నుండి ప్రసిద్ధ చందేరి %0% మహేశ్వరి సిల్క్ చీరలు, పశ్చిమ బెంగాల్ వారి బలూచారి, జమదాని , టాంగైల్, ధకాయ్ సిల్క్ వస్త్రాలు , లినెన్ కాంతా వర్క్ స్టిచ్ చీరలు ఈ విధమైన దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తయారీదారులు నుండి నేరుగా తెచ్చిన వి ఈ ప్రదర్శనలో లభిస్తాయి. ఈ ఎక్స్‌పోలో చీరలు, దుపట్టాలు, వివిధ డిజైన్స్ సల్వార్ మెటీరియల్స్ మరియు నమూనాలు కలవు. వీటిలో బీహార్ టస్సార్, మట్కా భాగల్పూర్ సిల్క్, గుజరాత్ వారి సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ, పటోలా, తమిళనాడు నుండి కంజీవరం పట్టు చీరలు తోపాటు, జమ్మూ %0% తావి నుండి వచ్చిన ఎంబ్రాయిడరీ సిల్క్ %0% తాబీ సిల్క్ చీరలు అందుబాటులో కలవు. అంతేకాక ఉత్తరప్రదేశ్ వారి బనారస్ పట్టు చీరలు, జమదాని, సిఫాన్ చీరలు, లక్నో చికన్ వర్క్ చీరలు, ఇంకనూ రాజస్థాన్ నుండి తెచ్చిన బంధిని, బందేజ్, హ్యాండ్ బ్లాక్ ప్రింట్లు ఈ ప్రదర్శనలో పొందవచ్చును. ఈ ప్రదర్శన గ్రీన్ పార్క్ హోటల్, వాల్తేరు మెయిన్ రోడ్, వైజాగ్ వద్ద జూలై 17 నుంచి 21వ తేదీ వరకు ఉ.గం.11 నుండి రాత్రి 9 గంటలు వరకు నిర్వహిస్తున్నారు. ప్రవేశం ఉచితం. అన్ని రకాల డెబిట్ & క్రెడిట్ కార్డులు స్వీకరిస్తారు.

## విజ్ఞాన మండలి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా తొలి ఏకాదశి పూజలు



గాజువాక, జూలై, 17,ప్రభాతవార్త
జీవీఎంసీ 61వ వార్డు పరిధి మల్కాపురం యాదవ వీధిలో విజ్ఞాన మండలి యాదవ సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుని ఆలయంలో తొలి ఏకాదశి పూజలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తరువాత ఆలయంలో అత్యంత వైభవంగా భక్తులు విష్ణు పారాయణం గావించారు. భక్తులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ప్రతి నిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త,వైకాపా సీనియర్ నాయకులు చల్లి సూకరాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు,సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుపై ఆరోపణలు సరికాదు

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వ్యాఖ్యలను ఖండించిన జికేవీధి వైకాపా నాయకులు



గూడెం కొత్తవీధి, జూలై, 17, ప్రభాతవార్త
ప్రస్తుత పాడేరు వైకాపా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు పై మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అనుచిత ఆరోపణలు చేయడం సరికాదని జీకేవీధి వైకాపా నాయకులు అన్నారు. గిడ్డి ఈశ్వరి ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వార్డెన్ల ద్వారా గంజాయి వినియోగం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పత్రికా ప్రకటన చేయడం సమంజసం కాదన్నారు. కాసులకు కక్కుర్తి పడే నాయకత్వ లక్షణాలు తమ నాయకుడికి లేదని ఆయన వ్యవహార శైలి మండలంలో సర్వే ప్రజలు పాడేరు నియోజకవర్గంలో పట్టం కట్టారని గుర్తు చేశారు. ఓటమిని భరించలేక ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వారి వ్యక్తిత్వం ఏంటో ప్రజలకు బాగా తెలుసన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పై వ్యాఖ్యలు మానుకోవాలని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు.

## ఆర్టీసి విశ్రాంతి కార్మికులను వృద్ధాప్య పింఛన్‌కు అర్హులుగా గుర్తించండి

### -తెదేపా రాష్ట్ర అధ్యక్షుడుని కోరిన విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగులు



గాజువాక, జూలై, 17,ప్రభాతవార్త
రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఏపీఎస్ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఏపీ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యుడు పల్లా శ్రీనివాసరావును కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. విశ్రాంత కార్మికులకు కనీస పెన్షన్ 2014 నుంచి నేటి వరకు వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నారని దీనివల్ల ప్రతినెల ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. నాటి నుంచి ఈ విషయమై పలు దఫాలుగా ప్రభుత్వంతో చర్చించినా న్యాయం జరగలేదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వివికె.రాయ్,ప్రధాన కార్యదర్శి కెఆర్.అంజనేయులు, కెవిఆర్కె ప్రసాద్ ఉన్నారు.

## విలేకరులపై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

చింతూరు, జూలై, 17, ప్రభాతవార్త
విలేకరుల సమావేశంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, సరైన పద్ధతి కాదని టిడిపి మాజీ అధ్యక్షుడు జాంగిర్ అన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా ప్రతినిధులను హేళ నగా మాట్లాడటం విజయసాయి రెడ్డి కి తగదని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసినారు.

## శ్రీ విజయరామస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు



గాజువాక, జూలై, 17,ప్రభాతవార్త
మొదటి ఏకాదశి పర్వదిన సందర్భంగా జీవీఎంసీ 69 వ వార్డు పరిధిలో గల తుంగలం గ్రామంలో శ్రీ విజయరామస్వామి వారి ఆలయంలో బుధవారం ఉదయం ఐదు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు జరపడం జరిగింది. పంచామృత అభిషేకం వివిధ రకాల అభిషేకాలతో స్వామివారికి అభిషేకాలు జరిపించారు. ఈ కార్యక్రమంలో 69వ వార్డ్ కార్పొరేటర్ కాకిగోవింద్ రెడ్డి దంపతులతో మొదటి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు గ్రామస్తులు నామాలు, కొల్లు కుంచారావు, దూడపాపారావు, ఏ శ్రీనివాసచారి, గిద్దర అప్పారావు, పి గణేష్, పి శ్రీను, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



నర్సీపట్నం జూలై, 17,, ప్రభాతవార్త
నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి.గీతాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మోహరం అయినా నర్సీపట్నంలో ప్రైవేట్ కళాశాలలు తెరిచివుండటంతో ఎస్ఎఫ్ ఐ నాయకులు అక్కడకు వెళ్లారు. అయితే ఏ ప్రభుత్వమైనా మమ్మల్ని ఏం చేయలేదని దగ్గరికి ఈ ప్రైవేట్ కళాశాలలు మాట్లాడుతున్నాయన్నారు. శ్రీసాయి కళాశాల యాజమాన్యం దౌర్జన్యం చేయడంపై నర్సీపట్నం ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతం, ఎస్ఎఫ్ఐ డివిజన్ సభ్యులు జస్వర్, రాయుడు, మను, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక లారీలు పట్టివేత



నర్సీపట్నం జూలై, 17,, ప్రభాతవార్త
రాజమండ్రి నుంచి నర్సీపట్నం ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్, మరో 12 టైర్ల లారీని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్.ఇ.బి.) అధికారులు బుధవారం పట్టుకున్నారు. ఈ లారీ లను సీజ్ చేసి నర్సీపట్నం ఎస్ఇబి స్టేషన్ కు తరలించారు. 12 టైర్ల లారీకి 50 వేల రూపాయలు, 10 టైర్ ల టిప్పర్ కు 25 వేల చొప్పున అపరాధ రుసుం విధించామని ఎస్ఐ సీఐ సురేష్ కుమార్ తెలిపారు. కొద్దిరోజుల క్రితం మూడు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను నర్సీపట్నం తరలిస్తుండగా వాటిని కూడా ఎస్ఇబి అధికారులు పట్టుకోవడం జరిగింది. ఒక్కో ట్రాక్టరు పదివేల రూపాయలు అపరాధ రుసుం విధించారు.

## తుంగమడుగుల పంచాయతీలో కూటమినేతల పర్యటన



అడ్డతీగల, జూలై, 17, ప్రభాతవార్త
అడ్డతీగల మండలం తుంగమడుగులపంచాయతీ లోతెలుగుదేశం ,జనసేన పార్టీ కూటమి మండల నాయకులు పర్యటించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై ప్రజలను ఆరా తీశారు. గ్రామస్తుల వివరించిన సమస్యలను ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీను, చెదల రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్నం అప్పాయ రెడ్డి ,బూత్ ఇంచార్జ్ సారపు రాజబాబు మడకం పోతురాజు, బీరబోయిన జోగారావు, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పాదురు సాయి, కట్టా ప్రసాద్, వెంకటేష్ బాబి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుపై న్యాయవిచారణ చేయాలి




జగదాంబ, జూలై 17, ప్రభాతవార్త

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజెక్టు మీద న్యాయవిచారణ చేయాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. విశాఖపట్నం డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు 40 ఏళ్ళ క్రితం సిఎం అంజయ్య హయాంలో శంఖు స్థాపన జరిగిందన్నారు. కాగా 2004 నుంచి పనులు వేగ వంతం అయ్యాయని గుర్తుచేసారు. అప్పటి సిఎం వైఎస్ఆర్ హయాంలో పోలవరం కుడి, ఎడమ కాలువ నిర్మాణంలో ఎన్నికోట్లు ఖర్చు చేశారు. రోశయ్య హయాంలో ఖర్చు చేయలదన్నారు. తర్వాత సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఎవరికీ కాంట్రాక్టులు ఇచ్చారుని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు హయాంలో 2014 నుంచి 2019 వరకు ఎంత ఖర్చు చేశారు. తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టు మీద విచారణ చేపట్టారు. పలవరం ప్రాజెక్టు మీద ఇప్పటి వరకు ఎంత ఖర్చుచేసారని ప్రశ్నించారు.న పోలవరం మీత కూడా న్యాయవిచారణ చేయలని కోరారు. ఇప్పటి వరకు సుమారుగా రూ.40 వేల కోట్లుఖర్చుచేసి ఉంటరని, ఇష్టఇకే నిర్మాణం పూర్తయి ఉండాలన్నారు. గత నలుగురు సిఎంల హయాంలో ఎంత ఖర్చు చేసారన్నది వెల్లడించాలని డిమాండ్ చేసారు విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఎంతో మంది ప్రాణ త్యాగఫలితమే అన్నారు. కాంగ్రెస్‌పార్టీ మాత్రమే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేల మంచి నిర్ణయంతో ఉంద న్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ఆయన స్పష్టం చేసారు. ప్రధానమోడీ కూడా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయలేరన్నారు. ఈ విషయంలో తాము ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ నేత రాహుల్‌గాంధీతో చర్చించానన్నారు.

# రాంబిల్లి కెమికల్ పరిశ్రమలో ప్రమాదం ..ఒకరు మృతి

ఎలమంచిలి, జూలై 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి ఎస్ ఈ జెడ్ లోని ఓ కెమికల్ పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో ఒక కార్మికుడు మృతి చెందాడు. పరిశ్రమలో ఉదయం 8.30గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మాత్రమే మృతి చెందడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది. సెజ్‌లోని వసంత కెమికల్స్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరా తీశారు. వసంత కెమికల్ ప్రొడక్షన్ బ్లాక్ సిక్స్ లో కెమికల్స్ లో రియాక్టర్ కు చెందిన సేఫ్టీ రిలీఫ్ వాల్ వైఫల్యం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే పెద్ద ఎత్తున పరిశ్రమ నుంచి పంటలు వ్యాపించడంతో సమీపంలోనే కార్మికులు పరుగులు తీశారు.ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని హుటాహుటిన అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఒడిస్సాకు చెందిన 43ఏళ్ల ప్రదీప్ గౌడ్ తీవ్ర గాయాదల పాలై అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు ప్రమాదం జరిగిన పరిశ్రమ ఘటన స్థలాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సందర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద సంఘటనపై పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. భద్రతకు ప్రాధాన్యమిచ్చి విధివిధానాలు పాటించాలని యాజ మాన్యాన్ని హెచ్చరించారు పరిశ్రమలో భద్రభద్రతా చర్యలు పక్కాగా చేపట్టాలన్నారు. మృతుని కుటుంబానికి 35 లక్షల రూపాయలు ఎక్స్గేషియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఘటనా స్థలాన్ని టిడిపి నియోజక వర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు సందర్శించి పరిశీలించారు పరిశ్రమలో జరిగిన ప్రమాదంపై తమ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడంతో ఘటనా స్థలాన్ని సందర్శించి బాధితులను ఓదార్చడం జరి గిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ప్రమాదం జరిగిన పరిశ్రమ ఆస్థలాన్ని డీఎస్పీ సత్యనారాయణ ఆర్డీవో చిన్నికృష్ణ రెవెన్యూపోలీసు అధికారుల బృందం పరిశీలన చేశారు. ప్రమాదానికి గల కారణాలపైపర్యవేక్షణ చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన బాధితుని మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో భద్రపరచడం జరిగిందని బంధువులకు సమాచారం ఇవ్వడం జరిగిందని అనంతరం పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించడం జరుగుతుందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.

# రాంబిల్లి సెజ్‌లో జరిగిన ప్రమాదంపై ఎంపి సీఎం రమేష్ దిగ్భ్రాంతి..

### -కార్మికుని మృతి పట్ల విచారం

అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

అచ్యుతాపురం రాంబిల్లి సెజ్‌లోగల వాసంత కెమికల్స్ ప్రొడక్షన్ బ్లాక్ 6లో ఘోర ప్రమాదం జరిగడం పట్ల అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపి సీఎం రమేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ ప్రకారం రియాక్టర్ పేలుడు రాప్చర్ డిక్, సేఫ్టీ రిలీఫ్ వాల్వ్ వైఫల్యం వల్ల జరిగిందని తెలుసో_ందన్నారు. దురదృష్టవశాత్తు ఒడిశాకు చెందిన 43ఏళ్ల ప్రదీప్ రౌత్ తీవ్ర గాయలపాలై అనకాపల్లి ఎన్టిఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం పట్ల విచారం వెలిబుచ్చారు. మృతి చెందిన కార్మికుని కుటుంబాన్ని అనిన విధాలా ఆదుకోవాలని వాసంత కెమికల్స్ యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈప్రమాదాలనికి గల కారణాలను గుర్తించడానికి సమగ్ర విచారణ చేయాలని రమేష్ అధికారులకు సూచించారు. భద్రతకు ప్రాధాన్యతనిచ్చి విధి విధానాలను పాటించాలని యాజమాన్యాన్నిహెచ్చరించారు. సిబ్బంది భద్రతకు కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని ఆదేశించారు. ప్రభుత్వ భద్రత శాఖ ఇన్స్పెక్టర్లు సంబంధిత అధికారులు ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు.

# అనకాపల్లి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన దీపిక

### -చుట్టాలను గౌరవిస్తూ చట్ట ప్రకారం పనిచేస్తా

అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీల్లో భాగంగా విజయనగరం జిల్లా నుంచి అనకాపల్లి జిల్లా_ ఎస్పీగా ఎం దీపిక బాధ్యతలు స్వీకరించారు దీపిక 2014 బ్యాచ్‌కి చెందిన ఐపీఎస్ అధికారిణి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జిల్లా ప్రజలకు పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చేలా పనిచేస్తానని అన్నారు. గంజాయి అక్రమ రవాణా ఆరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడంజరుగుతుందని మహిళలపై జరిగే నేరాల నిర్మూలన మహిళా సమస్యల పరిష్కా రానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. శాంతి భద్రతల పరిక్షణ నేర నియంత్రణ తదితర సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించి పట్ల వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుంటానని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సహకారం వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రదాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ఇందుకు పోలీస్ అధికారులు మీడియా సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్ అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ బి.అప్పారావు ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, గణేష్, కుమారస్వామి మన్మధరావు, సతీష్ నరసింహామూర్తి సంజీవరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ల రీడర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

### -ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక, జూలై 17, ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యుత మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ గాజువాక ప్రతినిదులు ఎమ్మెల్యే శ్రీనివాసరావును కలిసి పలుసమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముందుగా ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మీటర్ రీడింగ్‌తో పాటు, విద్యుత్ బిల్లులు వసూలు చేసే పనిని పీస్‌కు రూ. 3.60పైసలు కమిషన్ ఇచ్చేందుకు గత టీడీపీ ప్రభుత్వ హామీ ఇచ్చిందని అయితే 2019లో వైకాపా ప్రభుత్వం రావడంతో హామీ బుట్టదాఖలు అయ్యిందని దీనిని వెంటనే పునరుద్దరించాలని కోరారు స్పందించిన పల్లా తప్పకుండా సంబంధించిన మంత్రి శాఖకు అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రీడర్స్ ప్రతినిధులు డి.క్రాంతికుమార్ రామకృష్ణ ఈశ్వరరావు, గుప్తా, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గీతం ప్రవేశాలకు అనూహ్య స్పందన

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త



గీతమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహి స్తున్న వివిధ కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు బుధవారం సర్టిఫికేటల పరిశీలన అవగాహన తరగతులను నిర్వ హించారు. గీతంలో ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్ లా, ఆర్కిటెక్చర్, మెడికల్, పారా మెడికల్, ఫార్మశీ, నర్సింగ్ ఫిజియో థెరిఫి వంటి వృత్తి విద్యాకోర్సులతో పాటు బీఎస్సీ బిఎ, బికామ్ వంటి డిగ్రీ కోర్సులలో ప్రవే శాలలో పొందిన విద్యార్థులకు ఈ అవగా హన తరగతులను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి హజరైన విద్యా ర్థులను తల్లి దండ్రులను ఉద్దేసించి గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై గౌతమ్‌రావు ప్రసంగించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా గీతం కోర్సులను రూపకల్పన చేయడంతో పాటు నిపుణులైన బోధనే సిబ్బందిని నియమించామని తెలిపారు. ఇంటర్మీడియట్ తత్సమాన కోర్సులు పూర్తి చేసిన వారికి బిఎస్సీ బయోటెక్నాలజీ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్టాటిస్టిక్స్ బిసిఎ ఫిజియోథెరపి బిఫార్మశీతో పాటు బిఎ ఎల్ఎల్ బి, బిబిఎ, బిఎ లోఎకనామిక్స్, హిస్టరి, ఇంగ్లీషు, పొలిటికల్ సైన్స్ సోషియాలజీ కోర్సులు మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపిక, గీతంలోని వివిధ సదుపాయాలను విభాగాధిపతులు సీనియర్ ప్రొఫెసర్లు వివరించారు.

# కూటమి ప్రభుత్వంలో 30 రోజుల్లో అద్భుతమైన నిర్ణయాలు : మాజీ ఎమ్మెల్సీ బుద్ధ

అనకాపల్లి, జూలై 17, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో 30రోజుల్లో అద్భుతమైన నిర్ణయాలు చేశారని మాజీ ఎమ్మెల్సీ టీడీపీ సీనియర్ నాయకులు బుద్ద నాగజగదీష్ అన్నారు. 5సం.లో జగన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో చేయలేని ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయలేని పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోనే అద్భుత మైన పనులను చేసిందన్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించి ప్రజల నమ్మకాన్ని రుజువు చేశారని మాజీ శాసన సభ్యులు బుద్ద నాగజగదీష్ బుధవారం పార్లమెంటు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధానమైన ఐదు డిమాండ్లను మోగా డీఎస్సీ, వృద్దాప్యపెన్షన్లు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట అన్నా క్యాంటీన్లు ఉచిత ఇసుక కార్యక్రమాలను అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని దీనికి పూర్తి సహాయ సహకారాలు పవన్‌కళ్యాణ్ మోదీ ప్రభుత్వం అందిస్తున్నారని నాగజగదీష్ అన్నారు. అమరావతి రాజధాని విధ్వంసంపై తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి, విద్యుత్ ప్రాజెక్టులను నాశనం చేసి ప్రజలపై భారాలు మోపి, అన్నా క్యాంటీన్లు ప్రారంభించి బడుగు బలహీన వర్గాల వారికి ఆకలి తీర్చే కార్యక్రమాన్ని నెరవేర్చుతున్నారని నాగజగదీష్ అన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

### గంజాయి నియంత్రణ,నక్సల్స్ ప్రాబల్యంప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
### నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు
### విశాఖపట్నం రేంజ్ డీఐజీ గా గోపీనాథ్ జెట్టి బాధ్యతలు స్వీకరణ



విశాఖ క్రైమ్, జూలై, 17,, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ స్టేషన్ స్థాయిలో అందరికీ న్యాయం జరిగేలా చేయటమే తన ప్రథమ కర్తవ్యం అని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. రాష్ట్రం లో జరిగిన ఐపీఎస్ ల బదిలీల్లో భాగంగా ఆయన రేంజ్ పోలీస్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మీడియా తో రేంజ్ డీఐజీ మాట్లాడుతూ తన పరిధిలోని ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తమ శాఖ లోని అన్నివిభాగాలలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేర నియంత్రణకు , శాంతి భద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకుంటానన్నారు. , ప్రాథమిక పోలీసింగ్ అమలు జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా నక్సల్స్ ప్రాబల్యం కలిగి ఉన్నాప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ముఖ్యముగా గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించి తగు చర్యలు చేపడతామని, తాను అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్తలు ప్రచురించే ముందు తనను లేదా జిల్లా ఎస్పీలను సంప్రదించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని ఆయన మీడియాను కోరారు.. అదే విధంగా నక్సల్స్ ప్రాబల్యం కలిగి ఉన్నాప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ముఖ్యముగా గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించి తగు చర్యలు చేపడతామని, తాను అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, వార్తలు ప్రచురించే ముందు తనను లేదా జిల్లా ఎస్పీలను సంప్రదించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని ఆయన మీడియాను కోరారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఐజీ ని రేంజ్ పరిధిలోని, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఐజీ ని రేంజ్ పరిధిలోని, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**విశాఖపట్నం రేంజ్ పై పూర్తి అవగాహన ఉంది :**

చింతపల్లి సబ్ డివిజన్ ఏఎస్పీ గా విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేసిన అనుభవం వలన, విశాఖపట్నం రేంజ్ పై ఆయనకు పూర్తి అవగాహన ఉందని మీడియాకు తెలిపారు.2008 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన గోపీనాథ్ జట్టి 2010 జనవరి నుండి 2010 సెప్టెంబర్ వరకు విశాఖపట్నం రురల్ జిల్లాలో శిక్షణ అనంతరం 2010 అక్టోబరు నుండి 2011 మార్చి వరకు గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గాను, 2011 ఏప్రిల్ నుండి 2013 ఏప్రిల్ వరకు ఏఎస్పీ చింతపల్లి గాను, 2013 నుంచి 2014 సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, గుంటూరు గాను, 2014 నుంచి 2016 వరకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తిరుపతి గాను, 2016 నుండి 2017 వరకు 6వ బెటాలియన్ కమాండెంట్ గాను , 2017 నుండి 2018 సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కర్నూలు గాను, 2019 నుండి 2022 వరకు టిటిడి చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గాను, ఏప్రిల్, 2022 నుండి గ్రే హౌండ్స్ డీఐజీ గాను పని చేసారు .

# విశాఖలో రెచ్చిపోయిన మరో ప్రేమోన్మాది

### కత్తితో దాడి, యువతి తల్లికి తీవ్రగాయాలు
### అనకాపల్లి తరహాలోనే జైలు నుంచి వచ్చి రెచ్చిపోయిన వైనం
### నిందితుడి వేటకై పోలీసుల గాలింపు చర్యలు




విశాఖ క్రైమ్, జూలై, 17,, ప్రభాతవార్త

విశాఖలో మరో ప్రేమోన్మాది..రెచ్చిపోయాడు. అనకాపల్లి రాంబిల్లిలో ప్రేమ పేరుతో బాలికను చిత్రవధ చేసి హత్య చేసి తాను కూడా బలవన్మరణానికి పాల్పడిన ఘటన మరువక ముందే ఉమ్మడి జిల్లాలో మరో ఘటన చోటుచేసుకొంది విశాఖలోని న్యూపోర్ట్ పరిధిలో ఓ ప్రేమోన్మాది రెచ్చిపోయి కత్తిదూశాడ. విశాఖ న్యూ పోర్టు పరిధిలోని వుడా కాలనీ సమీపంలో ఉంటున్న శ్యామల అనే యువతిని మదనాడ సిద్ది వినాయక (20) అనే యువకుడు గత కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. దీంతో పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు సిద్దు ఇటీవల జైలు నుంచి బయటకు వచ్చిన యువతి కుటుంబంపై కక్షగట్టాడు. మంగళవారం రాత్రి యువతిని హత్య చేసేందుకు కత్తితో దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో యువతి తల్లిపై అడ్డుకోవడంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. యువతి గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడు కోసం గాలిస్తున్నారు.ఇదిలా ఉండగా తప్పించుకొని తిరుగుతున్న ప్రేమోన్మాది మదనాడ సిద్ది వినాయక ఆచూకి ఎవరికైనా తెలిస్తే న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ సిఐ 9440904309, విశాఖ సిటీ కంట్రోల్ రూమ్ 08912565454.నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు ..

# ఎస్ఇజెడ్‌లో ప్రమాదం జరగడం దురదృష్టకరం

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు
### సహాయక చర్యలు వేగవంతం చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు
### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, జూలై, 17, ప్రభాతవార్త

అచ్యుతాపురం ఎస్ ఇ జెడ్ లో వసంత కెమికల్స్ కంపెనీ బ్లాక్ -6 లో ఈరోజు ఉదయం 8-15 గంటలకు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పేర్కొన్నారు. ఈరోజు ఉదయం వసంత కెమికల్స్ కంపెనీలో హలార్ కోటెడ్ ఆటో క్లేవ్ రియాక్టర్ పేలుడు వల్ల ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ సంఘటనలో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డారని వారిని వైద్యం కోసం జిల్లా ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించి , వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారన్నారు. మృతి చెందిన కార్మికుడు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రదీప్ రౌత్ (44)గా గుర్తించారని తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన ప్రదీప్ రౌత్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కంపెనీ యాజమాన్యం 35 లక్షల రూపాయలను ఎక్స్ గ్రేషియా చెల్లించేందుకు అంగీకరించినట్లుగా కలెక్టర్ తెలిపారు. దీనితోపాటు ఈఎస్ఐ బెనిఫిట్స్ ను కూడా కుటుంబ సభ్యులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి భార్య , ఇద్దరు పిల్లలు ఒరిస్సా నుంచి అనకాపల్లి బయలుదేరి వస్తున్నారని, తదుపరి చర్యలకై జిల్లా యంత్రాంగం తగుచర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల రెవెన్యూ అధికారి, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కార్మిక, పరిశ్రమల, ఏపీఐఐసీ శాఖల అధికారులు, సిబ్బందితో సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లుగా కలెక్టర్ తెలిపారు. ఇతర కార్మికులకు ఎవరికి ఎటువంటి గాయాలు కలగలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అసిస్టెంట్ డెవలప్మెంట్ కమిషనర్ ఫర్ వి ఎస్ ఈ జెడ్, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్, ఏపిఐఐసీ జోనల్ మేనేజర్, ఏ పి పి సి బి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదికను 7 రోజులలోపు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు.

# మలేరియా రహిత జిల్లాగా మార్చాలి

### పాడేరు జిల్లా ఆసుపత్రి విజిట్ లో రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు.

పాడేరు, జూలై, 17, ప్రభాతవార్త



మలేరియా రహిత జిల్లా గా మార్చాలని సి.పి ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు కోరారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో వి.శ్రీనివాస రావు తో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోక నాదం, జిల్లా కార్యదర్శి పి అప్పల నరస, జిల్లా నాయకులు కె. సురేంద్ర, అనంత గిరి %ఓజ్ూఎ% డి. గంగా రాజు తో కలిసి పర్యటన చేశారు.రోగులను అడిగి మందులు సరఫరా, ఆసుపత్రి లో సౌకర్యం,వైద్యం అందుతున్న తీరు గూర్చి అడిగి తెలుసుకున్నారు. మలేరియా రోగులను పరామర్శించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ మలేరియా రహిత జిల్లా గా మార్చే అవకాశం ఉన్న ప్రభుత్వం సమర్థవంతంగా కృషి చేయడం లేదని అన్నారు. హై రిస్కు గ్రామాలుగా గుర్తించ గ్రామాల్లో మలేరియా మందులు సరిగా పిచికారి చేయాక పోవడం వల్ల మలేరియా పెరిగిందని అన్నారు. దోమతెరలు వినియోగం తో పాటు పారిశుధ్యం పనులు సక్రమంగా చేసి ఉంటే మలేరియా నివారణకు అవకాశంగా ఉండేదని తెలిపారు. జర్వ బాధితులకు ప్రత్యేక గా రక్త పరీక్షలు నిర్వహించాలని, మెడికల్ క్యాంపు నిర్వహణతో మలేరియా నివారణకు అవకాశం ఉందని అన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాల ను తక్షణమే ప్రారంభించాలని, గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నీ చంద్రబాబు నాయుడి ప్రభుత్వం అవలభించ రాదని అన్నారు. ఆసుపత్రి లో రోగులకు విల్ చైర్ కూడా ప్రభుత్వం అందించకుండా ఇబ్బంది పెట్టడం తగదని అన్నారు.

# విశాఖ డిసిపి-2గా బాధ్యతలు స్వీకరించిన తుహిన్ సిన్హా



విశాఖ క్రైమ్, జూలై, 17,, ప్రభాతవార్త

విశాఖ నగర శాంతిభద్రతల డీసీపీ-2 గా తుహిన్ సిన్హా బుదవారం జోన్-2 డిసిపి-2(ఎల్ అండ్ ఓ) కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 2017 ఐ.పి.ఎస్ బ్యాచ్ కు చెందిన తుహిన్ సిన్హా అల్లూరి సీతరామరాజు జిల్లా ఎస్.పి గా బాధ్యతలను నిర్వర్తించి, నగరానికి డిసిపి-2గా బదిలీ పై వచ్చారు. గతంలో ఆయన నగరంలో జి-20, మిలాన్, ప్రధాన మంత్రి పర్యటన, గంగవరం వంటి పలు ముఖ్య బందోబస్తులకు విచ్చేసి, సమర్థవంతముగా విధులు నిరవహించారు.

# అంగన్వాడీలో గుడ్లు మార్కెట్లో బహిరంగ విక్రయంపై కలెక్టర్ సీరియస్

### ప్రాథమిక విచారణ చేపట్టిన సిడిపిఓ లక్ష్మీదేవి



గూడెం కొత్తవీధి, జూలై, 17, ప్రభాతవార్త

మండలంలో దారకొండ పంచాయితీ కుమ్మరి తోట గ్రామంలో అంగన్వాడీలో గుడ్లు పాలు బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారని పలు మాధ్యమలో వీడియో వైరల్ కావడంతో అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సీరియస్ అయ్యారు. తక్షణమే శిశు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.దీంతో జీకేవీది మండల శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి తమ బృందంతో హుటా హుటిన కుమ్మరితోట గ్రామానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. గురువారం జీకేవీది ఎంపీడీవో తో పూర్తిస్థాయి విచారణ చేపట్టి అల్లూరి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామన్నారు. ప్రభుత్వం గర్భిణీలు పిల్లల కోసం అందిస్తున్నటువంటి పోషకాహారంలో ఎటువంటి లోపాలు అక్రమాలు జరిగిన సహించబోమని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, ఎంపీటీసీ మాడి రామన్న, బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, అంగన్వాడి సూపర్వైజర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీసాయి (ఎన్టీఆర్) కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు డిమాండ్.



నర్సీపట్నం జూలై, 17,, ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీసాయి(ఎన్టీఆర్) కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు డిమాండ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు దినం అయినప్పటికీ నర్సీపట్నంలో శ్రీసాయి (ఎన్టీఆర్) కళాశాల, ఇతర ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మోహరం సెలవు రోజున తరగతులు నిర్వహించారన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కళాశాల యాజమాన్యం సెలవు రోజున తరగతులు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించగా కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది దౌర్జన్యంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మెడ పట్టి నెట్టి దుర్భాషలాడి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నర్సీపట్నంలో ప్రైవేటు కళాశాలల పై ఉన్నత విద్యాశాఖ అదికారులు పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సంఘటన పై జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు, కలెక్టర్,బాలల హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని ఆయన వెల్లడించారు.

# నర్సీపట్నంలో సత్యవ్రతములు



నర్సీపట్నం జూలై, 17,, ప్రభాతవార్త

ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఉత్తర వాహిని నది తీరంలో వేంచేసి ఉన్న శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి ఆలయంలో బుధవారం సత్య వ్రతములు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెరవెల్లి రామం ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్య వ్రతముల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో దంపతులు, భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి ప్రతిమ, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.


# జీవీఎంసీలో ఘనంగా కనకదుర్గమ్మ జాతర

విశాఖపట్నం, జూలై, 17, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గమ్మ వారి వార్షిక మహొత్సవం జీవీఎంసీ ఉద్యోగులు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి భజనలు, కోలాటం, గరిక , డ్రమ్స్ తో ఆకర్షణయంగా అమ్మవారి మహొత్సవం కొనసాగింది. ఈ మహొత్సవ కార్యక్రమంలో కనక దుర్గ అమ్మవారిని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఓమ్మి సురేష్ , ఎం. వి. జగన్నాధ రావు, కే. పోలరాజు, ఎం. పోలారావు, జి. ప్రసన్న, కే. భాస్కర్, సంపత్ మధు . జీవీఎంసీ ఉద్యోగులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు.

### యనమల రామకృష్ణను కలసిన
# యాదవ సంఘం ప్రజాప్రతినిధులు



నక్కపల్లి, జూలై, 17, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి, మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడును నక్కపల్లి ప్రాంతానికి చెందిన యాదవ్ సంఘం ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో మాజీ జడ్పిటిసి కుర్రందాసు నూకరాజు, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ ,మాజీ సర్పంచులు గింజల లక్ష్మణరావు, గింజల లక్ష్మణరావు, దార్ల కృష్ణ, సర్పంచ్ అల్లు నరసింహమూర్తి, గింజల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీలో స్పెషల్ డిఎస్సీ నిర్వహించాలి

### ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్:
### బిజెపి వ్యతిరేక పోరాటాన్ని రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్లే బాధ్యత సిపిఎందే:
### జిల్లా విస్తృత సమావేశంలో పార్టీ శ్రేణులకు సూచన:

పాడేరు, జూలై, 17, ప్రభాతవార్త




ఏజెన్సీలో స్పెషల్ డిఎస్సీ నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కాఫీ హౌస్ లో బుధవారం నిర్వహించిన అల్లూరి జిల్లా సిపిఎం విస్తృత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రాజకీయ పరిస్థితులు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాల తీరు ఓట్ల గణాంకాల పై సమీక్షించి పార్టీ శ్రేణులకు విశదీకరించి భవిష్యత్తు కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు. సిపిఎం అధికారంలో ఉన్న రాష్ట్రంలోనూ ఇతర రాష్ట్రాల్లోనూ ఎన్నికల తీరుపై వివరించారు.

# ఎర్ర మట్టిదిబ్బల తవ్వకాలపై విచారణ కమిటీ

విశాఖపట్నం, జూలై 17, ప్రభాతవార్త

చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఎర్రమట్టి దిబ్బల ప్రాశస్త్యం దెబ్బ తినకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసు కుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులతో విచారణ కమిటీ నియమించినట్లు ప్రకటించారు. తవ్వకాలు జరుగుతున్న ఎర్రమట్టి దిబ్బలకు ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాని బుధవారం ఆయన సందర్శించారు. ఆరేడు నెలలుగా తవ్వ కాలు జరుగు తున్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాని బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని వెల్ల డించారు. భూమిపై పనులు చేయడానికి పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే సొసైటీ జరుపుతున్నా ఉన్నతా ధికారులు దృష్టికి తీసుకురాని బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. భూమిపై పనులు చేయడానికి పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే సొసైటీ జరుపుతున్న రాకుండానే సొసైటీ జరుపుతున్న తవ్వ కాలను నిలిపివేశామని వెల్లడించారు. సమీపంలో ఐఎన్ఎస్ కళింగ ఉన్నందున రక్షణ శాఖతో పాటు పర్యావరణ సిఆర్ జెడ్ వంట సంస్థల నుంచి అనుమతులు తీసుకోవాలని లే ఆవుట్ ప్లాన్ ఆప్రూవల్ సమయంలో ఉన్నతా దికారులు స్పష్టంగా చెప్పారన్నారు. భీమిలి కోఆపరేటివ్ ఎయిడెడ్ సొసైటీకి ఇచ్చిన 373 ఎకరాల్లో జియో హెరి టేజ్‌గా గుర్తించిన 91ఎకరాలను ప్రభుత్వం గతంలో వెనక్కి తీసుకుందని చెప్పారు. ప్రస్తుతం సొసైటీ చదును చేస్తున్న భూమి ఎర్రమట్టి దిబ్బలోనిదా, బఫర్‌జోన్ లోనిదా అనేది విచారణ కమిటీ తెలుస్తుందని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న తవ్వకాలపై ఆయనే అందర్నీ అలెర్ట్ చేశారన్నారు. ప్రభుత్వమే భూమిని కేటాయించినా సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ అనధికారికంగా ప్రచారం జరుగుతున్న నేప ధ్యంలో అన్ని అను మతులు తీసుకునే వరకు పనులు ఆపే యాలని సొసైటీకి సూచించామని వివ రించారు. ప్రభుత్వం తమకు 373ఎకరాల భూమిని కేటా యిం చిందిని చెబు తున్న భీమిలి కోఆ పరేటివ్ ఎయిడెడ్ సొసైటీ సభ్యులతో రెవిన్యూ అధికారులతో స్థాని కులతోనూ గంటా మాట్లాడి వివరాలు తెలు సుకున్నారు. ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్‌బాబు, జన సేన నాయకులు పాల్గొన్నారు.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 22-07-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312

## గిరిజన ప్రాంతాల్లో వైద్యాధికారులు దృష్టి కరువు



**శృంగవరపుకోట, జూలై 17 ప్రభాత వార్త :** అసలే వర్షకాలం దీంతో ఎక్కడ చూసినా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఆసుపత్రుల బారిన పడుతున్నారు. ఇటు మైదాన ప్రాంతాలతో పాటు అటు గిరిజన ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గిరిజన గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సకాలంలో వైద్య చికిత్సలు అందక వ్యాధుల బారిన పడుతున్నట్లు సమాచారం. మండలంలోని పక్కా కొండ ప్రాంతంలో దారపర్తి గిరిజన పంచాయతీ ఉంది. ఈ గిరిజన పంచాయతీ పరిధిలో సుమారు ఏడు గ్రామాలు ఉన్నాయి. అదేవిధంగా మూలబొడ్డవర పంచాయతీ పరిధిలో కొండ ప్రాంతంలో నాలుగు గిరిజన గ్రామాలు ఉన్నాయి. మొత్తం పదకొండు గిరిజన గ్రామాలు పక్కా కొండ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఇక గిరిజన గ్రామాల ప్రజలకు పిహెచ్‌సి వైద్యాధికారులు ముందుగా అవగాహన కల్పించకపోవడం అదేవిధంగా గిరిజన గ్రామాల్లో ఇప్పటి వరకు మెడికల్ క్యాంపులు నిర్వహించకపోవడం అలాగే వైద్యాధికారులు కొండ ప్రాంతాల్లోకి ఎందుకు రావడం లేదో గిరిజన ప్రజలకు సరైన వైద్య సేవలు అందుతున్నాయో లేదో ఎందుకు తెలుసుకోలేదోనని కేవలం సిబ్బందిని పంపించి వైద్య చికిత్సలు అందించడం ఎంతవరకు సమంజసమనే విమర్శలు గిరిజన ప్రజల నుంచి గట్టిగానే వినవస్తున్నాయి. ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధులకు గిరిజనులు గురైనట్లు విశ్వసనీయ సమాచారం. కొండ ప్రాంతాల్లో గిరిజనులు సరైన వైద్యం కోసం కొండ ప్రాంతం నుంచి డోలి మోతతో కాలినడకన రోగులను కిందకు తీసుకొచ్చి ఎస్.కోట ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా కొండ ప్రాంతాల్లో ఉన్న దారపర్తి, మూలబొడ్డవర గిరిజన పంచాయతీకు సంబందించి గిరిజనులకు ఎటువంటి వైద్య సేవలు సక్రమంగా అందలేదనే ఆరోపణలు గిరిజన ప్రజల నుంచి వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబందిత వైద్యాధికారులు స్పందించి గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సరైన వైద్య చికిత్సలు అందించాలని పలువురు గిరిజనులు కోరుతున్నారు.

## ప్రజలకు అండగా ఉంటాను : ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



**కురుపాం, జూలై 17 ప్రభాత వార్త :** అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు అండగా ఉంటానని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం, తురకనాయుడువలస గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే జగదీశ్వరికి ప్రజలు స్వాగతం పలుకుతూ ఘనంగా ఊరేగింపు కార్యక్రమం అట్టహాసంగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి ఏ గ్రామంలో జరగలేదని మన ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఎంపిపి బొంగు సురేష్, కురుపాం నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు గురాన శ్రీరామమూర్తినాయుడు, క్లస్టర్ 6 జోగి భుజంగరావు, గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు మరడ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పోతల నాగమణి, మాజీ సర్పంచ్ మరడ గౌరిశ్వరి, టీడీపీ సీనియర్ నాయకురాలు మరడ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ ఎద్దు పకీరు, మాజీ ఉప సర్పంచ్ గుంటుబోను తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సరెండరైన నిందితుడు హరిబాబు



**బలిజిపేట, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని గళావల్లి గ్రామానికి చెందిన గంట సావిత్రమ్మ ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు పొలానికి వెళ్ళి తిరిగి రాలేదు. దీంతో ఆమె మేనల్లుడు హేమసుందర్ 13వ తేదీ సాయంత్రం బలిజిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ఈ నెల 15వ తేదీన స్థానిక ఎస్.ఐ పాపారావు, సిబ్బందితో పాటు గ్రామంలో ప్రజలు కొంతమంది వెతకగా గ్రామానికి ఆనుకుని ఉన్న రామన్న చెరువు సమీపంలో సావిత్రమ్మ మృతదేహం కనిపించింది. వెంటనే స్థానిక ఎస్.ఐ పై అధికారులకు తెలియజేశారు. దీంతో మన్యం సి.ఐ రవికుమార్ క్లూస్ టీం, డాగ్స్‌స్క్వాడ్‌తో వచ్చి నేర స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టంకి తరలించగా స్థానిక ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సంజీవనాయుడు పోస్టుమార్టం చేశారు. పోస్టుమార్టం వివరాలు ప్రకారం ఇది హత్య చేసినట్లు ధృవీకరించి బలిజిపేట పోలీసు వారికి ధృవపత్రాన్ని అందజేశారు. దీంతో పోలీసులు గాలించగా బుధవారం గళవల్లి గ్రామ వీఆర్ఓ రమా శంకర్ ముందు నిందితుడు గంట హరిబాబు లొంగిపోయాడు. ఈ మేరకు ఆయన ఎస్.ఐ పోన్ చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిధులు దుర్వినియోగంపై విచారణకు డిమాండ్



**గరుగుబిల్లి, జూలై 17 ప్రభాతవార్త :** గరుగుబిల్లి ఎంపిడివో జి.పైడితల్లిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని నాగూరు ఎంపిటిసి ద్వారపురెడ్డి సత్యనారాయణ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని కోరారు. బుధవారం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపిడివో పైడితల్లి నిధులు దుర్వినియోగం చేసిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. బోరు సామాగ్రి కొనుగోలు విషయంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఎంపి నిధులతో కొనుగోలు చేసి ఎల్ఈడీ దీపలు పక్కదారి పట్టాయని వివరించారు. కురుపాంలో విధులు నిర్వహించిన సమయంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్లో కోట్లాది రూపాయలు అవకతవకలు జరిగాయని తెలిపారు. అలాగే రెండవ బోరు మెకానిక్‌ను ఏ ప్రాతిపదికన నియమించారని ఎద్దేవా చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ పైడితల్లి అక్రమాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్, జడ్పీ సీఈఓ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అవినీతికి పాల్పడితే ఎవరైనా వదిలి పెట్టేది లేదన్నారు.

## మండల కేంద్రాల్లో నిత్యావసర సరుకుల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు : జేసీ శోబిక

**పార్వతీపురం, జూలై 17 ప్రభాతవార్త :** జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో నిత్యావసర సరుకులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యావసర సరుకులు అయిన బియ్యం, కందిపప్పు ధరలు నియంత్రణకు జిల్లాలో ప్రత్యేక కౌంటర్లను పది రోజుల క్రితం పార్వతీపురం, సాలూరు, పాలకొండలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 17వ తేదీ నుంచి ఇతర మండల కేంద్రాల్లో ఏర్పాటు చేశామని చెప్పారు. వినియోగదారులకు స్థిరమైన ధరలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేక కౌంటర్లలో దేశవళి రకం రెడ్ గ్రామ్ పప్పు కిలో 160, అలాగే సోనామసూరి బియ్యం 48 రూపాయలకు స్పష్టంగా చూపే బ్యానర్‌లను ప్రదర్శించాలని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా ఏకాదశి పూజలు



**గరుగుబిల్లి, జూలై 17 ప్రభాతవార్త :** ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ కోదండరామస్వామి, వెంకటేశ్వర స్వాములకు విశేష పూజలు బుధవారం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి విశేష అభిషేకాలు, విశేష ఆరాధనలు నిర్వహించారు. అనంతరం కల్యాణం భక్తుల సమక్షంలో కనువిందుగా జరిగింది. ఈ కల్యాణ మహోత్సవం ప్రతీ సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా రావివలస గ్రామస్తులైన రంపా వెంకటరమణ దపంతులు, వారి బందుమిత్రులు, సమీప గ్రామాల, ఒడిశా రాష్ట్రం నుంచి కూడా భక్తులు విచ్చేసి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.

## మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి



**గరివిడి, జూలై 17 ప్రభాతవార్త :** ఆరు నెలల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని ఇలాంటి దురదృష్టకర సంఘటన పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భోగాపురం శ్రీదేవి కోరారు. బుధవారం గరివిడిలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో ఇటీవల ఆరేళ్ల బాలిక ఊయలలో ఉండగా అత్యాచారానికి పాల్పడిన సంఘటన దురదృష్టకరమని ఆమె ఖండించారు. కాగా సంస్థ రీజియన్ అధ్యక్షుడు మానాపురం హరీష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వై.వి రామ్మోహన్ రావు, ఆర్గనైజింగ్ అధ్యక్షుడు పోలిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు బి.పోలీస్, నియోజకవర్గ అధ్యక్షుడు బి.సూర్యనారాయణ తదితరులు మాట్లాడుతూ తీవ్ర నేరాలకు పాల్పడిన నిందితులకు త్వరితగతిన ఉరిశిక్ష అమలు జరిగితే ఇలాంటి సంఘటనలకు చోటుండదన్నారు. హత్యలు, అత్యాచారాలకు మద్యం, గంజాయి, నీలి చిత్రాల ప్రభావం అనేక కేసుల్లో రుజువైందని, అటువంటి వాటిని కూడా నియంత్రించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు.

## సరసమైన ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు



**పాచిపెంట, జూలై 17 ప్రభాతవార్త :** సామాన్య ప్రజలకు సరసమైన ధరలకే బియ్యం కందిపప్పు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం బుధవారం నుంచి అమలు అవుతుందని డిప్యూటీ తహశీల్దార్ రాజశేఖర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన పాచిపెంటలో హోల్‌సేల్ దుకాణాల్లో నాణ్యమైన కందిపప్పు కిలో 160 రూపాయలకు అదేవిధంగా కిలో నాణ్యమైన మంచి బియ్యం 49 రూపాయలకు దుకాణాల్లో లభ్యమైనట్లు ఆయన తెలిపారు. ఈ రోజు నుంచి బియ్యం కంది పప్పు సరమైన రేట్లు దుకాణంలో అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 18వ తేదీ నుంచి మండలంలో నాణ్యమైన సరుకులు దుకాణాన్ని రాష్ట్ర గిరిజన శాఖ, శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంద్యారాణి ప్రారంభిస్తారని డిప్యూటీ తహశీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు, అలజంగి సీతారాం పాల్గొన్నారు.

## వేపాడ మండల సమస్యలపై మంత్రికి ఫిర్యాదు



**వేపాడ, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపి ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌కు సామాజికి కార్యకర్త రిక్కి అప్పారావు వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. మండలంలో నిరుపేదలకు ఇచ్చిన డిపట్టా భూములు, చామలాపల్లి గ్రామంలో జిల్లా షెడ్యూల్ కులాలు సంక్షేమ సంఘం భూ అభివృద్ధి పథకం ద్వారా కొని ఇచ్చిన 24 ఎకరాలు భూమి స్థానిక నాయకులు రెవెన్యూ అధికారులు కలిపి తప్పుడు రికార్డులు సృష్టించి ఇతర జిల్లా వాసులకి బదలాయించడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీకెళ్ళిన ఏ విధమైన చర్యలు తీసుకోకుండా భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. అలాగే వేపాడ మండల కేంద్రంలో బల బక్కునాయుడుపేట వద్ద గల నిరుపేద కుటుంబాలకు నాణ్యమైన విద్యనందించేందుకు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుల బాలికలు, కేజీబీవీ బాలికల వసతి గృహాల్లోను, ఏపి ఆదర్శ పాఠశాల వసతి గృహం బాలికలకు సౌర విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి దరఖాస్తులో వివరించిన సమస్యలను తప్పనిసరిగా పరిష్కరించడానికి సంబందితశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా ఏకలవ్యుని జయంతి



**బాడంగి, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని ఎరుకులపాక గ్రామంలో ఏకలవ్యుని జయంతి వేడుక పాలవలస గౌరి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాసరావు విచ్చేసి ఏకలవ్య విగ్రహానికి పూలమాలవేసి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాభారతంలో మా ఎరుకుల జాతి మూలపురుషుడు అయినటువంటి ఏకలవ్యుని చరిత్ర ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలిగిందన్నారు. ఈ మహానుభావుని చూపించిన మార్గాల మాకు ఆదర్శంగా తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, రాష్ట్ర టీడీపీ ఎస్టీసెల్ జనరల్ సెక్రటరీ పాల్గొన్నారు.

## ఇఫ్టూ నేత దివంగత ఉమా ఆదర్శనీయుడు

### - సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.ప్రసాద్



**నెల్లిమర్ల, జూలై 17 ప్రభాతవార్త :** ఇఫ్టూ నాయకుడు, స్వర్గీయ ఉరిటి ఉమా మహేశ్వరరావు కార్మిక రంగానికి చేసిన సేవలు ఆదర్శనీయమని ఇఫ్టూ రాష్ట్ర అద్యక్షుడు పి.ప్రసాదు అన్నారు. ఉమామహేశ్వరరావు ఇటీవల మరణించిన దృష్ట్యా ఇఫ్టూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో స్థానిక యూనియన్‌కార్యాలయం ఆవరణలో బుధవారం సంతాప సభ జరిగింది. ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సభకు ప్రసాదు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సభలో ప్రసాదు మాట్లాడుతూ యాజమాన్యం వేసిన ఎరలకు లొంగకుండా చివరి క్షణం వరకు కార్మిక పక్షపాతిగా ఉమామహేశ్వరరావు కృషి చేశారన్నారు. కార్మికుల కోసం ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన చరిత్ర ఉమా మహేశ్వరరావుది అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లుతో పాటు ఇఫ్టూ నాయకులు కొండయ్య, యువి, గీత, ఎం.గోపాలం,పద్మక్క, కాళ్ల సన్యాసిరావు, సుంకర సన్యాసిరావు, తివనాని అప్పారావు, టిడిపి నాయకులు కడగల ఆనంద్‌కుమార్, లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సిపిఐ నాయకుడు సుంకర సన్యాసిరావు, దుర్గారావు, సిపిఎం నాయకుడు రామారావు, ఇఫ్టూ నాయకులు కాళ్ల అప్పలసూరి, బోని సత్యనారాయణ, నామాల తిరుపతిరావు పాల్గొన్నారు.

## ప్రతి గురువారం గ్రామ సందర్శన : ఎంపిడిఓ

**లక్కవరపుకోట, జూలై 17 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశంలో అనుసరించి గురువారం నుంచి మొదలు ప్రతి గురువారం గ్రామాల్లో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇన్‌చార్జి ఎంపిడిఓ జ్ఞానేశ్వరరావు తెలిపారు. దానికి సంబందించి ఇచ్చిన షెడ్యూల్‌ను మండల అధికారులకు, గ్రామ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజరు కావాలన్నారు.

## మంత్రి సంధ్యారాణిని కలిసిన ఏఎస్పీ సునీల్ సీరన్



**సాలూరు, జూలై 17 ప్రభాతవార్త :** మహిళా శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణిని ఏపిఎస్ పి.సునీల్ శీరన్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మంత్రి నివాసానికి చేరుకున్న ఏఎస్పీ సంద్యారాణికి పూల మొక్కను బహూకరించారు. అనంతరం పోలీస్‌శాఖ పరమైన విషయాలపై కొద్ది సేపు చర్చించుకున్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## అందరి సహకారం, సమన్వయంతో మెరుగైన సేవలు అందిస్తా



**విజయనగరం, జూలై 17 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం జిల్లా ఎస్పీగా వకుల్‌జిందాల్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీగా పని చేసేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, డిజిపికి కృతజ్ఞతలు తెలిపారు. తాను బాపట్ల జిల్లాలో ఎస్పీగా 27 నెలలు పనిచేసి, విజయనగరం జిల్లాకు బదిలీపై వచ్చానన్నారు. విజయనగరం జిల్లాకు ఆనుకుని ఏజెన్సీ ప్రాంత జిల్లాలు, ఒడిశా సరిహద్దు రాష్ట్రంగా ఉండటం వల్ల గంజాయి అక్రమ రవాణ జరగేందుకు ఆస్కారం ఉన్నందున, అక్రమ రవాణాకు పాల్పడుతున్న ప్రదాన వ్యక్తులను వారి మూలాలను గుర్తించి కఠిన చర్యలు చేపడతామన్నారు. త్వరలో గంజాయి అక్రమ రవాణ కేసులను సమీక్షించి అక్రమ రవాణాను నియంత్రిస్తామన్నారు. అదేవిధంగా మహిళల భద్రత, వారి రక్షణకు, పోలీసు సిబ్బంది సంక్షేమానికి, ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు, సైబరు నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తానని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలపై జరిగే నేరాలపై నమోదైన కేసులను త్వరితగతిన దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు చేపడతామన్నారు. అంతకుముందు ఎస్పీ వకుల్ జిందాల్ పట్టణంలోని శ్రీపైడితల్లిమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు జిల్లా ఎస్పీకి పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అనంతరం వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం అందించారు. కాగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన వకుల్ జిందాల్‌కి పలువురు పోలీసు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## తూర్పు కాపు ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలి



**చీపురుపల్లి, జూలై 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తూర్పుకాపు ఉద్యోగుల సంక్షేమం అభివృద్ధి కోసం తమ వంతు కృషి జరపాలని చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావుని చీపరుపల్లి నియోకజ వర్గానికి చెందిన సుమారు యాభై మంది తూర్పు కాపు ఉద్యోగులు బుధవారం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావును కలిసి విన్నవించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన మొదటిసారిగా ఎమ్మెల్యే కళా వెంకట్రావుతో పాటు ఆయన తనయుడు మల్లిక నాయన కూడా దుశ్శాలువతో కప్పి పుష్పర్చానలతో తూర్పు కాపు ఉద్యోగ సంఘ నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో తూర్పు కాపు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల దృష్టి సారించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ అధ్యక్షుడు గరుగుబిల్లి సత్యనారాయణ, ప్రదాన కార్యదర్శి రౌతు రాము, లంక చిరంజీవి, మీసాల చంద్రశేఖర్, కె.విశ్వేశ్వరరావు, పి.వి.రమణ, ఆల్లి వెంకటమ్మ, మీసాల శ్రీను, రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అంబేడ్కర్‌ను కలిసిన ఎస్పీ వకుల్‌జిందాల్



**విజయనగరం, జూలై 17 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ కలిశారు. జిల్లా ఎస్పీగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన వకుల్ జిందాల్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని పరిస్థితులపై ఇరువురు చర్చించారు.

## సెంచూరియన్‌లో ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటో ప్రారంభం




**నెల్లిమర్ల, జూలై 17 ప్రభాతవార్త :** సెంచూరియన్ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎలక్ట్రిక్ బ్యాటరీ ఆటోను బుధవారం యూనివర్శిటీ ఆవరణలో వైస్ ప్రెసిడెంట్ ప్రొపెసర్ డిఎన్ రావు, పద్మ దంపతులు లాంచనంగా బుధవారం ఆవిష్కరించారు. లిథియమ్ ఐయాన్ బ్యాటరీతో నడిచే ఈ ఆటోలో డ్రైవర్‌తో పాటు ఐదుగురు ప్రయాణించవచ్చుని జిటిఇటి సిఇఓ బాబు శంకర్ తెలిపారు. 4 గంటలపాటు బ్యాటరీ చార్జ చేస్తే 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చుని అన్నారు.గతంలో బ్యాటరీతో నడిచే ఆటోలకు స్టీల్ ఉపయోగించగా, వీటిని ఫైబర్‌తో తయారు చేసినట్లు వివరించారు. ఈ ఆటో చూపరులకు అందంగా సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి ,రిజిస్ట్రార్ పి.పల్లవి, ఐక్యూఎసి డీన్ పిఎస్‌వి రమణారావు,డిప్యూటి రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ, సుమన్, కిశోర్ మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**లక్కవరపుకోట, జూలై 17 ప్రభాతవార్త :** హిందువులు పవిత్రంగా బావించే తొలి ఏకదశిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలో ప్రజలు శివాలయాల రామాలయాల్లో ప్రత్యేక పూజలు వ్రతాలు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా ఎల్.కోట మేజర్ పంచాయతీ లింగంపే సంతపేట గ్రామాలలో వేద పండితులు అక్కాజ్యోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో సామూహిక వెంకటేశ్వర స్వామి వ్రతాలు అర్చనలు అబిషేకాలు భక్తులు నిర్వహించారు. సాయంత్రం హరేరామ సంకీర్తనలు అలపించారు. ఎల్.కోట సంగవీధి రామాలయంలో జరిగిన పూలలో గ్రామ పెద్ద శ్రీనాదు పెదబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ గడువు 20



**గజపతినగరం, జూలై 17 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈ నెల 20వ తేదీ వరకు గడువు ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ చెప్పారు.కళాశాలలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇంటర్ పాసయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. తమ కళాశాలలో బిఎ,బికాం,బిఎస్‌సి, బిజెడ్‌సి,బిఎస్‌సి కంప్యూటర్ సైన్స్,కెమిస్ట్రీ కోర్సులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపాల్ కె.పద్మలత, ఎన్ఎస్ఎస్ పిఓ చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ సందర్శనలో పాల్గొననున్న కలెక్టర్

**కొత్తవలస, జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని చినరావుపల్లి పంచాయతీలో గురువారం గ్రామ సందర్శన అనే కార్యక్రమానికి కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హాజరు కానున్నారని ఎంపిడిఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరి అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ తెలిపారు.

## ఎల్సీడీసీ సర్వే పక్కాగా నిర్వహించాలి



**వీరఘట్టం, జూలై 17 ప్రభాతవార్త :**

ఎల్సీడీసీ సర్వే పక్కాగా నిర్వహించాలని స్థానిక వైద్యాధికారి ప్రదీప్ కుమార్ జి.ఉమామహేశ్వరి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోజుకి 20 గృహాలు సందర్శించాలన్నారు. శరీరంపై ఎక్కడైనా చర్మం యొక్క రంగు మారి ఉన్న, రంగు మారిన చర్మం మీద వెంట్రుకలు, చెమట పడటం సాధారణంగానే ఉన్నా, చర్మం మందంగా మారినా, శరీరంపై ఎక్కడైనా చర్మం నూనె రాసినట్టు, చర్మంపై ఎక్కడైనా బుడిపెలు ఉన్నట్లు, అరచేతులు స్పర్శ కోల్పోయినట్లు, చేతితో పట్టుకున్నప్పుడు తాకినప్పుడు వేడి లేదా చల్లదనాన్ని గ్రహించలేక, చేతితో ఏదైనా వస్తువులు పట్టుకున్నప్పుడు మునుపటి గట్టిగా పట్టుకోలేకపోతున్నారా పాదాలలో బలహీనత అనిపిస్తే వేసుకున్న చెప్పులు మీకు తెలియకుండా జారిపోతున్నాయా, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనుమానం వచ్చిన వ్యక్తులకు తప్పనిసరిగా సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జనార్ధనరావు, శాంతకుమారి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్వేత పత్రాల పేరుతో చంద్రబాబు విషపు ప్రచారం

### – వైఎస్ఆర్‌సీపీ ప్రచార విభాగం జోనల్ చింతాడ రవికుమార్



**ఆముదాలవలస, జూలై 17 ప్రభాతవార్త :**

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు వారానికో శ్వేత పత్రం పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్మోహన్‌రెడ్డిపై విషపు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఆముదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు మొన్న విడుదల చేసిన శ్వేతపత్రంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 1 లక్షా 7వేల ఎకరాలు జగనన్న అన్యాక్రాంతం చేశారని, పేదల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం చేశారని అబద్దాలు చెబుతున్నారని, ఇప్పుడు చంద్రబాబే అధికారంలో ఉన్నారు కదా ఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ సర్వే నెంబర్‌లో ఎవరి యొక్క భూములను జగన్మోహన్‌రెడ్డి అన్యాక్రాంతం చేశారో చంద్రబాబు చూపించాలని సవాల్ చేశారు. చంద్రబాబు శ్వేత పత్రాల్లో ఎటువంటి పస లేదని, ముఖ్యమంత్రిగా ఉండి సాక్ష్యాలు చూపించలేక ఒక సామాన్యమైన వ్యక్తిలా జగన్‌పై చంద్రబాబు బురద జల్లుతున్నారని రవికుమార్ అన్నారు. సంపద సృష్టిస్తానని అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు ఈ రోజు హామీలు నెరవేర్చలేక అధికారంలోకి వచ్చిన 35 రోజుల్లోనే 14,200 కోట్లు అప్పు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని చింతాడ రవికుమార్ అన్నారు. వీటి నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే చంద్రబాబు వారానికో శ్వేతపత్రం అంటూ నాలుగు చెత్త పత్రాలు విడుదల చేశారని, వాటి వలన ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, ఇలాంటి చిల్లర ఆరోపణలు మాని చంద్రబాబు ఎన్నికల్లో కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్రంలో చక్రం తిప్పి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రచార విభాగం ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, వైసీపీ నాయకులు నరసింహ, రామ్మోహన్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గోవుల షెడ్ నిర్మాణానికి రాయితీ



**ఆముదాలవలస, జూలై 17 ప్రభాతవార్త :**

పాడి రైతులు మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకందారులకు షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వం రాయితీ అందించేందుకు పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రకటనలో తెలిపారు. షెడ్ల నిర్మాణానికి ముందుకు వచ్చే లబ్ధిదారులకు ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా రాయితీతో నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆవుల షెడ్ నిర్మాణానికి షెడ్ ఖరీదులో 90 శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల షెడ్లు నిర్మాణానికి 70శాతం రాయితీతో ఆర్థికసహాయం అందించడం జరుగుతుందని చెప్పారు. రెండు ఆవులు కోసం షెడ్డు నిర్మాణం చేపడితే ప్రభుత్వ వాటా 1 లక్ష 15వేల రూపాయలు యూనిట్ ధర ఉంటుందని లబ్ధిదారుని వాటా 11వేల 500, నాలుగు ఆవులు షెడ్డు నిర్మాణానికి యూనిట్ ధర 1లక్ష 85 వేలు, లబ్ధిదారుల వాటా 18,500లు, ఆరు ఆవులకు షెడ్ నిర్మాణానికి యూనిట్ ధర 2లక్షల 30 వేలు కాగా లబ్ధిదారుని వాటా 23వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే 20 గొర్రెలు, మేకలు షెడ్ యూనిట్ ధర లక్ష 30వేలు కాగా, లబ్ధిదారుని వాటా 39వేలు చెల్లించాల్సి ఉంటుందని, 50 మేకలు, గొర్రెలు షెడ్ నిర్మాణానికి యూనిట్ విలువ రెండు లక్షల 30వేలు కాగా లబ్ధిదారుల వాటా 69 వేలు చెల్లించవల్సి ఉంటుందని, 100 కోళ్ల పెంపకం చేపట్టే షెడ్‌కు యూనిట్ విలువ 87 వేలు కాగా లబ్ధిదారుల వాటా 26వేల 100, రెండు వందల కోళ్ల షెడ్ నిర్మాణానికి యూనిట్ విలు 1.32 లక్షలు కాగా లబ్ధిదారుల వాటా 39వేల 600 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకం పొందేందుకు సొంత స్థలం ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డు తప్పనిసరిగా ఉండాలని చిన్న సన్నకారు రైతులకు ఈ పథకం వర్తిస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. 2014-19 సంవత్సరాల మధ్య టీడీపీ అధికారంలో ఉండగా గోవుల షెడ్ నిర్మాణాల కోసం డీడీలు కట్టి షెడ్డు నిర్మాణం చేపట్టిన రైతులకు బిల్లులు అందకపోతే స్థానిక ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రకటన ద్వారా ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు.

## దేవాదాయశాఖ కమిషనర్‌ను కలిసిన తెలుగు యువత



**వీరఘట్టం, జూలై 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ (ఐఏఎస్)ను బుధవారం విజయవాడలో మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబు ప్రత్యేకంగా కలిశారు. రాష్ట్రంలో దేవాలయాల పట్ల మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల్లో దైవత్వాన్ని నింపే విధంగా పలు దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతో బాగుంటుందని ఆయన కమిషనర్‌ను అభ్యర్థించారు. అలాగే వీరఘట్టం మండలంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. కలిసిన వారిలో అనిల్‌తో పాటు ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల చంటిబాబు కూడా ఉన్నారు.

## రామ్మోహన్‌నాయుడుకు మరో కీలక పదవి

### – నీతి ఆయోగ్‌లో స్థానం



**శ్రీకాకుళం, జూలై 17 ప్రభాతవార్త :**

చిన్న వయస్సులోనే కేంద్ర మంత్రి పదవి చేపట్టిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు మరో కీలక పదవి వరించింది. జాతీయ ఆర్థిక విధానా లను నిర్దేశించే నీతి ఆయోగ్ పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆయన నియమితులయ్యారు. జాతీయ ఆర్థిక విధానాలను నిర్దేశించే నీతి ఆయోగ్ పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆయన నియమితుల య్యారు. అనుభవజ్ఞులైన మేధావులు, సీనియర్ మంత్రులు, రాష్ట్రాల ముఖ్య మంత్రులు సభ్యులుగా ఉండే ఈ సంస్థకు ప్రత్యేక ఆహ్వానితుడుగా యువకుడైన రామ్మోహన్‌కు కేంద్రం చోటు కల్పించడం ఆయనకు ఢిల్లీలో లభిస్తున్న గుర్తింపు, గౌరవానికి నిదర్శనం. నీతి అయోగ్ ఏర్పాటైనప్పటి నుంచి మన రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి తప్ప ఇతర తెలుగు నాయకులకు ఇందులో చోటు లభించలేదు. ఇప్పుడు తొలిసారి కేబినేట్‌లో చోటు దక్కించుకున్న రాము నీతి ఆయోగ్‌లో స్థానం పొందిన తొలి తెలుగు నేతగా తన ప్రత్యేకతను చాటుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ పాలక మండలిని పునర్ వ్యవస్థీకరించింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్, శాశ్వత సభ్యుల్లో ఎటువంటి మార్పులు చేయలేదు. నీఇ ఆయోగ్ ఛైర్మన్‌గా ప్రధాన నరేంద్రమోడీ, ఉపాధ్యక్షుడిగా సుమన్ కె.బెర్రీ కొనసాగనున్నారు. డాక్టర్ వీకె సరస్వత్, ప్రొఫెసర్ రమేష్‌చంద్ర, డాక్టర్ వీకే పాల్, అరవింద్ వీరమణిలు సైతం పూర్తికాల సభ్యులుగా కంటిన్యూ అవనున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇక ఎక్స్ ఆఫీషియో సభ్యుల్లో రక్షణ కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్‌షా, వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్నారు.

## మెళియాపుట్టి స్మశాన వాటిక వద్ద వ్యక్తి మృతదేహం లభ్యం



**మెళియాపుట్టి, జూలై 17 ప్రభాతవార్త :**

మెళియాపుట్టి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని జాడుపల్లి గ్రామానికి చెందిన అందపాకల శ్రీధర్ (50) మండల కేంద్రంలో స్మశాన వాటిక పరిసర ప్రాంతాల్లో బ్రిడ్జికి ఆనుకుని ఉన్న సిమెంట్ దిమ్మపై కూర్చుని అదుపు తప్పి కింద పడిపోయాడు. అక్కడే ఉన్న స్నానాలకు ఉపయోగించే పైపు తలకు తగిలి గాయం కావడంతో మృతి చెందినట్లు తెలిపారు. అయితే ఈ వ్యక్తి బుధవారం మధ్యాహ్నం మెళియాపుట్టిలో ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద మద్యం సేవించి తూలుతుండడంతో పలువురు యువకులు గమనించినట్లు ఎస్సై తెలిపారు. ప్రతిరోజు ఇటువంటివి మామూలే అని ఆ యువకులు సైతం విడిచి పెట్టేశారు. దాంతో కొద్దిసేపటికి ఆయన స్మశానవాటిక మర్రిచెట్టు దగ్గరకు చేరుకుని అక్కడే కూర్చుని కిందకి ఒరిగిపోయి పడిపోయినట్లు తెలియజేశారు. బుధవారం మూడు గంటల ప్రాంతంలో కొంత మంది చూసి మెళియాపుట్టి ఎస్సై రాజేష్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూసిన ప్పటికి శ్రీధర్ మృతి చెంది ఉన్నారని తెలిపారు. భార్య అదపాకల సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. మృతుడు అదపాకల శ్రీధర్ వ్యవసాయ పనులు చేసుకుంటూ నిత్యం కుటుంబ సభ్యులతో గొడవపడుతుండేవాడని, బుధవారం మెళియాపుట్టి వైన్‌షాప్ దగ్గర మద్యం సేవించి పడిపోవడంతోనే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పాతపట్నం ప్రభుత్వానికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు పేర్కొన్నారు.

## సనాతన ధర్మం వాడవాడలా విస్తరించాలి



**సంతబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త :**

శయన ఏకాదశి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్, సంతబొమ్మాళి మండల శాఖ ప్రఖండ సమావేశం వడ్డివాడ గ్రామంలో వెలసిన శ్రీసత్యనారాయణస్వామి వారి దివ్యక్షేత్రంలో మండల అధ్యక్షులు బాడాన రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఫల్గుణరావు, యోగా చంద్రశేఖర్, సనపల కరుణాకర్, గణపతిస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం చాలా గొప్పదని ప్రతి గ్రామానికి సనాతన ధర్మం చేరాలని కోరారు. ఈ సందర్భంగా పెద్దలు మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు సేవలను కొనియాడుతూ సన్మానించడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ సేవా ప్రముఖ్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. దాసురాజు మాట్లాడుతూ సనాతన ధర్మం పరిరక్షణకు విస్తరణకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## నేడు తలాడ గ్రామంలో మండలస్థాయి అధికారుల బృందం పర్యటన

**సంతకవిటి, జూలై 17 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 18 గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తలాడ గ్రామంలో మండల నోడల్ అధికారి ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారుల బృందం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఫీల్డ్ విజిట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు తనిఖీ చేయబడును. ప్రజల నుంచి వినతులు స్వీకరించబడును. కావున అందరు మండలస్థాయి అధికారులు ఉదయం 9 గంటలకు తాలాడ గ్రామ సచివాలయం వద్దకు మీ శాఖ యొక్క పూర్తి సమాచారంతో హాజరు కావల్సిందిగా ఎంపీడీఓ, తహశీల్దార్‌లు కోరారు.

## భక్తిశ్రద్ధలతో శైన ఏకాదశి పూజలు



**సంతబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలంలో శైన ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు భక్తులు నిర్వ హించారు. నౌపడ శ్రీలక్ష్మీనారాయణ దేవాల యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వ ర్యంలో స్వామి విశేష పూజలు నిర్వహించి సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. వడ్డివాడ గ్రామంలో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి వారి దివ్యక్షేత్రంలో స్వామి వారికి వేకువజాము నుండే విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్తు సమావేశం నిర్వహించారు. మర్రిపాడు విటల్ ఈశ్వరాలయంలో సెలగపేట అభయాంజనేయస్వామి ఆలయంలో, నౌపడ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, కాశీపురం కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలాయంలో, సంతబొమ్మాళి నారాయణ క్షేత్రంలో కారిపేట శ్రీసీతారామాలయంలో, కోటపాడు జగన్నాథస్వామి ఆలయంలో దేవాలయాల్లో మొదటి ఏకాదశి పూజల్లో శైన ఏకాదశి పూజలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

### – ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, జూలై 17 ప్రభాతవార్త :**

పాతపట్నం నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల కొత్తూరు, పాతపట్నం సీఐలు, ఎస్సైలతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో గంజాయి రవాణా, వాడకంపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అలాగే ఇటీవల కాలంలో దేవాలయాల్లో వరుస దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫ్రెండ్లీ పోలీస్‌గా ఉంటూ ప్రజల పట్ల స్నేహభావంతో పాటు సేవాభావంతో మెలగాలన్నారు. అదే విధంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తరపున పూర్తి స్వేచ్ఛ ఉంటుందని, సక్రమంగా పని చేసే అధికారులకు గుర్తింపుతో పాటు ప్రోత్సహకాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరావు, పాతపట్నం ఎస్సై మహ్మద్ యాసిన్, మెళియాపుట్టి ఎస్సై రాజేష్, హిరమండలం ఎస్సై నారాయణస్వామి, కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ఘనంగా ఏకాదశి వేడుకలు



**కంచిలి, జూలై 17 ప్రభాతవార్త :**

ప్రథమ ఏకాదశి సందర్భంగా కంచిలి మండలంలో పలు దేవాలయాలు ప్రథమ ఏకాదశి సందర్భంగా కిటకిటలాడాయి. కంచిలి కంచమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో 11 మంది దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం దేవాలయం ప్రాంగణంలో కంచిలికి చెందిన వైశ్య మహిళలు కోలాటం కార్యక్రమం చేశారు. మహిళలు చేసిన కోలాటం కార్యక్రమానికి భక్తులందరూ పాల్గొని తిలకించారు. అనంతరం స్వామి వారికి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మఠం కంచిలిలో జగన్నాథ, బలభద్ర, సుభద్ర దేవతామూర్తులకు ఆలయ మహంతులు పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇప్పిలి కృష్ణారావు, బుడ్డెపు కామేష్‌రెడ్డి, దుంప రాంజీ, ఇప్పిలి ప్రవీణ్, భక్తులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

**కోటబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త :**

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లిని బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటిసారి దర్శించుకున్నారు. స్థానిక టీడీపీ నేతలు, ఆలయ సిబ్బంది మంత్రి అచ్చెన్నాయుడుకు స్వాగతం పలకగా వేద పురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చరణల మధ్య ఆలయంలోకి తోడ్కొని వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే ఆయన కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ టీడీపీ శ్రణులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## కూరగాయలను రైతు బజారులో విక్రయించేలా చర్యలు తీసుకోవాలి

### – రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు





**కోటబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త :**

కూరగాయలు విక్రయించే వ్యాపారులంతా రైతులతో పాటు రైతు బజారులోనే విక్రయించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం స్థానిక మండల కేంద్రంలో గల రైతుబజారును సందర్శించి కూరగాయల విక్రయదారులు, రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు వ్యాపారులు మెయిన్‌రోడ్డుపై ఉన్న కూరగాయల షాపులలో కూరగాయలు విక్రయించడం వల్ల కొనుగోలుదారులు ఎవరూ రైతబజారుకు రావడం లేదని, దీంతో వ్యాపారాలు లేక నష్టాల పాలవుతున్నామని అచ్చెన్నాయుడుకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల వ్యాపారులెవ్వరూ మెయిన్‌రోడ్డులో వ్యాపారాలు చేయకూడదని, కూరగాయలు రైతుబజారులోనే విక్రయించే విధంగాచర్యలు చేపట్టాలని, ఎవరైనా మెయిన్‌రోడ్డుపై కూరగాయలు అమ్మితే వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీకి, పంచాయతీ ఈఓ చింతాడ శ్రీనివాస్‌కు ఆదేశించారు. అలాగే రైతుబజారులో కూరగాయల ధరల పట్టికను పెట్టాలని సంబంధిత ఈఓకు సూచించారు. అనంతరం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఈ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. అలాగే స్థానిక కస్తూరిభా గాంధీ పాఠశాలను సందర్శించారు. ఇటీవల పాఠశాల విద్యార్థులు అతిసారం బారిన పడడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో 250 మంది విద్యార్థులు ఉండడంతో మరుగుదొడ్లు నిండి బయటకు పోకపోవడంతో ఇటువంటి పరిస్థితి ఎదురైందని అధికారులు వివరించారు. వెంటనే వాటిని మరమ్మతులు చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ నాయకులు బాడాన రమణమ్మ, నంబాళ శ్రీనివాస్, కల్లి లక్ష్మణరెడ్డి, నాగయ్యరెడ్డి, కెజీబీవీ అధికారి రోణంకి రవిప్రకాష్, ఎంఈఓ ఎల్.వి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులకు ప్రత్యేక కౌంటర్



**వీరఘట్టం, జూలై 17 ప్రభాతవార్త :**

నిత్యావసర సరుకులు కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీరఘట్టంలోని పోలేరమ్మ ట్రేడర్స్ వద్ద ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ జయప్రకాష్ బుధవారం విలేకర్లకు తెలిపారు. నిత్యావసర సరుకులైన బియ్యం, కందిపప్పు ధరలు నియంత్రణ కొరకు వినియోగదారులకు స్థిరమైన ధరలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేశామన్నారు. రెడ్‌గ్రామ్ పప్పు (దేశవాళి రకం), బిపిటి/సోనామసూరి ఫైన్ రైస్ (స్టీమ్డ్) మరియు బిపిటి/సోనామసూరి ఫైన్ రైస్ (ముడి) బహిరంగ మార్కెట్‌లో రూ.181, రూ.55.85లు, రూ.52లు, రూ.40లకే విక్రయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్వో రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పచ్చిరొట్ట ఎరువులతో ప్రకృతి వ్యవసాయం : ఏపీఎం కూర్మారావు



**ఆముదాలవలస, జూలై 17 ప్రభాతవార్త :**

రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో కొంత మంది ఔత్సాహిక మహిళా రైతులు తమ పొలంలో పచ్చిరొట్ట ఎరువులతో ప్రకృతి వ్యవసాయానికి నాంది పలుకుతున్నట్లు వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం స్థానిక వెదుర్లవలస పంచాయతీలో గల ప్రైమూన్ డ్రై సీజన్ తొలకరి వర్షాలకు సాగు చేస్తున్న పచ్చిరొట్ట ఎరువులను పరిశీలిస్తూ రైతులతో మాట్లాడారు. ఈ మొక్కలను భూమిలో కలిపి దమ్ము చేయడం ద్వారా ఈ పచ్చిరొట్ట కుళ్లి భూమిని సారవంతం చేస్తూ రసాయన ఎరువులు వాడకుండా భూమిని సారవంతంగా ఉంచి రైతుకు లాభదాయకమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఓ సీసీ రామప్పడుతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఆరు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**జలుమూరు, జూలై 17 ప్రభాతవార్త :**

మండలంలోని అల్లాడ 11 కె.వి.ఫీడర్‌పై మరమ్మతులు, చెట్లు కొమ్మలు తొలగించే నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున కరవంజి, పాగోడు, గోటివాడ, సైరిగాం, అల్లాడ, అందవరం తదితర గ్రామాల్లో విద్యుత్ నిలిపి వేయబడునని విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరరావు, ఏఈ వారణాశి వెంకటేశ్వరరావు తెలిపారు.

## సూరాడవానిపేటలో ప్రత్యేక పారిశుద్ధ్యం



**సంతబొమ్మాళి, జూలై 17 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలంలోని మేఘవరం పంచాయతీ సూరాడవానిపేటలో తెలుగు యువత ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు ఆధ్వర్యంలో పలు వీధుల్లో, కాలువలు శుభ్రపర్చి బావుల్లో బ్లీచింగ్ చల్లారు. వర్షాకాలం మొదలవడంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని సూరాడ రాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆముదాలవలస, జూలై 17 ప్రభాతవార్త :**

సరుబుజ్జిలి మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో ఈ నెల 19 శుక్రవారం 11 కెవి రొట్టవలస ఫీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు మరియు కండక్టర్ జంపరింగ్స్ మరియు ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మతులు చేయబడును. అందువలన విద్యుత్‌కు అంతరాయం కలుగుతుంది. సరుబుజ్జిలి నుంచి మర్రిపాడు, బురిడివలస, సలంతరి, కొత్తకోట, డెక్కారవలస, చిగురువలస, కొండవలస, పెద్దపాలెం, వెంకటాపురం, పురుషోత్తపురం, అలమజీపేట పరిధిలో ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపి వేయబడును ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎస్.బయ్య నాయుడు తెలిపారు.

# అలాంటి వారే నాకు కావాలి



## మంచి టీమ్ నిర్మాణమే లక్ష్యం: గంభీర్

ఢిల్లీ: క్రికెట్‌లో మారుతున్న కొత్త విధానాలకు అనుగుణంగా ఆటగాళ్లలో మార్పు రావాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. గౌతమ్ త్వరలో జరగబోయే భారత్, శ్రీలంక వన్డే, టీ 20 సిరీస్‌లకు ప్రధాన కోచ్‌గా కనిపించనున్నాడు. భారత్ క్రికెట్ భవిష్యత్ ఎలా ఉండబోతుందో ఈ సిరీస్ స్పష్టం చేయనుంది. దీనికి సంబంధించి హెడ్ కోచ్‌గా నియామకం అయిన తదుపరి తొలిసారి గౌతమ్ గంభీర్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. ఇందులో అతను పరిమిత ఓవర్ల క్రికెట్ కోసం సమతుల్య జట్టును తయారు చేయడం గురించి ప్రధానంగా ఇందులో తన అభిప్రాయాలను సూటిగా చెప్పాడు. మంచి టీమ్‌ను ఎలా నిర్మించాలో వివరించాడు. అతడి మాటల్లోనే.. ఈ ఏడాది భారత్ మరిన్ని టెస్టులు ఆడాల్సి ఉంది. కాబట్టి వన్డే, టీ 20 ఫార్మాట్‌ల పరంగా శ్రీలంక పర్యటన కీలకం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్ప్రీత్ బుమ్రా వంటి అన్ని ఫార్మాట్ ఆటగాళ్లు ఈ పర్యటనలో ఆడరు. ఇక ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా ఆడాలండే సహజ పద్దతిలో ఆడగల ఆటగాళ్లు అవసరం. ఇందు కోసం ఆటగాళ్లపై ఒత్తిడి తేవడం సరికాదు. కొత్త విధానం చోటు చేసుకుంటున్న నేపథ్యంలో దాని ప్రకారం ఆటగాళ్లను కనుగొనడం ముఖ్యం. అందుకు తగినట్లుగా హాయిగా ఆడగల ఇలాంటి ఆటగాళ్లు కావాలి. కొందరు ఆటగాళ్లు ఏ ఒక్క విధంగా ఆడలేకపోతున్నారు. అలా ఎందుకు ఆడాలని పట్టుబట్టారు. ఆ పద్దతి వారికి సహజంగా రాదు. కాబట్టి నాకు ఒకే రకమైన 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసి నిర్థిష్ట పద్దతిలో ఆడడం కంటే ఆటగాళ్లను గుర్తించడం, సరైన మిశ్రమాన్ని సృష్టించడం చాలా ముఖ్యం. అని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## స్క్వాష్ ఛాంపియన్స్‌లో శౌర్యకు పతకం

**ఢిల్లీ:** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ కుర్రాడు శౌర్య బావా సంచలనం సృష్టించాడు. అమెరికాలోని హ్యూస్టన్ వేదికగా జరిగిన ఈ మెగా టోర్నీలో బాలుర సింగిల్స్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లి కాంస్య పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. 2014లో కుష్ కుమార్ తర్వాత ఈ టోర్నీలో భారత్‌కు పతకం రావడం ఇదే ప్రథమం. ఢిల్లీకి చెందిన 18 ఏళ్ల శౌర్య క్వార్టర్ ఫైనల్లో 2-11, 11-4, 10-12, 11-8, 12-10తో మలేసియాకు చెందిన లో వా సెర్న్‌పై గెలపొందాడు. 80 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శౌర్య మూడు మ్యాచ్‌లో 5 పాయింట్లను కాపాడుకోవడం విశేషం. నిర్ణాయక ఐదో గేమ్‌లో శౌర్య 7-10తో ఓటమి అంచుల్లో నిలిచాడు. అయితే శౌర్య ఎక్కడా ఎటువంటి ఆందోళనలకు గురి కాకుండా నిబ్బరంగా సంయమనంతో ఆడి వరుసగా ఐదు పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు, మ్యాచ్‌ను కూడా సొంతం చేసుకున్నాడు. ఇక బాలికల సింగిల్స్ విభాగంలో జాతీయ ఛాంపియన్ అనాహత్ షింగ్ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో 16 ఏళ్ల అనాహత్ 8-11, 9-11, 11-5, 12-10, 11-13తో ఈజిప్ట్‌కు చెందిన నదీన్ ఎల్‌హామీ చేతిలో పోరాడి ఓడిపోయింది.

## విశ్వ క్రీడలకు భారత్ నుండి 117 మంది




**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్-2024లో పాల్గొననున్న భారత క్రీడాకారుల సంఖ్య ఖరారైంది. దేశం నుండి 117 మంది అథ్లెట్లు ఈ విశ్వ క్రీడల్లో భాగం కానున్నారని భారత్ క్రీడాశాఖాధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో క్రీడాకారులతో పాటు 140 మంది సహాయక సిబ్బంది కూడా ప్యారిస్‌కు వెళ్లనున్నట్లు తెలిపింది. పారిస్ క్రీడల్లో పాల్గొననున్న భారత్ అథ్లెటిక్స్ బృందంలో 29 మంది ఉండగా, ఇందులో 11మంది మహిళలు, 18మంది పురుష క్రీడాకారులు ఉన్నారు. షూటింగ్‌టీమ్‌లో 21 మంది ఉండగా, హాకీ జట్టులో 19 మంది పేర్లు ఉన్నాయి. ఇక టేబుల్ టెన్నిస్ విభాగంలో 8 మంది, బాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్, అర్చరీ, బాక్సింగ్ విభాగాల్లో ఒక్కొ విభాగంలో 6 గురు చొప్పున, గోల్ఫ్ క్రీడాకారులు 4గురు, టెన్నిస్‌ప్లేయర్లు 3 గురు, సెయిలింగ్, స్విమ్మింగ్ నుండి ఒక్కో విభాగం నుండి 2 చొప్పున పారిస్ ఒలింపిక్స్ పోటీలో పాల్గొనే వారు ఉన్నారు. అదే విధంగా ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్‌లిఫ్టింగ్ విభాగం నుండి ఒక్కొక్కరు భారత్ తరపున విశ్వ క్రీడల్లో పాల్గొనున్నారు. కాగా టోక్యోలో జరిగిన ఒలింపిక్స్-2020లో భారత్ నుండి వివిధ విభాగాల్లో 119 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించారు. అత్యధికంగా 7 పతకాలతో తిరిగి వచ్చారు. ఇందులో జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా పసిడి పతకం అత్యంత గొప్ప జ్ఞాపకం కావడం విశేషం.

# శ్రీలంక టూర్‌కు ఖరారు కాని భారత్ టీమ్

## హార్థిక్ ప్లేస్‌లో ఛాన్స్ ఎవరికి?

## జాబితాలో ముగ్గురు మొనగాళ్లు



**ఢిల్లీ:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024 తర్వాత భారత్ జట్టు జింబాబ్వేలో టీ 20 అంతర్జాతీయ సిరీస్ ఆడింది. యువ ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన కారణంగా 41తో సిరీస్ కైవసం చేసుకున్నారు. అయితే ఇప్పుడు తదుపరి సవాల్ ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న శ్రీలంక పర్యటన నుండి రానుంది. ఈ పర్యటనలో 3టీ 20లు, 3 వన్డేలు ఆడాల్సి ఉంది. దీని కోసం భారత్ జట్టును ఇంకాప్రకటించలేదు. శ్రీలంకతో ఆడే టీమిండియాలో ఎవరిని ఎంపిక చేయాలనేదానిపై ఇంకా సందిగ్ధత నెలకొంది. ఇక ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా టీ 20 సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. కానీ అతడు వన్డే మ్యాచ్‌లలో కనిపించడు. తాను వన్డే సిరీస్‌కు అందుబాటులో లేనని హార్థిక్ ఇప్పటికే ప్రకటించాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటుననట్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సైతం తెలపడం, అందుకు అంగీకరించడం జరిగిపోయింది. అయితే ఇప్పుడు హార్థిక్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై సెలక్టర్లకు పెద్ద సవాలు అయింది. ఈ నేపథ్యంలో సెలక్టర్లు ప్రధానంగా ముగ్గురిపై దృష్టి సారించినట్లు సమాచారం. వీరిలో శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, వెంకటేశ్ అయ్యర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. 32 టీ 20 మ్యాచ్‌లు ఆడిన శివమ్ దూబే ఇప్పటి వరకూ కేవలం 1 వన్డే మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదే అతని అరంగేట్రం. అతడు 2019 సంవత్సరంలో వెస్టిండీస్‌తో తన వన్డ కెరీర్‌ను ప్రారంభించాడు. కానీ ఆ తర్వాత జట్టు నుండి తొగించబడ్డాడు. అయితే శివమ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో వరుసగా రెండు సీజన్లలో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత భారత్ టీ 20 జట్టులోకి తిరిగి తీసుకున్నారు. టీ 20 ప్రపంచ కప్, జింబాబ్వే సిరీస్‌లను కూడా ఆడడంతో బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో భారీ హిట్‌లు కొట్టే సత్తా దూబేకి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అవకాశం వస్తే వన్డేలోనూ ప్రతిభ చూపగలడని భావిస్తున్నారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఇటీవల జింబాబ్వే పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. సుందర్ వన్డే సిరీస్‌లో హార్థిక్ పాండ్యా స్థానంలో కూడా మంచి ఎంపిక కావచ్చనే దిశగా సెలక్టర్లు ఆలోచన చేస్తున్నారు. స్పిన్ బౌలింగ్‌తో పాటు, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే సత్తా కూడా తనకు ఉందని సుందర్ చాలాసార్లు నిరూపించుకున్నాడు. సుందర్ టీమ్ ఇండియా తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడే. కాబట్టి అతనికి పెద్ద జట్లపై కూడా ఆడిన అనుభవం ఉంది. ఈ ఆటగాడికి వన్డేలెకల 19 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అందులో అతడు 18 వికెట్లు, 265 పరుగులు చేశాడు. ఇక వెంకటేశ్ అయ్యర్ విషయానికి వస్తే గత కొంత కాలంగా టీమిండియా తరపున ఆడిన అతడి ఆటతీరు సంతృప్తికరంగానే ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలోనూ తన సత్తా చాటాడు. అదే సమయంలో దేశవాళీ క్రికెట్‌లోనూ రాణిస్తున్నాడు. హార్థిక్‌లా మీడియం పేస్ బౌలింగ్ చేయగలిగిన సత్తా వెంకటేశ్‌కు ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వెంకటేశ్ శ్రీలంకలో వన్డే సిరీస్‌కు ఆదర్శవంతమైన ఎంపికగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ టీమిండియా తరపున 2 వన్డేలు, 9 టీ 20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు. మరి ఈ ముగ్గురిలో ఎవరితో హార్థిక్ పాండ్యా ప్లేస్‌ను భర్తీ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది.



# రేపు మహిళల హై ఓల్టేజ్ మ్యాచ్

## భారత్, పాక్ మధ్య తొలి సమరం

## 19 నుండి 28 వరకూ టోర్నీ

## ఇందులో 8 దేశాలు, 15 మ్యాచ్‌లు

## శ్రీలంక వేదికగా టి 20 ఆసియా కప్

**ఢిల్లీ:** క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో టోర్నీ సిద్ధమైంది. మహిళల టీ 20 ఆసియా కప్-2024 ఈ నెల 19వ తేదీ నుండి ప్రారంభమై 28వ తేదీతో ముగియనుంది. క్రికెట్ అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న టీమిండియా- పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌తో ఈ టోర్నీ మొదలవుతోంది. ఇందు కోసం హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా ఇప్పటికే శ్రీలంక బయలుదేరి వెళ్లింది. టీ 20 ఆసియా కప్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇస్తోంది. కాగా గ్రూప్ దశ ఈ నెల 19 నుండి 24 వరకూ జరగనుంది. ఈ నెల 26న సెమీ ఫైనల్స్, 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో 8 దేశాలకు చెందిన మహిళా జట్లు పాల్గొంటుండగా, మొత్తం 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో రెండు సెమీ ఫైనల్, ఒ ఫైనల్ కూడా ఉంది. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎలో టీమిండియా, పాకిస్థాన్, యునైట్ అరబిక్ ఎమిరేట్స్, నేపాల్ ఉండగా, గ్రూప్ బిలో శ్రీలంక, బంగ్లాదేశ్, మలేషియా, థాయ్‌లాండ్‌లు ఉన్నాయి. గ్రూపులోని ఒక్కో జట్టు మిగిలిన జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది. ఈ గ్రూప్ స్టేజ్‌లో టీమిండియా ఈ నెల 19న పాకిస్థాన్‌తోను, 21న యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్‌తోను ఆడనుంది. అనంతరం గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌లో తలపడనున్నాయి. టీమిండియా ఈ టోర్నీలోని అన్ని మ్యాచ్‌లు కూడా దంబుల్లా వేదికగానే జరగనున్నాయి. మ్యాచ్‌లు అన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే మహిళల క్రికెట్‌కు ఆదరణ పెంచే ఉద్దేశ్యంతో ప్రేక్షకులకు స్టేడియాల్లోకి ఫ్రీ ఎంట్రీ ఇస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. దీంతో ఎలాంటి నగదు చెల్లించకుండానే అభిమానులు స్టేడియంలో కూర్చుని మ్యాచ్‌లను ప్రత్యక్షంగా చూసే అవశం ఉంటుంది. ఆసియా కప్‌కు భారత్ మహిళల జట్టులో హన్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛైత్రీ (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేనుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధ యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్ ఉన్నారు.

## వాణిజ్యం

# వృద్ధిరేటుపై ఎడిబి అంచనా..

**న్యూఢిల్లీ, జులై 17:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధిరేటు అంచనాలను ఏసియన్ డెవలప్ మెంట్ బ్యాంకు ఏడు శాతం వద్ద స్థిరంగా ఉంచింది. సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదువుతుందన్న అంచనాల మధ్య వ్యవసాయ రంగం పుంజుకుంటుందని తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వృద్ధి రేటు అంచనాలను 6.8శాతం నుంచి 7 శాతానికి పెంచిన విషయం విదితమే. గత నెల రిజర్వ్ బ్యాంకు సైతం 7 నుంచి 7.2శాతానికి సవరించింది. 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థలో 8.2శాతం వృద్ధి రేటు నమోదైంది. అంతకుముందు యేడాది ఇది 7శాతంగా ఉంది. 2023-24 నాలుగో త్రైమాసికంలో సేవారంగం గణనీయంగా వృద్ధి చెందినట్లు ఎడిబి తెలిపింది. ఈ యేడాది కూడా అది కొనసాగుతుందని అంచనా వేసింది. తయారీ, నిర్మాణ రంగాల కార్యకలాపాలు చురుగ్గా సాగుతున్నట్లు పేర్కొంది. 2023లో నెమ్మదించిన సాగు రంగం ఈ యేడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నేపథ్యంలో పుంజుకుంటుందని తెలిపింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది దన్నుగా నిలుస్తుందని పేర్కొంది. ప్రభుత్వ రంగ సాయంతో పెట్టుబడులకు డిమాండ్ ఊపందుకుందని ఎడిబి తెలిపింది. బ్యాంకురుణాల మంజూరు వల్ల హౌసింగ్ రంగం పుంజుకొని ప్రైవేట్ పెట్టుబడులు కూడా మెరుగ్గా ఉన్నాయని వివరించింది. ఎగుమతుల్లో వృద్ధికి మాత్రం సేవల రంగమే దన్నుగా నిలు స్తోందని తెలిపింది. సరకుల ఎగుమతుల్లో తక్కువ వృద్ధి కనిపిస్తోందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థికస్థితి బలంగా ఉందని, ఇది వృద్ధికి మరింత ఊతమిస్తుందని వివరించింది. అయితే వాతావరణం, భూగోళికరాజకీయాల అంశాలనుంచి ముప్పుపొంచి ఉందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిద్రవ్యోల్బణం 4.6శాతం వద్ద ఉంటుందని, వచ్చే యేడాది 4.5 శాతానికి తగ్గుతుందని తెలిపింది.




## ఐటిఆర్ ఫైలింగ్‌లో సమస్యలు..

**న్యూఢిల్లీ, జులై 17:** ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించడానికి జులై 31తో గడువు ముగియనుంది. ఇంకా మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఐటి వెబ్‌సైట్ ప్రకారం జులై 14 నాటికి 2.7 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. క్రితం యేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 13శాతం అధికం. ఐటిఆర్ ఫైలింగ్‌లో ఇప్పటికీ అనేక మంది సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇ-ఫైలింగ్ సైట్‌లోకి లాగిన ఇబ్బందులు, పాస్‌వర్డ్ రీసెట్ నుంచి ఐటిఆర్ ఫారాల్లో ముందే నింపి ఉన్న సమాచారంలో తప్పుల వరకు అనేక సమస్యలు ఉంటున్నాయి. ఇ-వెరిఫికేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. చార్టర్డ్ అకౌంటెంట్లు సహా ఆర్థిక రంగంలోని నిపుణులు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను విభాగం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కర్ణాటక చార్టెర్డ్ అకౌంటెంట్ల సమాఖ్య ఐటి ఫైలింగ్‌లో తలెత్తుతున్న కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇన్‌కమ్ టాక్స్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో సమస్య, కీలక ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోలేకపోవడం, పోర్టల్‌లోని సమాచారం, ఫారం 26ఎఎస్/ఎఐఎస్‌లోని వివరాల మధ్య వ్యత్యాసం, ఎఐఎస్, టిఐఎస్




రెస్పాన్స్‌లను సమర్పించేటప్పుడు ఆలస్యం లేదా ఫెయిల్యూర్, పాస్‌వర్డ్ రీసెట్టింగ్‌లో ఇబ్బందులు, పన్ను చెల్లింపు చలాన్ జనరేషన్‌లో సమస్య, ఫైలింగ్ సమర్పించే సమయంలో ఎర్రర్ మెసేజ్‌లు, దాఖలు చేసిన పన్ను రిటర్నులను ఇ-వెరిఫై చేయడంలో ఇబ్బందులు బహుళ ఒటిపిల జనరేషన్, ఐటిఆర్ రిసీట్ డౌన్‌లోడ్‌లో సమస్యలు వంటి ఇబ్బందులు ఉన్నాయి.

## టారిఫ్‌ల పెంపుతో పెరిగిన సగటు ఆదాయం

**ముంబై, జులై 17:** టారిఫ్‌ల పెంపు టెలికం కంపెనీలకు మరింత ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. ప్రతి యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం (ఎఆర్‌పియు) 2025-26లో దశాబ్ద గరిష్ట స్థాయి రూ.225-230కి చేరుకుంటుందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఆర్‌పియు రూ.182తో పోలిస్తే 25శాతం వృద్ధి చెందుతుందని తెలిపింది. అధిక లాభాలు, తక్కువ మూలధన వ్యయాలతో టెలికం కంపెనీల పరపతి కూడా మెరుగుపడుతుందని పేర్కొంది. రిలయన్స్ జియో, భారతీఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా టెలికం ఛార్జీలను 20 శాతం మేర పెంచడం తెలిసిందే. ఈ రేట్లు ఈ నెల 3 నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అయితే తదుపరి రీఛార్జ్‌ల నుంచే పెంచిన ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది కనుక, దీని అసలు ప్రతిఫలం వచ్చే ఆర్థిక సంవత్సరంలోనే కనిపిస్తుందని వివరించింది. 5జి సేవలతో డేటా వినియోగం పెరుగుతుందని, ఇది కూడా ఎఆర్‌పియు పెరిగేందుకు మద్దతుగా నిలుస్తుందని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ రేటింగ్ ఆఫీసర్ మనీష్ గుప్తా తెలిపారు. విడియో స్ట్రీమింగ్ సేవల కోసం కస్టమర్లు అధిక డేటా ప్లాన్లకు మారుతున్నట్లు క్రిసిల్ తన నివేదికలో తెలిపింది. తాజా ఛార్జీల పెంపుతో టెలికం పరిశ్రమ రిటర్న్ ఆన్ కేపిటల్ ఎంప్లాయిడ్ 2023-24లో ఉన్న 7.5 శాతం నుంచి 2025-26లో 11 శాతానికి పెరుగుతుందని క్రిసిల్ అంచనా వేసింది. ఆదాయంలో మూలధన వ్యయాల శాతం 2023-24లో 28శాతంగా ఉంటే, 2025-26లో 19శాతానికి దిగొస్తుందని తెలిపింది. చాలా వరకు టెలికం సంస్థలు 5జి సేవలను అమల్లోకి తెచ్చాయని, అలాగే స్పెక్ట్రమ్‌పై అధిక వ్యయాలు 2022-23లోనే చేసినట్లు గుర్తుచేసింది. దీంతో కంపెనీల రుణ భాగం 6.4లక్షల కోట్ల నుంచి రూ.5.6 లక్షల కోట్లకు దిగొస్తుందని వివరించింది. కంపెనీలు మరో విడత రేట్లను పెంచితే, తమ తాజా అంచనాలకు ఇంకా మెరుగుపడతాయని తెలిపింది.



## బంగారం, వెండి ధరల పరుగు

**ముంబై, జులై 17:** దేశంలో పసిడి, వెండి ధరలు ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా బంగారం ధరలు బుధవారం భారీగా పెరిగాయి. మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.75వేల మార్కుకు చేరింది. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ సహా తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో 24 క్యారెట్ల మేలిమి బంగారం తులం ధర ఏకంగా రూ.900 పెరిగింది. దీంతో రూ.75వేలకు చేరింది. అలాగే 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.980 పెరిగి రూ.68,750 వద్దకు చేరింది. బెంగళూరు, ముంబైలలోనూ ఇలాగే బంగారం ధరలు పెరిగాయి. దేశ రాధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.68,900 వద్దకు చేరగా, 24క్యారెట్ల బంగారంధర రూ.980 పెరిగి రూ.75,150 వద్దకు చేరింది. ఇక చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.900 పెరిగి రూ.69,200 లకు, 24 క్యారెట్ల బంగారం ధర రూ.980 పెరిగి రూ.75,490 లకు చేరింది. దేశవ్యాప్తంగా వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్‌లో వెండి కేజీకి రూ.1000చొప్పున పెరిగింది. దీంతో ప్రస్తుతం ఇక్కడ కేజీ వెండి ధర రూ.1,00,500 వద్దకు చేరింది.




## బడ్జెట్లో కస్టమ్స్ డ్యూటీని హేతుబద్ధం చేయాలి: ఐసిసి

**ముంబై, జులై 17:** మరికొద్ది రోజుల్లో కేంద్ర బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పరిశ్రమ వర్గాల నుంచి పలు ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) కొన్ని కీలక అంశాల గురించి ప్రభుత్వానికి సూచనలు అందించింది. దేశీయ తయారీని పెంచే ప్రయత్నంలో భాగంగా స్టీల్,సోలార్ బ్యాటరీ, అల్యూమినియం, లిథియం సెల్‌లతో సహా వివిధ రంగాలలో కస్టమ్స్ డ్యూటీలను హేతుబద్ధం చేయాలని కోరింది. భారత్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం ఉపయోగించుకోవాలి. ముడి పదార్థాలపై విధించే సుంకాలు దేశీయ తయారీదారులపై ప్రత్యేకించి దిగువ సంస్థలపై ప్రభావం చూపుతున్నాయని, పరిశ్రమల వృద్ధికి రక్షణ చర్యలు అవసరమని ఐసిసి ప్రెసిడెంట్ అమేయ ప్రభు అన్నారు. మిక్స్‌డ్ పెట్రోలియం గ్యాస్‌పై సుంకాన్ని 5శాతం నుంచి 2.5 శాతానికి తగ్గించడం ద్వారా ఇన్‌వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను సరిదిద్దాలని ఆయన కోరారు. పాలీ వినైల్ క్లోరైడ్, పాలిథిలిన్ టెరెఫ్తాలేట్, పాలీ ప్రొఫైలిన్, పాలిస్టర్లపై సుంకాన్ని 10 శాతానికి పెంచాల్సిన అవసరం ఉంది. ఇది దిగుమతిపై ఆధారపడడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో దేశీయంగా ఉత్పత్తి పెరిగి, పెట్రోకెమికల్ తయారీ విభాగంలో భారత దేశాన్ని స్వయం సమృద్ధి వైపు నడిపిస్తుందని అమేయ ప్రభు చెప్పారు. పన్నుల విషయంలో ఆదాయపు పన్ను చట్టం 1961ని పూర్తిగా సమీక్షించడానికి, నిబంధనలను సరళీకృతం చేయడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఐసిసి ఛాంబర్ సూచించింది. అలాగే డివిడెండ్లపై పన్ను విధించవద్దని ప్రభుత్వానికి ఐసిసి సిఫార్సు చేసింది.



## ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ ఆదేశాలు

**న్యూఢిల్లీ, జులై 17:** ఫిన్‌టెక్ స్టార్టప్‌లు కస్టమర్ వెరిఫికేషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. ఇటీవల కెవైసి నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ అధికారులు ఫిన్‌టెక్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. చర్చల అనంతరం ఆర్‌బిఐ గతంలో వెల్లడించిన నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. ఆఫ్‌లైన్ ఆధార్ ధ్రువీకరణ, సెంట్రలైజ్డ్ కెవైసి, డిజిలాకర్ వంటి అన్ని డాక్యుమెంట్ సేకరణ ప్రక్రియలతో పాటు ఫిన్‌టెక్ కంపెనీలు డిజిటల్ కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో భాగంగా విడియో కెవైసిని పాటించాలని ఆర్‌బిఐ తెలిపింది. గతంలో విడియో కెవైసి తప్పనిసరనే నిబంధనేదీ లేదు. కానీ ఇటీవల ఆర్‌బిఐ ఫిన్‌టెక్ కంపెనీల కస్టమర్ కెవైసి విధానంలో మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా కస్టమర్ ఆన్‌బోర్డింగ్‌లో తప్పకుండా విడియో కెవైసి నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే దీన్ని సడలించాలని కంపెనీ ప్రతినిధులు ఆర్‌బిఐతో చర్చలు జరిపారు. కానీ నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కచ్చితంగా అన్ని ఫిన్‌టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు నిబంధనలు పాటించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.